RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయం

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక







ప్రచురణ : తెలంగాణ, సంపుటి 02, సంచిక 323, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, గురువారం - 26 - ఫిబ్రవరి - 2026, వెల రూ.5/-

## ఇద్దరు రష్యన్ మహిళలతో సంబంధాలు ఉన్నాయి కానీ ఎప్‌స్టీన్ కుంభకోణంపై బిల్‌గేట్స్



ఎప్‌స్టీన్‌తో సంబంధాలు ఉండటంపై క్షమాపణలు చెప్పిన బిల్‌గేట్స్

ఆయన నేరాల్లో భాగస్వామ్యం కాలేదని స్పష్టీకరణ

## నా జోక్యం లేకపోతే 3.5 కోట్ల మంది ప్రాణాలు పోయేవట: ట్రంప్



పాక్ ప్రధాని స్వయంగా ఈ మాట చెప్పారన్న అమెరికా అధ్యక్షుడు

భారత్ పాక్ యుద్ధాన్ని తానే ఆపానంటూ ట్రంప్ ప్రగల్భాలు

## ప్రోటోకాల్‌ను పక్కనపెట్టి మోదీకి ఘన స్వాగతం పలికిన నెతన్యాహు

- ఇజ్రాయెల్‌కు చేరుకున్న ప్రధాని మోదీ
- విమానాశ్రయంలో మోదీకి స్వాగతం పలికిన నెతన్యాహు
- పలు రంగాల్లో కీలక ఒప్పందాలు చేసుకోనున్న భారత్-ఇజ్రాయెల్



ఢిల్లీ: భారత ప్రధాని నరేంద్ర మోదీ రెండు రోజుల అధికారిక పర్యటన నిమిత్తం ఇజ్రాయెల్‌కు చేరుకున్నారు. టెల్ అవీవ్‌లోని బెన్-గురియన్ అంతర్జాతీయ విమానాశ్రయంలో మోదీకి ఆ దేశ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు స్వయంగా విచ్చేసి, ప్రోటోకాల్‌ను పక్కనపెట్టి ఘనస్వాగతం పలికారు. 2017లో తొలిసారి ఇజ్రాయెల్‌లో పర్యటించిన మోదీ, మళ్లీ తొమ్మిదేళ్ల తర్వాత ఆ దేశ గడ్డపై అడుగుపెట్టడం మిగతా.. 2లో

# మార్చి 16 నుంచి బడ్జెట్ సమావేశాలు..

- ఉద్యోగులు, పెన్షనర్లకు రూ.1.25 కోట్ల ప్రమాద బీమా
- ★ సహజ మరణం పొందినా రూ.10 లక్షల పరిహారం
- ★ 17.07 లక్షల మంది ఉద్యోగులు, పెన్షనర్లు, కుటుంబ సభ్యులకు నగదు రహిత వైద్య సేవల పథకం
- ★ 652 ప్రైవేట్ ఆస్పత్రుల్లో 1,998 రకాల వైద్య సేవలు
- ★ మార్చి 31లోగా మెట్రో రైలు తొలి దశ టేకోవర్ పూర్తి
- ★ జనగణనలో భాగంగా మే 11 నుంచి ఇళ్ల గణన
- ★ తెలంగాణ వైద్య విధాన పరిషత్.. డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్ కేర్‌గా మార్పు



హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు శుభవార్త. వారికి ఆరోగ్య భద్రత, జీవిత బీమా సదుపాయాన్ని కల్పిస్తూ ప్రభుత్వం రెండు కొత్త పథకాలను ప్రకటించింది. ఉద్యోగుల ప్రమాద బీమా పథకం కింద దేశంలో ఎక్కడా లేనివిధంగా 7.57 లక్షల మంది రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ప్రమాద బీమా వర్తించనుంది. ప్రమాదంలో మరణిస్తే రూ.1.25 కోట్లు, 60 ఏళ్ల వరకు సహజ మరణం పొందితే రూ.10 లక్షల ప్రయోజనం కలగనుంది. రాష్ట్ర ప్రభుత్వ, కార్పొరేషన్లు, ప్రభుత్వ రంగ సంస్థల పరిధిలో 5.19 లక్షల మంది మిగతా.. 2లో

## తెలంగాణలో హత్యా రాజకీయాలు జరుగుతున్నాయి



- కుమ్మెర జాతర ఘటనపై కేటీఆర్ ఆగ్రహం
- చిన్నారి కుటుంబానికి న్యాయం చేయాలని కేటీఆర్ డిమాండ్
- సమాజం తలదించుకోవాల్సిన ఘటన జరిగిందన్న కేటీఆర్
- నిందితులను కాపాడే ప్రయత్నం సిగ్గుమాలిన చర్య అన్న కేటీఆర్

## మోదీ ఇజ్రాయెల్ పర్యటన.. "నమస్తే మోదీ" అంటూ ఇజ్రాయెల్ పత్రిక స్వాగతం




మరికాసేపట్లో ఇజ్రాయెల్‌లో ల్యాండ్ కానున్న భారత ప్రధాని

ప్రత్యేకంగా స్వాగతించిన 'ద జెరూసలేం పోస్ట్'

## కేరళ కేరళం అయింది.. మరి ఏళ్లుగా బెంగాల్ పేరు ఎందుకు మారడం లేదు?

- 'కేరళ పేరును 'కేరళం'గా మార్చేందుకు కేంద్రం ఆమోదం
- తమ 'బంగ్లా' ప్రతిపాదన పెండింగ్‌లో ఉండటంపై మమతా బెనర్జీ ఆగ్రహం
- మలయాళంలో 'కేరళం' అని పిలవడమే పేరు మార్పుకు కారణం
- 'బంగ్లా' పేరు బంగ్లాదేశ్‌తో గందరగోళం సృష్టిస్తుందని కేంద్రం అభ్యంతరం



ఢిల్లీ: కేరళ రాష్ట్రం పేరును అధికారికంగా 'కేరళం'గా మార్చేందుకు కేంద్ర మంత్రిమండలి ఆమోద ముద్ర వేసింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన మంగళవారం జరిగిన సమావేశంలో ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. మిగతా.. 2లో

## "ప్రజారోగ్యం విషయంలో నిర్లక్ష్యం వద్దు"..

- అధికారులతో సమీక్షలో ఏపీ సీఎం చంద్రబాబు
- రాజమహేంద్రవరం, శ్రీకాకుళం ఘటనలపై ఆరా
- శ్రీకాకుళం డయేరియా బాధితుల్లో ఇద్దరికి సీరియస్
- మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు సీఎంకు తెలిపిన అధికారులు




అమరావతి: ప్రజారోగ్యం విషయంలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వొద్దని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు సూచించారు. శ్రీకాకుళంలో విజృంభిస్తున్న డయేరియా, రాజమహేంద్రవరంలో మిగతా.. 2లో



## దేవాలయాలు మన సంస్కృతికి ప్రతీకలు

- నందిపల్లి గ్రామంలోని ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న జగన్
- భక్తి మార్గం ద్వారా సమాజంలో శాంతి వెల్లివిరుస్తుందని వ్యాఖ్య
- ఆలయ కమిటీని అభినందించిన జగన్

అమరావతి: కడప జిల్లా వేంపల్లె మండలం నందిపల్లి గ్రామంలోని నందీశ్వర ఆలయంలో నిర్వహించిన విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో వైసీపీ అధినేత జగన్ పాల్గొన్నారు. శివ నామస్మరణతో మారుమోగుతున్న ఆలయ ప్రాంగణంలో జగన్ సంప్రదాయ దుస్తులు ధరించి పూజా కార్యక్రమాల్లో మిగతా.. 2లో

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో శంతను నారాయణ్ సమావేశం



- ఉద్యోగాలపై ఏఐ, నైపుణ్యాభివృద్ధి, కొత్త అవకాశాలపై చర్చ
- ప్రభుత్వపరంగా ఏం చేయాలనే అంశాలపై వారి మధ్య చర్చ
- రాష్ట్రాన్ని తయారీ కేంద్రంగా నిలబెట్టడానికి చర్యలు తీసుకోవాల్సి ఉందన్న సీఎం

హైదరాబాద్: అడోబ్ సీఈవో, తెలంగాణ రైజింగ్-2047 విజన్ బోర్డు సభ్యుడు శంతను నారాయణ్ హైదరాబాద్‌లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. ఉద్యోగాలపై ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ప్రభావం, నైపుణ్యాభివృద్ధి, తెలంగాణను తయారీ కేంద్రంగా మార్చడం, గ్లోబల్ ట్రెండ్స్, మిగతా.. 2లో

# పారిశ్రామికాభివృద్ధికి 'క్లస్టర్' వ్యూహం..

- ఉద్యోగాల కల్పనపై మంత్రి లోకేశ్ కీలక ప్రకటన
- క్లస్టర్ల విధానంలో పారిశ్రామికాభివృద్ధికి ప్రభుత్వ ప్రణాళిక
- రాష్ట్రవ్యాప్తంగా 22 పారిశ్రామిక క్లస్టర్ల గుర్తించామన్న మంత్రి లోకేశ్
- ప్రపంచస్థాయి నైపుణ్య శిక్షణ, ఉద్యోగావకాశాలకు 'నైపుణ్యం' పోర్టల్
- పరిశ్రమల భాగస్వామ్యంతో స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాల బలోపేతం



అమరావతి: రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధిని వేగవంతం చేసి, యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగాలు కల్పించేందుకు తమ ప్రభుత్వం 'క్లస్టర్ బేస్డ్' విధానంతో ముందుకు వెళ్తోందని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. సూపర్-6 హామీల్లో భాగంగా ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు మిగతా.. 2లో

## జనసేన, బీజేపీతో అందుకే కలిశాం

మార్కాపురంలో చంద్రబాబునాయుడు



- మార్కాపురం జిల్లా కళ, వెలిగొండతో జలకళ, హార్టికల్చర్ రైతుల జీవితాల్లో కళకళ కార్యక్రమంలో చంద్రబాబు
- వేదిక వద్ద ఏర్పాటు చేసిన ర్యాంపుపై కలియతిరుగుతూ ప్రసంగం
- వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేసి నీరు అందిస్తామని హామీ

# మార్చి 16 నుంచి బడ్జెట్ సమావేశాలు..

ప్రభుత్వ రంగ సంస్థల పరిధిలో 5.19 లక్షల మంది రెగ్యులర్ ఉద్యోగులతోపాటు 2.38 లక్షల మంది పెన్షనర్లు రూపాయి కూడా ప్రీమియం చెల్లించకుండా లబ్ధిపొందనున్నారు. బ్యాంకర్ల ఆధ్వర్యంలో సింగరేణి బొగ్గు గనుల సంస్థతో పాటు విద్యుత్ సంస్థల్లో ఇప్పటికే అమలు చేస్తున్న ఈ టర్మ్ ఇన్సూరెన్స్ పథకాన్ని ఇకపై ఉద్యోగులందరికీ వర్తింపజేయనుంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సోమవారం సచివాలయంలో జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో సుమారు 5 గంటల పాటు సుదీర్ఘంగా చర్చించి ఈ మేరకు పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అనంతరం సమాచార, ప్రజాసంబంధాల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహచర మంత్రులు అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరితో కలిసి సచివాలయంలో విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. ఉద్యోగ సంఘాల చిరకాల డిమాండ్ మేరకు ఉద్యోగులకు నగదు రహిత వైద్య సదుపాయం కల్పించడానికి క్యాష్‌లెస్ ఎంప్లాయ్ హెల్త్ స్కీమ్(ఈహెచ్ఎస్) అమలు చేయాలని కేబినెట్ మరో కీలక నిర్ణయం తీసుకుంది. 3.56 లక్షల మంది రెగ్యులర్ ఉద్యోగులు, 2.88 లక్షల మంది పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యులు కలిపి మొత్తం 17.07 లక్షల మందికి ఈ పథకం కింద ప్రయోజనం లభించనుంది. రాజీవ్ ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ ద్వారా ప్రభుత్వ ఆసుపత్రులతోపాటు 652 ఎంప్యానెల్ అయిన ప్రైవేట్ ఆస్పత్రుల్లో రూపాయి కూడా చెల్లించకుండా 1,998 రకాల వ్యాధులకు చికిత్స అందించనున్నారు. ఉద్యోగులు తమ మూల వేతనం నుంచి 1.5 శాతం వాటాను, రాష్ట్ర ప్రభుత్వం సమాన వాటాను ట్రస్ట్‌కు చెల్లించనుంది. ఏడాదికి ఉద్యోగులు, ప్రభుత్వం నుంచి చెరో రూ.528 కోట్ల చొప్పున మొత్తం రూ.1056 కోట్లు సీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే ట్రస్ట్‌లో జమ కానున్నాయి. ఇటీవల ఉద్యోగులు, పెన్షనర్లకు వైద్య సేవల కోసం ప్రభుత్వం లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్‌ఓసీ) ఇవ్వకపోవడంతో ఇబ్బందులు పడిన ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం మంచి నిర్ణయం తీసుకుందని పొంగులేటి తెలిపారు. పథకం అమలు కోసం ఉద్యోగులు, పెన్షనర్లకు డిజిటల్ హెల్త్ ఎంప్లాయ్ కార్డు అందజేయనున్నారు.

గ్రామీణ, పట్టణ ప్రజలకు ప్రభుత్వ ఆస్పత్రుల్లో మరింత మెరుగైన వైద్య సేవలతోపాటు వైద్య ఆరోగ్య శాఖలో కీలక సంస్కరణలు చేపట్టాలని మంత్రివర్గం నిర్ణయించింది. తెలంగాణ వైద్య విధాన పరిషత్ (టీవీవీపీ)ను డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్ కేర్ (డీఎస్‌హెచ్)గా మార్చే బిల్లుకు ఆమోదం తెలిపింది. ఇన్నాళ్లు స్వయంప్రతిపత్తి గల వ్యవస్థగా ఉన్న టీవీవీపీకి పూర్తిస్థాయి ప్రభుత్వ విభాగ హోదా లభిస్తుంది. నిధుల కేటాయింపులో ప్రాధాన్యం పెరుగుతుంది. సర్జికల్స్, మెడిసిన్స్ కొనుగోలు వేగంగా జరుగుతుంది. డాక్టర్లు, సిబ్బందికి సకాలంలో వేతనాలు అందడంతో వైద్య సేవలు మెరుగుపడుతాయి. రాష్ట్రంలో వివిధ విభాగాల పరిధిలో ఉన్న అన్ని ఆసుపత్రుల నిర్వహణ సమర్థవంతంగా జరిగేలా చర్యలు చేపట్టాలని చర్చించింది. అవసరమైన కొత్త విధానాలపై అధ్యయనం చేసేందుకు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆధ్వర్యంలో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది. ప్రభుత్వ సలహాదారు డాక్టర్ నోరి దత్తాత్రేయ, డాక్టర్ శ్రీనాథ్ రెడ్డితో పాటు మరో ఇద్దరు అధికారులను కమిటీలో నియమించి వారి సూచనలు తీసుకుంటారు. ఆసుపత్రుల నిర్వహణను పకడ్బందీగా చేపట్టేందుకు వైద్య సేవలు, పరిపాలన బాధ్యతలను వేర్వేరుగా విభజించే ప్రత్యామ్నాయాలను కూడా పరిశీలించాలని ముఖ్యమంత్రి సూచించారు. హెచ్ఎండీఏ విస్తరణలో భాగంగా వికారాబాద్ జిల్లాలోని నవాబ్‌పేట మండలంలోని చిట్టిగూడ, యావపూర్, మోమిన్‌పేట మండలంలోని టేకులపల్లి, ఎంకతాల గ్రామాలను హెచ్ఎండీఏలో విలీనం చేసే ప్రక్రియకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో రూ.3,145 కోట్ల జీహెచ్ఎంసీ నిధులతో కాంప్రెహెన్సివ్ రోడ్ మెయింటెనెన్స్ ప్రోగ్రామ్ (సీఆర్ఎంపీ2) చేపట్టేందుకు ఆమోదం తెలిపింది. తొలి దశ కింద ఉన్న 744 కిలోమీటర్లకు అదనంగా 300 కి.మీ. రోడ్లను రెండో దశ కింద అభివృద్ధి, నిర్వహణ చేపడతారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో రూ.722 కోట్లతో మంజీరా తాగునీటి సరఫరా పథకం తొలి దశ, రెండో దశ పథకాలను.. రూ. 282 కోట్లతో ఉస్మాన్‌సాగర్ తాగునీటి సరఫరా పథకాన్ని ఆధునీకరించాలని కేబినెట్ నిర్ణయించింది. కాలం చెల్లిన పైప్‌లైన్లు, పంప్‌హౌజ్‌లు, మోటార్లు, ట్రీట్‌మెంట్ ప్లాంట్లతో 30 శాతం నీళ్లు వృథా అవుతున్నాయి. ఆధునీకరణలో భాగంగా వీటిని కొత్తగా ఏర్పాటు చేస్తారు. నీటి సరఫరా మెరుగు పడుతుంది. హైదరాబాద్ మెట్రో రైలు తొలి దశ ప్రాజెక్టును నిర్మాణ సంస్థ ఎల్ అండ్ టీ నుంచి మార్చి 31లోగా స్వాధీనం చేసుకోవాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. 69 కి.మీ. తొలి దశ ప్రాజెక్టు స్వాధీనానికి తక్షణమే అవసరమైన చర్యలు ప్రారంభించాలని ఆదేశించింది. హైదరాబాద్ మెట్రో రైల్ స్వాధీనం, సాధ్యాసాధ్యాలపై ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం ఇచ్చిన నివేదికపై కేబినెట్ చర్చించింది. అవసరమైతే రాబోయే అసెంబ్లీ సమావేశాల్లోనూ ఈ అంశంపై చర్చించాలని నిర్ణయించింది. మెట్రో రెండో దశ విస్తరణ పనులను వేగంగా ప్రారంభించాలని మంత్రివర్గం నిర్ణయించింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల జాయింట్ వెంచర్ ప్రాజెక్టుగా రెండో దశ విస్తరణను మొత్తం ఒకే సంస్థ ఆధ్వర్యంలో చేపట్టాలని ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. మెట్రో తొలి దశ నిర్వహిస్తున్న ఎల్ అండ్ టీ .. ఆర్థికంగా లాభాదాయకం కాదని రెండో దశ విస్తరణ చేపట్టేందుకు విముఖత తెలిపింది. పెరుగుతున్న ట్రాఫిక్, మెట్రో విస్తరించాల్సిన అవసరాల దృష్ట్యా ప్రభుత్వం మెట్రో తొలి దశను స్వాధీనం చేసుకోవటం అనివార్యమైందని ప్రభుత్వం తెలిపింది. రుణభారం సహా మొత్తం రూ.15 వేల కోట్లకు ప్రభుత్వం 'ఎల్ అండ్ టీ'కి చెల్లించాల్సి ఉంటుందని ఉపసంఘం తెలిపింది. మెట్రో ఆస్తుల విలువ రూ.19 వేల కోట్ల నుంచి రూ.22 వేల కోట్ల వరకు ఉంటుందని అంచనా వేసింది. 22 శాతం తగ్గింపు ధరకు ప్రభుత్వం మెట్రో తొలి దశను సొంతం చేసుకుంటుంది. ఫేజ్2ఏలో భాగంగా 5 కొత్త కారిడార్లలో 76.4 కి.మీ., ఫేజ్2బీలో భాగంగా 3 కారిడార్లలో 86.1 కి.మీ. మెట్రో విస్తరణ ప్రతిపాదనలను రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే కేంద్రానికి పంపింది. ఈ నిర్ణయంతో మెట్రో విస్తరణ వేగవంతమవనుంది. టేకోవర్ కోసం ఏర్పాటు చేసిన కమిటీలో కేంద్రం తమ ప్రతినిధిగా యూపీ మెట్రో ఆథారిటీ ఎండీ సునీల్ కుమార్‌ను సభ్యుడిగా నియమించింది.

మార్చి 16 నుంచి బడ్జెట్ సమావేశాలు

రాష్ట్ర బడ్జెట్ సమావేశాలు మార్చి 16న ప్రారంభం కానున్నాయి. మొదట గవర్నర్ ప్రసంగం ఉండనుంది. 20న బడ్జెట్ ప్రతిపాదనలు సభలో ప్రవేశపెడతారు. 30వరకు సమావేశాలు నిర్వహించాలని మంత్రివర్గం నిర్ణయించింది.

మే 11న జనగణనకు శ్రీకారం

జన గణన 2027 నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం తొలి విడత జరిగే ఇళ్ల గణన (హౌజ్ లిస్టింగ్ ఆపరేషన్)ను రాష్ట్రంలో మే 11న ప్రారంభించి జూన్ 9 వరకు చేపట్టేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. హౌజ్ లిస్టింగ్‌కు కేంద్రం నిర్దేశించిన 33 ప్రశ్నల నమూనాను సమావేశంలో సీఎస్ వివరించారు. రాష్ట్రంలో ఎన్యుమరేటర్లతోపాటు నోడల్ ఆఫీసర్లు మొత్తం 89 వేల మంది ఉద్యోగులు జనగణన ప్రక్రియలో పాలుపంచుకుంటారు. రెండో దశ జనగణన ప్రక్రియను 2027 ఫిబ్రవరిలో చేపడతారు.

కోహెడలో అంతర్జాతీయ పండ్ల మార్కెట్

రంగారెడ్డి జిల్లా కోహెడలో మల్టీ మోడల్ లాజిస్టిక్స్ పార్క్, ఫుడ్ ప్రాసెసింగ్ పార్క్ ఏర్పాటు చేసేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. అందుకు అవసరమైన 223.09 ఎకరాల భూమిని టీజీఐఐసీకి బదలాయించాలని నిర్ణయించింది. ఓఆర్ఆర్‌కు ఆనుకుని కోహెడలో టీజీ హౌసింగ్ బోర్డు ఆధీనంలో ఉన్న 239 ఎకరాలను ప్రపంచస్థాయి ప్రమాణాలతో పండ్ల మార్కెట్ ఏర్పాటుకు వ్యవసాయ మార్కెటింగ్ శాఖకు బదిలీ చేయాలని నిర్ణయించింది. మహబూబాబాద్ జిల్లా మహబూబాబాద్ మండలం గుమ్మడూరులో జేఎన్టీయూ ఆధ్వర్యంలోని ఇంజినీరింగ్ కాలేజీకి 70 ఎకరాలు, శాతవాహన యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఇంజినీరింగ్ కాలేజీ నిర్మాణానికి సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం ఉమ్మాపూర్‌లో 36 ఎకరాలను కేటాయించింది. నల్లగొండ, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, సూర్యాపేట, వికారాబాద్, మెదక్, నిజామాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, హైదరాబాద్ జిల్లాల్లోని 21 నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్స్ స్కూళ్ల నిర్మాణానికి 2025 ఎకరాల భూములు కేటాయించింది. రూ.200 కోట్లతో ఒక్కో స్కూల్ నిర్మించనున్నారు. హైదరాబాద్‌లో ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణాలకు అవసరమైన 42 ఎకరాల రక్షణ శాఖ భూములను తీసుకున్నందున సమాన విలువైన 153 ఎకరాల భూములను రక్షణ శాఖకు కేటాయించడానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. భద్రాచలంలో గ్రీన్‌ఫీల్డ్ మినీ స్టేడియం నిర్మాణానికి 5 ఎకరాల భూమిని కేబినెట్ కేటాయించింది. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఆధ్వర్యంలో శ్రీ వేంకటేశ్వరస్వామి దివ్య క్షేత్రం నిర్మాణానికి ఖమ్మం అర్బన్ మండలం ధంసలాపురం గ్రామంలో 20 ఎకరాలు కేటాయించింది. టీటీడీ సొంత నిధులతో దేవాలయం, స్టేడియం, ఫంక్షన్ హాల్ నిర్మించడానికి బోర్డు ఆమోదం తెలిపింది. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయం నిర్మాణానికి 3 ఎకరాల 12 గుంటలను దేవాదాయ శాఖకు కేటాయించింది. హెచ్ఎండీఏ (నవీణా) పరిధిలోని నియోపోలీస్ పరిసర ప్రాంతాల్లో నీటి సరఫరాకు సంబంధించి మౌలిక వసతుల కల్పనకు గండిపేట మండలం కోకాపేటలో శారద పీఠానికి చెందిన స్థలాన్ని హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లయ్ అండ్ సీవరేజీ బోర్డుకు కేటాయించడంతోపాటు శారద పీఠానికి ప్రత్యామ్నాయ స్థలం కేటాయింపునకు కేబినెట్ ఆమోదం తెలిపింది. క్యూర్ ఏరియాలో డబుల్ బెడ్రూమ్ ఇళ్ల దగ్గర నిర్మించిన దుకాణాలు వేలం వేసేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణ ప్రాంతాల్లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టాలని నిర్ణయం తీసుకుంది. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నుంచి వీలైనన్ని ఎక్కువ నిధులను రాబట్టుకోవడానికి ప్రయత్నించడంపై చర్చించింది. డేటా సెంటర్లకి క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీలో భాగంగా 300 మెగావాట్ల లోపు విద్యుత్తు వినియోగించే డేటా సెంటర్లకు రెన్యూబుల్ ఎనర్జీ డిస్ట్రిబ్యూషన్ లైసెన్స్ ఇచ్చేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది.

## జనసేన, బీజేపీతో అందుకే కలిశాం

అమరావతి: గత వైసీపీ పాలనలో రాష్ట్రం విధ్వంసమైందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. పునర్నిర్మాణం కోసం గత ఎన్నికల్లో ప్రజల సహకారం కోరానని తెలిపారు. రాష్ట్రం కోసమే జనసేన, బీజేపీతో కలిసి ఎన్డీయే కూటమిగా ఏర్పడి ప్రజల ఆశీస్సులు అందుకున్నామని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో 94 శాతం స్ట్రైక్ రేటుతో అఖండ విజయం కట్టబెట్టారని ఆనందం వ్యక్తం చేశారు. అరకు నుంచి ఉమ్మడి ప్రకాశం వరకు ఒక్క సీటు కూడా వైసీపీకి రాలేదని అన్నారు. 'మార్కాపురం జిల్లా కళ, వెలిగొండతో జలకళ, హార్టికల్చర్ రైతుల జీవితాల్లో కళకళ' కార్యక్రమంలో ముఖ్యమంత్రి మాట్లాడారు. వేదిక వద్ద ఏర్పాటు చేసిన ర్యాంపుపై కలియతిరుగుతూ ప్రజల హర్షాతిరేకాల మధ్య ఆయన ప్రసంగించారు. వచ్చే ఎన్నికల్లో ప్రకాశం, మార్కాపురం జిల్లా అంతా కూటమిని వంద శాతం గెలిపించాలని కోరారు. 150 కిలోమీటర్లు ప్రయాణించి ఒంగోలుకు వెళ్లాల్సిన ఇబ్బందిని తొలగిస్తూ మార్కాపురం జిల్లాను ఏర్పాటు చేసి మాట నిలబెట్టుకున్నామని అన్నారు. మార్కాపురం జిల్లా మదనపల్లి జిల్లా, అలాగే పోలవరం జిల్లాను కూడా ఏర్పాటు చేశామని అన్నారు. వెనుకబడిన ప్రాంతాలు నీరు, సౌకర్యాలు లేక ఇబ్బందులు పడ్డారని, మార్కాపురానికి మరో వరంగా వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసి నీరు అందిస్తామని హామీ ఇచ్చారు. గతంలో ఈ ప్రాజెక్టుకు తానే శంకుస్థాపన చేశానని, అదే ప్రాజెక్టు పూర్తి చేయడానికి ఇప్పుడు తనకు అవకాశం వచ్చిందని అన్నారు. 2019-24 మధ్య రాష్ట్రానికి చీకటి రోజులు అని వ్యాఖ్యానించారు. వెలిగొండ ప్రాజెక్టు ఒక్క అడుగు పడలేదని అన్నారు. ఈ ప్రాజెక్టును నిర్మిస్తే 4.35 లక్షల ఎకరాలు సాగులోకి వస్తాయని, గిద్దలూరు, ఎర్రగొండపాలెం, కనిగిరి లాంటి నియోజకవర్గాలతో పాటు ఉదయగిరి, కడప, బద్వేలుకు కూడా నీళ్లు వెళ్తాయని అన్నారు. గతంలో తాను ముఖ్యమంత్రిగా కొనసాగి ఉంటే 2021లోనే ప్రాజెక్టు పూర్తి చేసి నీళు ఇచ్చేవాళ్లమని వెల్లడించారు. గత పాలకుడు పనులు పూర్తి అయ్యాయని దొంగ నాటకాలు ఆడారని, పనులు పూర్తి చేయకుండానే జాతికి అంకితం చేశారని విమర్శించారు. నిజంగానే ప్రాజెక్టు పనులు పూర్తి అయి ఉంటే ఇప్పుడు నేను రావాల్సిన అవసరమే ఉండేది కాదని పేర్కొన్నారు. ప్రాజెక్టు పూర్తి చేస్తానని నాలుగు సార్లు సభలు పెట్టి నాలుగు తేదీలు ఇచ్చాడని అన్నారు. ఉత్తుత్తి ప్రాజెక్టుకు రిబ్బన్ కట్ చేసి మోసం చేశాడని మాజీ ముఖ్యమంత్రిపై మండిపడ్డారు. రూ.9081 కోట్ల నిధులు ఈ ప్రాజెక్టుకు అవసరమని, ఇప్పటి వరకు నిర్మాణానికి రూ.5451 కోట్లు ఖర్చు చేశామని వెల్లడించారు. భూసేకరణకు రూ.484 కోట్లు, పునరావాసానికి రూ.184 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. రెండు దశల్లో ఈ ప్రాజెక్టు పూర్తి చేయాలని ప్రణాళిక చేశామని, మరో రూ.2,540 కోట్లు ఖర్చు చేస్తే కానీ వెలిగొండ పనులు పూర్తి కావని అన్నారు. గడచిన 20 నెలల్లో రూ.540 కోట్లు ఖర్చు చేసి పనులు వేగంగా చేపడుతున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వెల్లడించారు. రూ.456 కోట్లతో విలువైన ఫీడర్ కెనాల్ లైనింగ్ పనులకు శంకుస్థాపన చేసి బహిరంగ సభకు వచ్చానని తెలిపారు. గత పాలకులు ఐదేళ్లలో ఈ ప్రాజెక్టుకు రూ.500 కోట్లు ఖర్చు చేసి పనులు అయిపోయాయని పంగ నామాలు పెట్టారని మండిపడ్డారు. ఎవరు మంచి చేస్తే వారికి అండగా నిలిస్తేనే ప్రజల జీవితాలు మెరుగవుతాయని అన్నారు.

## తెలంగాణలో హత్యా రాజకీయాలు జరుగుతున్నాయి

హైదరాబాద్: తెలంగాణలో హత్యా రాజకీయాలు జరుగుతున్నాయని, సమాజం తలదించుకోవాల్సిన ఘటన కుమ్మెర జాతరలో జరిగిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. కుమ్మెర జాతరలో మృతి చెందిన చిన్నారి కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ కుమ్మెర గ్రామస్థులు ఈరోజు ధర్నా చేపట్టారు. ఈ ధర్నాకు మద్దతు తెలిపిన కేటీఆర్ మాట్లాడుతూ, ఈనాటికీ కులం పేరు మీద దాడులు దారుణమని అన్నారు. రెండేళ్ల చిన్నారికి కులం తెలుసా, మతం తెలుసా, పసిగుడ్డు ఏం అడిగిందని పొట్టన పెట్టుకున్నారని మండిపడ్డారు. ఈ ఘటనకు కారణమైన 8 మందిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. చిన్నారి ప్రాణాలు తీసిన వారికి ఎవరూ అండగా నిలవవద్దని అన్నారు. నిందితులను కాపాడేయత్నం సిగ్గుమాలిన చర్య అన్నారు. వారు ఏ పార్టీకి చెందిన వారైనా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి రూ.1 కోటి పరిహారం చెల్లించాలని కేటీఆర్ అన్నారు. ఆ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని అన్నారు.

## ఇద్దరు రష్యన్ మహిళలతో సంబంధాలు ఉన్నాయి కానీ ఎప్‌స్టీన్ కుంభకోణంపై బిల్‌గేట్స్

ఢిల్లీ: సంచలనం సృష్టించిన ఎప్‌స్టీన్ సెక్స్ కుంభకోణంలో తన పేరు ఉండటంపై మైక్రోసాఫ్ట్ సహవ్యవస్థాపకుడు బిల్ గేట్స్ స్పందించారు. ఎప్‌స్టీన్స్‌తో సంబంధాలు ఉన్నాయని, కానీ ఆయన నేరాల్లో భాగస్వామ్యం కాలేదని స్పష్టం చేశారు. జెఫ్రీ ఎప్‌స్టీన్స్‌తో తనకు సంబంధం ఉండటంపై బిల్ గేట్స్ తన గేట్స్ ఫౌండేషన్ సిబ్బందికి క్షమాపణలు చెప్పారు. తాను చట్టవిరుద్ధంగా ఏ పని చేయలేదని ఆయన స్పష్టం చేశారు. అయితే ఇద్దరు రష్యన్ మహిళలతో సంబంధాలు ఉన్నాయని ఆయన అంగీకరించడం గమనార్హం. నేరాల్లో మాత్రం భాగస్వామ్యం లేదని 'ది వాల్ స్ట్రీట్ జర్నల్' ఇంటర్వ్యూలో ఈ అంశాలను పేర్కొన్నారు. ఎప్‌స్టీన్స్‌తో సంబంధాలు, అతని సమావేశాలలో గేట్స్ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్‌లు పాల్గొనడం తాను చేసిన తప్పు అని అంగీకరించారు. ఎప్‌స్టీన్ నేరాలు తమ ఫౌండేషన్ విలువలకు, లక్ష్యాలకు వ్యతిరేకమని తెలిపారు. ఎప్‌స్టీన్‌తో సంబంధాలు తమ ప్రతిష్ఠకు సంబంధించిన అంశమని పేర్కొన్నారు.

## నా జోక్యం లేకపోతే 3.5 కోట్ల మంది ప్రాణాలు పోయేవట: ట్రంప్

అమెరికా : అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలి పది నెలల కాలంలోనే ఏకంగా 8 యుద్ధాలను ఆపానని డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. ఇందులో భారత్, పాక్ ల మధ్య జరిగిన యుద్ధం అతి ముఖ్యమైందని అన్నారు. తాను జోక్యం చేసుకోనట్లైతే ఆ రెండు దేశాల మధ్య అణు యుద్ధం జరిగేదని చెప్పారు. అప్పుడు కనుక తన జోక్యం లేకపోతే 3.5 కోట్ల మంది ప్రాణాలు పోయేవని స్వయంగా పాకిస్థాన్ ప్రధాన మంత్రి షెహబాజ్ షరీఫ్ తనతో చెప్పారన్నారు. భారత్-పాక్ గొడవ పడుతుంటే తాను చూస్తూ కూర్చోలేదని.. యుద్ధం ఆపకపోతే రెండు దేశాల మీద 200 శాతం టారిఫ్ విధిస్తానని బెదిరించడంతో ఇద్దరూ దారికి వచ్చారని ట్రంప్ చెప్పుకొచ్చారు. గతేడాది మే నెలలో భారత్ 'ఆపరేషన్ సింధూర్' పేరుతో పాక్ మీద విరుచుకుపడినప్పుడు.. అది అణు యుద్ధానికి దారితీయకుండా ఆపింది తానేనని ఆయన 'స్టేట్ ఆఫ్ యూనియన్' ప్రసంగంలో ప్రకటించారు.

ఎవరి మధ్యవర్తిత్వం లేదన్న భారత్..


యుద్ధాన్ని ఆపింది తానేనని ట్రంప్ ఎన్ని డబ్బాలు కొట్టుకున్నా.. భారత్ మాత్రం దీన్ని అస్సలు ఒప్పుకోవడం లేదు. "మా మధ్య ఎవరూ మధ్యవర్తిత్వం వహించలేదు.. మా ఆర్మీ ఆఫీసర్ల మధ్య జరిగిన చర్చల వల్లే కాల్పులు ఆగాయి" అని కేంద్రం ఇప్పటికే స్పష్టం చేసింది. ఏప్రిల్ 2025లో పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ సరిహద్దు దాటి ఉగ్రవాదుల ఊచకోత కోసింది.

## మోదీ ఇజ్రాయెల్ పర్యటన.. "నమస్తే మోదీ" అంటూ ఇజ్రాయెల్ పత్రిక స్వాగతం

ఢిల్లీ: భారత ప్రధాని నరేంద్ర మోదీ ఇజ్రాయెల్ పర్యటనకు వెళ్లిన విషయం తెలిసిందే. 2017 తర్వాత ఆయన చేస్తున్న రెండో పర్యటన కావడంతో ఇజ్రాయెల్ ప్రభుత్వం, అక్కడి మీడియా ఘన స్వాగతానికి ఏర్పాట్లు చేశాయి. ముఖ్యంగా ఇజ్రాయెల్ టాప్ వార్తాపత్రిక 'ద జెరూసలేం పోస్ట్' ప్రధాని మోదీ గౌరవార్థం ఒక ప్రత్యేక ఫ్రంట్ పేజీని డిజైన్ చేసింది. పత్రిక ఎడిటర్-ఇన్-చీఫ్ జ్వికా క్లెయిన్ తన 'ఎక్స్' ఖాతాలో ఈ స్పెషల్ కవర్ పేజీని షేర్ చేశారు. ప్రధాని మోదీ అభివాదం చేస్తున్న ఫోటోతో పాటు "వెల్కమ్ మోదీ", "నమస్తే" అంటూ హెడ్డింగ్స్ ఇచ్చారు. భారత్-ఇజ్రాయెల్ మధ్య బలపడుతున్న మైత్రికి ఇది నిదర్శనమని పత్రిక పేర్కొంది. ఈ పర్యటనలో మోదీ ఇజ్రాయెల్ పార్లమెంట్ 'నెసెట్' ను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఈ గౌరవం దక్కించుకున్న తొలి భారత ప్రధానిగా మోదీ చరిత్ర సృష్టించబోతున్నారు. ప్రధాని నెతన్యాహుతో కలిసి మోదీ రక్షణ, భద్రత, సైన్స్ అండ్ టెక్నాలజీ, మరియు గాజాలో తాజా పరిస్థితులపై చర్చలు జరపనున్నారు. అలాగే ఇజ్రాయెల్ లోని హోలోకాస్ట్ మెమోరియల్ 'యాద్ వాషెమ్'ను కూడా సందర్శిస్తారు. పర్యటన షెడ్యూల్ (భారత కాలమానం).. మధ్యాహ్నం 4:00 గంటలకు మోదీ ఇజ్రాయెల్ లో అడుగుపెడతారు. సాయంత్రం నెసెట్ లో ప్రసంగిస్తారు. రేపు ఉదయం ఇజ్రాయెల్ అధ్యక్షుడు ఐజాక్ హెర్జోగ్‌తో భేటీ మరియు కీలక ఒప్పందాలపై ప్రధాని మోదీ సంతకాలు చేస్తారు.

## దేవాలయాలు మన సంస్కృతికి ప్రతీకలు

మొదటి పేజి తరువాయి



శివ నామస్మరణతో మారుమోగుతున్న ఆలయ ప్రాంగణంలో జగన్ సంప్రదాయ దుస్తులు ధరించి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య జరిగిన హోమాలు, ప్రత్యేక అభిషేకాల్లో ఆయన భక్తిశ్రద్ధలతో పాలుపంచుకున్నారు. అనంతరం అర్చకులు ఆయనకు తీర్థప్రసాదాలు అందజేసి, వేదాశీర్వచనం గావించారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ... దేవాలయాలు మన భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని అన్నారు. "భక్తి మార్గం ద్వారానే సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం వెల్లివిరుస్తాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఆలయాల పునర్నిర్మాణం జరగడం వల్ల ఆధ్యాత్మిక చైతన్యం మరింత విస్తరిస్తుంది" అని ఆయన పేర్కొన్నారు. నందిపల్లిలో ఈ మహోత్సవాన్ని ఒక పండగలా నిర్వహించడం గ్రామ ప్రజల ఐక్యతకు నిదర్శనమని ఆయన ప్రశంసించారు. కుంభాభిషేక మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించిన ఆలయ కమిటీ ఛైర్మన్ మారం శ్రీకాంత్ రెడ్డిని, ఇతర సభ్యులను జగన్ ప్రత్యేకంగా అభినందించారు. నందీశ్వర స్వామివారి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో విరాజిల్లాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు, కార్యకర్తలతో పాటు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## పారిశ్రామికాభివృద్ధికి 'క్లస్టర్' వ్యూహం..

మొదటి పేజి తరువాయి


సూపర్-6 హామీల్లో భాగంగా ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు సృష్టించడమే లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. శాసనసభలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ, రాష్ట్రంలో పరిశ్రమల స్థాపన, నైపుణ్యాభివృద్ధి, ఉద్యోగ కల్పనపై ప్రభుత్వ ప్రణాళికను ఆయన వివరించారు. ఈ కొత్త విధానంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే 22 పారిశ్రామిక క్లస్టర్లను గుర్తించినట్లు లోకేశ్ తెలిపారు. రాయలసీమలో ఆటోమోటివ్, కర్నూలులో పునరుత్పాదక ఇంధనం, కడప-చిత్తూరుల్లో ఎలక్ట్రానిక్ మ్యానుఫ్యాక్చరింగ్, నెల్లూరులో గ్లాస్, ఉత్తరాంధ్రలో ఫార్మా, మెడికల్ డివైసెస్ వంటి క్లస్టర్లను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఒకే చోట ప్రధాన పరిశ్రమలతో పాటు వాటికి అవసరమైన అనుబంధ పరిశ్రమలు, విడిభాగాల తయారీ యూనిట్లను నెలకొల్పడం ద్వారా బలమైన పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థను (ఎకోసిస్టమ్) నిర్మించడమే తమ లక్ష్యమని వివరించారు. పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు కలిగిన మానవ వనరులను అందించేందుకు స్కిల్ డెవలప్‌మెంట్‌పై ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలో తయారయ్యే ప్రతి 100 ఏసీలలో 50 మన రాష్ట్రంలోనే ఉత్పత్తి అవుతున్నాయని, డైకిన్, ఎల్జీ వంటి కంపెనీలు తమకు అవసరమైన కోర్సులను ఐటీఐలలో ప్రవేశపెట్టాలని కోరాయని చెప్పారు. పరిశ్రమల భాగస్వామ్యంతో కోర్సుల కరిక్యులమ్ మార్చి, యువతకు నాణ్యమైన శిక్షణ అందిస్తామని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏపీఎస్ఎస్‌డీసీ, సీడాప్, న్యాక్ ద్వారా 73,000 మందికి శిక్షణ ఇవ్వగా, వారిలో 40,000 మందికి ఉద్యోగాలు లభించాయని తెలిపారు. యువతకు నైపుణ్య శిక్షణ, ఉద్యోగావకాశాలు సులభంగా కల్పించేందుకు 'నైపుణ్యం' పేరుతో ఒక వినూత్న పోర్టల్‌ను త్వరలో ప్రారంభించనున్నట్లు లోకేశ్ వెల్లడించారు. ప్రపంచంలోనే తొలిసారిగా ఏఐ ఆధారిత టెక్నాలజీతో ఈ పోర్టల్ పనిచేస్తుందని, దీని ద్వారా యువత తమ నైపుణ్యాలను స్వయంగా అంచనా వేసుకోవచ్చని, రెస్యూమ్ తయారు చేసుకోవచ్చని, ఆన్‌లైన్ కోర్సులు నేర్చుకోవచ్చని వివరించారు. ఏఐ ట్యూటర్ ద్వారా ఇంటర్వ్యూలకు కూడా శిక్షణ ఇస్తామని పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గంలో మూడు నెలలకు ఒకసారి జాబ్ మేళా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఇప్పటివరకు నిర్వహించిన 1,587 జాబ్ మేళాల ద్వారా 1,08,747 మందికి ఉద్యోగాలు కల్పించినట్లు తెలిపారు. నిర్మాణ రంగంలో ప్రపంచస్థాయి కార్మికులను తయారు చేసేందుకు న్యాక్‌ను 90 రోజుల్లో యుద్ధ ప్రాతిపదికన బలోపేతం చేస్తామని మంత్రి లోకేశ్ సభకు హామీ ఇచ్చారు. పరిశ్రమలు, విద్యాసంస్థలు, ప్రభుత్వం సమన్వయంతో పనిచేసి ప్రతి యువకుడికి ఉద్యోగం కల్పించడమే తమ ధ్యేయమని ఆయన స్పష్టం చేశారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో శంతను నారాయణ్ సమావేశం

హైదరాబాద్: అడోబ్ సీఈవో, తెలంగాణ రైజింగ్-2047 విజన్ బోర్డు సభ్యుడు శంతను నారాయణ్ హైదరాబాద్‌లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. ఉద్యోగాలపై ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ప్రభావం, నైపుణ్యాభివృద్ధి, తెలంగాణను తయారీ కేంద్రంగా మార్చడం, గ్లోబల్ ట్రెండ్స్, గ్రీన్ ఎనర్జీ, కొత్త అవకాశాలు వంటి అంశాలపై వారు చర్చించారు. ప్రభుత్వపరంగా ఏం చేయాలనే అంశాలపై కూడా వారి మధ్య చర్చ జరిగింది. కృత్రిమ మేధను సమర్థవంతంగా వినియోగించుకునే అంశంపై శంతను నారాయణ్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్చించారు. తెలంగాణను తయారీ కేంద్రంగా నిలబెట్టడానికి కీలక కంపెనీలను ఆకర్షించడానికి కొన్ని చర్యలు తీసుకోవాల్సి ఉందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు.

## "ప్రజారోగ్యం విషయంలో నిర్లక్ష్యం వద్దు"..

మొదటి పేజి తరువాయి




కలకలం రేపిన కల్తీ పాల ఘటనలపై బుధవారం ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. శ్రీకాకుళంలో డయేరియా బారిన పడి ప్రస్తుతం 76 మంది ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారని అధికారులు సీఎంకు వివరించారు. జెమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని.. ఒకరికి వెంటిలేటర్‌పై, మరొకరికి డయాలసిస్ ద్వారా చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. డయేరియా ప్రబలిన ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా క్లీన్ డ్రింకింగ్ వాటర్ సరఫరా చేస్తున్నట్లు వివరించారు. కాగా, బాధితులకు మెరుగైన వైద్యం అందేలా స్వయంగా పర్యవేక్షించాలని సీఎం సూచించారు. రాజమహేంద్రవరం ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందిస్తూ.. పాల శాంపిల్స్ నివేదిక రాగానే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా మున్సిపల్, వైద్యారోగ్య శాఖలు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని అధికారులను చంద్రబాబు ఆదేశించారు.

## ప్రోటోకాల్‌ను పక్కనపెట్టి మోదీకి ఘన స్వాగతం పలికిన నెతన్యాహు

మొదటి పేజి తరువాయి


ఆ దేశ గడ్డపై అడుగుపెట్టడం ఇరు దేశాల మధ్య బలపడుతున్న వ్యూహాత్మక భాగస్వామ్యానికి నిదర్శనంగా నిలిచింది. ఈ పర్యటనలో అత్యంత కీలకమైన ఘట్టం ప్రధాని మోదీ ఇజ్రాయెల్ పార్లమెంట్ ను ఉద్దేశించి ప్రసంగించనుండటం. ఇజ్రాయెల్ పార్లమెంటులో ప్రసంగించబోతున్న మొట్టమొదటి భారత ప్రధానిగా మోదీ చరిత్ర సృష్టించనున్నారు. ఈ చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకుని నెస్సెట్ భవనాన్ని భారత త్రివర్ణ పతాక వర్ణాలతో అలంకరించడం విశేషం. ఈ గౌరవం ప్రపంచంలోని అతికొద్ది మంది నేతలకు మాత్రమే దక్కుతుంది. పర్యటనలో భాగంగా ఇరువురు నేతలు పశ్చిమాసియాలో మారుతున్న భౌగోళిక రాజకీయ పరిస్థితులపై సుదీర్ఘంగా చర్చించనున్నారు. రేపు జరగనున్న ఉన్నత స్థాయి సమావేశంలో ఆర్థిక, భద్రత, రక్షణ, సాంకేతికత, వ్యవసాయ రంగాల్లో కీలక ఒప్పందాలపై ఇరు దేశాలు సంతకాలు చేయనున్నాయి. ముఖ్యంగా రక్షణ రంగంలో అత్యాధునిక సాంకేతికత బదిలీపై చర్చలు జరగనున్నాయి. మరోవైపు, మోదీ రాకను పురస్కరించుకుని ఇజ్రాయెల్ మీడియా 'నమస్తే.. షాలోమ్' అంటూ ఫ్రంట్ పేజీ కథనాలతో స్వాగతం పలికింది. "మోదీ, నెతన్యాహుల మధ్య ఉన్న వ్యక్తిగత స్నేహం కేవలం ఇద్దరు నేతల మధ్య సంబంధం మాత్రమే కాదు, ఇది రెండు ప్రజాస్వామ్య దేశాల మధ్య ఉన్న దృఢమైన బంధం" అని ఇజ్రాయెల్ ప్రధాని కార్యాలయం పేర్కొంది. పర్యటనలో భాగంగా మోదీ ప్రవాస భారతీయులతో కూడా సమావేశమై, వారితో సంభాషించనున్నారు.

## కేరళ కేరళం అయింది.. మరి ఏళ్లుగా బెంగాల్ పేరు ఎందుకు మారడం లేదు?

మొదటి పేజి తరువాయి

అయితే, ఈ పరిణామం పశ్చిమ బెంగాల్‌లో రాజకీయ చర్చకు దారితీసింది. తమ రాష్ట్రం పేరును 'బంగ్లా'గా మార్చాలన్న ప్రతిపాదన ఏళ్లుగా పెండింగ్‌లో ఉండగా, కేరళకు సులువుగా అనుమతి ఇవ్వడంపై ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. మలయాళంలో రాష్ట్రాన్ని 'కేరళం' అనే పిలుస్తారు. ఈ నేపథ్యంలో తమ భాష, సాంస్కృతిక అస్తిత్వానికి అనుగుణంగా రాజ్యాంగంలోనూ పేరు మార్చాలని కోరుతూ 2024 జూన్‌లో కేరళ అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం చేసింది. ఈ ప్రతిపాదనను పరిశీలించిన కేంద్రం, కేబినెట్‌లో ఆమోదించింది. త్వరలో పార్లమెంట్‌లో రాజ్యాంగ సవరణ బిల్లును ప్రవేశపెట్టి, ఆమోదం పొందిన తర్వాత ఈ పేరు మార్పు అధికారికంగా అమల్లోకి వస్తుంది. మరోవైపు, పశ్చిమ బెంగాల్ పేరు మార్పు వ్యవహారం దశాబ్దాలుగా నలుగుతోంది. తమ రాష్ట్రం పేరును 'బంగ్లా'గా మార్చాలని మమతా బెనర్జీ ప్రభుత్వం 2018లో తీర్మానం చేసి కేంద్రానికి పంపింది. అయితే, ఈ పేరు పొరుగున ఉన్న 'బంగ్లాదేశ్' పేరుతో గందరగోళానికి దారితీస్తుందని గతంలో కేంద్ర విదేశాంగ శాఖ అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇప్పుడు కేరళ ప్రతిపాదనకు ఆమోదం లభించడంతో, తమకు ఎందుకు అనుమతి ఇవ్వరంటూ కేంద్రాన్ని మమతా బెనర్జీ నిలదీస్తున్నారు. ఈ అంశంపై ఆమె కేంద్రంపై మరింత ఒత్తిడి పెంచే అవకాశం కనిపిస్తోంది.

## ఐ-ప్యాక్ తో ఒప్పందం కుదుర్చుకున్న అఖిలేశ్ యాదవ్



ఢిల్లీ: భారత రాజకీయాల్లో కీలకమైన ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు 2027 ప్రారంభంలో జరగనున్నాయి. కానీ, అప్పుడే ఆ రాష్ట్రంలో ఎన్నికల వేడి మొదలయింది. దేశంలోనే అతిపెద్ద రాష్ట్రమైన యూపీలో అధికారాన్ని కైవసం చేసుకునేందుకు సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ భారీ స్కెచ్ వేశారు. వరుసగా రెండు పర్యాయాలు అధికారంలో ఉన్న యోగి ఆదిత్యనాథ్ సర్కార్‌ను గద్దె దించడమే లక్ష్యంగా... దేశంలోనే అత్యంత విజయవంతమైన రాజకీయ వ్యూహకర్తల సంస్థ 'ఐ-ప్యాక్' తో అఖిలేశ్ ఒప్పందం కుదుర్చుకున్నారు. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, తమిళనాడు సీఎం ఎం.కె. స్టాలిన్ ఇచ్చిన సూచన మేరకే తాను ఈ నిర్ణయం తీసుకున్నట్లు అఖిలేశ్ యాదవ్ స్పష్టం చేశారు. ఐ-ప్యాక్ వ్యూహాలతోనే బెంగాల్‌లో టీఎంసీ, తమిళనాడులో డీఎంకే విజయాలు సాధించిన నేపథ్యంలో, అదే ఫార్ములాను యూపీలోనూ వర్తింపజేయాలని ఆయన నిర్ణయించారు. పార్టీ ప్రచారాన్ని కేవలం పట్టణాలకే పరిమితం చేయకుండా జిల్లా, బూత్ స్థాయి వరకు బలంగా తీసుకువెళ్లే బాధ్యతను ఐ-ప్యాక్‌కు అప్పగించారు.

# పక్షవాతం బాధితుడి కుటుంబానికి బిఆర్ఎస్ నాయకులు షైక్ ఫరీద్ అండా.....

## రేణుక నగర్‌లో 50 కిలోల బియ్యం అందజేత......



నేరేడ్ మెట్, ఫిబ్రవరి 25:**(నేటి శుభోదయ):** ఆపదలో ఉన్న కుటుంబానికి తోడుగా నిలవడం మానవత్వానికి నిదర్శనం. రేణుక నగర్‌లో నివాసముండే సత్యనారాయణ పక్షవాతం, గుండెపోటుతో అనారోగ్యానికి గురై ఉపాధి కోల్పోయాడు. చికిత్స ఖర్చులు, రోజువారీ అవసరాలు కుటుంబాన్ని ఆర్థికంగా కుదేలు చేస్తున్న వేళ, సమాచారం అందుకున్న బిఆర్ఎస్ నాయకులు తక్షణం స్పందించారు. స్థానిక బిఆర్ఎస్ నేతలు షైక్ ఫరీద్, వినీత్ కుమార్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. "ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం సామాజిక బాధ్యత" అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బాలకృష్ణ గుప్త, ఉమేష్ పాల్గొని కుటుంబానికి ధైర్యం చెప్పారు. స్థానికులు ఈ సహాయాన్ని అభినందిస్తూ, ఇలాంటి మానవీయ కార్యక్రమాలు మరింత మందికి ఆదర్శంగా నిలవాలని పేర్కొన్నారు.

# డిఫాల్ట్ రైస్ మిల్లులపై క్రిమినల్ కేసుల నమోదు

## - అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి



ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రభుత్వానికి సంబంధించిన ధాన్యం కస్టమ్ మిల్లింగ్ (సిఎంఆర్)లో ఒప్పంద నిబంధనలు ఉల్లంఘించి, ప్రభుత్వానికి చెల్లించాల్సిన బకాయిలను చెల్లించకుండా డిఫాల్ట్ చేసిన రైస్ మిల్లులపై క్రిమినల్ కేసులు నమోదు చేసినట్లు అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం రూరల్ మండలం మంగళగూడెం గ్రామంలోని శ్రీ సత్యనారాయణ సిల్కీ సార్టెక్స్ రైస్ మిల్ యాజమాన్యం 2021--22 ఖరీఫ్, 2022--23 ఖరీఫ్, రబీ, 2023--24 ఖరీఫ్ సీజన్లలో ప్రభుత్వానికి బియ్యం అంద జేయడంలో విఫలమై 9.49 కోట్ల రూపాయలు అసలు బకాయి కలిగి ఉండగా, పెనాల్టీలతో కలిపి 13.84 కోట్ల వరకు డిఫాల్ట్ చేసినట్లు తెలిపారు. ఈ మిల్లు మేనేజింగ్ భాగస్వామి కన్నేటి జ్యోతి, భాగస్వామి మామిడాల మానసపై ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఎఫ్.ఐ.ఆర్. నెం. 129/2026 నమోదు చేయబడిందని అన్నారు. అలాగే నేలకొండపల్లి మండలం రాయిగూడెం గ్రామంలోని వెంకటేశ్వర రైస్ మిల్ 2022--23 ఖరీఫ్, రబీ సీజన్లలో 7.59 కోట్ల అసలు బకాయి కలిగి ఉండగా, పెనాల్టీలతో కలిపి 10.88 కోట్ల వరకు డిఫాల్ట్ చేసినట్లు తెలిపారు. ఈ మిల్లు యజమాని మేకల రామారావుపై నేలకొండపల్లి పోలీస్ స్టేషన్‌లో ఎఫ్.ఐ.ఆర్. నెం. 47/2026 నమోదు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ ధాన్యం, నిధుల పరిరక్షణలో రాజీ పడబోమని, డిఫాల్ట్ చేసే మిల్లర్ల పై చట్టపరమైన కఠిన చర్యలు కొనసాగుతాయని అదనపు కలెక్టర్ హెచ్చరించారు. బకాయిల వసూలు చర్యలు వేగవంతం చేయడంతో పాటు సంబంధిత శాఖల ద్వారా తదుపరి విచారణ కొనసాగుతున్నదని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు.

# రేపు దిశ సమావేశం నిర్వహణ

## - ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఫిబ్రవరి 27న శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు కేంద్ర ప్రభుత్వ పథకాలపై జిల్లా అభివృద్ధి, సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 27న జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో దిశ కమిటీ చైర్మన్, పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి అధ్యక్షతన నిర్వహించు దిశ సమావేశానికి గౌరవ సభ్యులు అందరూ హాజరు కావాలని, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పూర్తి సమాచారంతో సకాలంలో హాజరు కావాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# పరీక్షల వేళ విద్యార్థులకు తోడ్పాటు అందించండి

## - తుపాకుల జనార్ధన్ పిలుపు



నేరేడ్ మెట్ , ఫిబ్రవరి 25:**(నేటి శుభోదయ):** పరీక్షల సీజన్ నేపథ్యంలో విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని 140వ డివిజన్ బిఆర్ఎస్ నాయకుడు తుపాకుల జనార్ధన్ విజ్ఞప్తి చేశారు. పరీక్షా కేంద్రాలకు వెళ్లే మార్గంలో విద్యార్థులు ఎవరైనా లిఫ్ట్ లేదా డ్రాప్ కోరితే స్థానికులు, వాహనదారులు సాధ్యమైనంత వరకు సహాయం చేయాలని ఆయన కోరారు. ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్షలకు అనుమతి నిరాకరించే పరిస్థితులు ఉన్నందున సమయపాలన అత్యంత కీలకమని పేర్కొన్నారు. పట్టణ ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలు, దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థుల ప్రయాణ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని సామాజిక బాధ్యతతో ముందుకు రావాలని సూచించారు. పరీక్షల సమయంలో విద్యార్థులపై మానసిక ఒత్తిడి ఎక్కువగా ఉంటుందని, వారికి ధైర్యం చెప్పడం, సమయానికి కేంద్రాలకు చేరుకునేలా చేయడం ప్రతి పౌరుడి కర్తవ్యమని అన్నారు. "మన చిన్న సహాయం ఒక విద్యార్థి భవిష్యత్తును మార్చగలదు. పరీక్షల కాలంలో సేవాభావంతో ముందుకు వచ్చి విద్యార్థులకు తోడ్పాటు అందిద్దాం" అని తుపాకుల జనార్ధన్ పిలుపునిచ్చారు. మల్కాజిగిరి డివిజన్ ప్రజలు విద్యార్థుల పట్ల సానుకూల దృక్పథంతో వ్యవహరించి ఆదర్శంగా నిలవాలని కోరారు .

# ఇంటర్ పరీక్షల నిర్వహణపై కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



మేడ్చల్--మల్కాజ్‌గిరి, ఫిబ్రవరి 25:**(నేటి శుభోదయ):** జిల్లాలో బుధవారం ప్రారంభమైన ఇంటర్మీడియెట్ వార్షిక పరీక్షల నిర్వహణను జిల్లా కలెక్టర్ మను చౌదరి ప్రత్యక్షంగా పరిశీలించారు. శామీర్‌పేట్ మండలంలోని తూంకుంటలో ఉన్న సాయితేజ జూనియర్ అండ్ డిగ్రీ కాలేజీతో పాటు ఉప్పర్‌పల్లిలోని ఎక్సెలెన్సియా జూనియర్ కాలేజీల్లో జరుగుతున్న పరీక్షా ప్రక్రియను ఆయన తనిఖీ చేశారు. పరీక్షలు పూర్తయ్యే వరకు సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించి సజావుగా నిర్వహణ జరిగేలా చూడాలని సూచించారు. పరీక్షలు జరుగుతున్న తరగతి గదులను సందర్శించి విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాస్తున్నారా అనే అంశాన్ని పరిశీలించారు. తాగునీరు, విద్యుత్, ఫ్యాన్లు, వైద్య సదుపాయాలు వంటి మౌలిక సౌకర్యాలపై జిల్లా ఇంటర్మీడియెట్ అధికారిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రంలో హాజరైన, గైర్హాజరైన విద్యార్థుల వివరాలను సేకరించారు. సీసీ కెమెరాలు సక్రమంగా పనిచేస్తున్నాయా అనే విషయాన్ని తనిఖీ చేసి, డిస్‌ప్లే గదిలో నుంచి ప్రతి పరీక్ష గదిని పరిశీలించారు. ప్రశ్నపత్రాల ఓపెనింగ్ సమయం, నిర్ణీత సమయానికంటే ఐదు నిమిషాల ఆలస్యంగా వచ్చిన విద్యార్థులకు అనుమతి ఇచ్చారా అనే అంశాలపై యాజమాన్యాన్ని ప్రశ్నించారు. ఈ పర్యటనలో జిల్లా ఇంటర్మీడియెట్ అధికారి కిషన్, శామీర్‌పేట్ తహాసీల్దారు సుచరిత తదితరులు పాల్గొన్నారు.



# 20 వేలలోపు వేతనం పొందే కాంట్రాక్ట్ ఉద్యోగులందర్ని ప్రభుత్వ పథకాలకు వర్తింపు చేయండి

## గత వైసిపి ప్రభుత్వం లో కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేస్తామని అన్యాయం చేసింది
## కూటమి ప్రభుత్వం లో కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేసే అవకాశం ఏమైనా ఉందా?
## కాంట్రాక్ట్ ఉద్యోగుల వేతనాలను ఏజెన్సీలు సక్రమంగా ఇవ్వడం లేదు
## అసెంబ్లీలో కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలపై గళం విప్పిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి




పుట్టపర్తి, నేటి శుభోదయ ::: ప్రభుత్వం ద్వారా రూ.20వేలు లోపు వేతనం పొందుతున్న కాంట్రాక్టు , ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరికీ ప్రభుత్వ రాయితీ పథకాలు వర్తించేలా ప్రభుత్వం ప్రత్యేక జీవో మంజూరు చేయాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రభుత్వం ద్వారా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. విజయవాడలోని అమరావతిలో జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో బుధవారం ప్రశ్నోత్తరాల సమయంలో కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేకంగా ప్రస్తావించారు. కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ద్వారా ప్రభుత్వ రంగాల్లో నియామకం పొంది రూ.10 వేలు లోపు వేతనం తీసుకుంటున్న కాంట్రాక్టు ఉద్యోగులకు ప్రభుత్వ రైతు పథకాలు ఏవి వర్తించడం లేదని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. అలాకాకుండా 20వేల లోపు వేతనం తీసుకుంటున్న కాంట్రాక్టు ఉద్యోగులు ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ప్రభుత్వ పథకాలలో ప్రత్యేక రాయితీ పొందే వెసులుబాటు ప్రభుత్వం కల్పించాలని కోరారు. అదేవిధంగా గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో ఉన్న కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేస్తామని హామీ ఇచ్చి 50,000 కాంట్రాక్ట్ ఉద్యోగులకు కాను కేవలం 3300 మందికి మాత్రమే కుదించిందన్నారు. చివరకు వారిని కూడా క్రమబద్ధీకరణ చేయకుండా వైసిపి ప్రభుత్వం వారికి తీవ్ర అన్యాయం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వంలో నైనా అర్హులైన కాంట్రాక్ట్ ఉద్యోగులందరినీ క్రమపద్ధీకరణ చేసే అవకాశం ఏమైనా ఉందా అని ఎమ్మెల్యే పల్లె సింధూర ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా కాంట్రాక్ట్ , ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రభుత్వం ద్వారా ప్రవేట్ ఏజెన్సీలకు చెల్లిస్తున్న ప్రభుత్వ వేతనాలు కూడా ఈ ఉద్యోగులకు సక్రమంగా చెల్లించడం లేదని వీటిపై ప్రభుత్వం దృష్టి సాధించి వారికి న్యాయబద్ధమైన వేతనాలు సక్రమంగా అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రభుత్వం ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను ప్రత్యేకంగా కోరారు.

# రైతుబంధు ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం

## తిరుమలకుంటలో బిఆర్ఎస్ పార్టీ నిరసన



అశ్వరావుపేట, నేటి శుభోదయ ::: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వరావుపేట మండలంలోని రైతులకు అందాల్సిన రైతుబంధు నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ తిరుమల కుంట గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జుజ్జురి వెంకన్నబాబు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చి, ఇప్పుడు రైతులను నట్టేట ముంచిందని మండిపడ్డారు.గత బీఆ ర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ రైతు బంధు పథకం ద్వారా ప్రతి ఎకరానికి ఏడాదికి 10 వేల రూపాయలను ఎన్నడూ ఆలస్యం చేయకుండా అం దించేవారని గుర్తు చేశారు. ఎన్నిక ల సమయంలో ఎకరానికి 15 వేల రూపాయలు ఇస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి, అధికారంలోకి వచ్చాక ఆ మాట తప్పారని విమర్శించారు. ఇప్పటివరకు నాలుగు దఫాలుగా నిధులు అందాల్సి ఉండగా, కేవ లం ఒక్క దఫా మాత్రమే ఇచ్చి మిగిలిన మూడు దఫాలను ఎగ్గొట్టడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. సాగు పెట్టుబడి కోసం రైతులు ఎదురుచూస్తున్న తరుణంలో ఇలా కాలయాపన చేయడంవల్ల అన్నదా తలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కల్యాణలక్ష్మి,తులం బంగారం వంటి పథకాల్లోనూ ప్రజలను మోసం చేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. బిఆర్ఎస్ నాయకు లు కొనకళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మళ్లీ వడ్డీ వ్యాపారుల కబంధ హస్తాల్లోకి నెట్టిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో కేసీఆర్ ఎలాంటి హామీ ఇవ్వకుండానే 2018లో రైతుబంధు పథకాన్ని తెచ్చి,కోటి 44 లక్షల మంది రైతులకు వెన్నుదన్నుగా నిలిచారని తెలిపారు. మున్సిపల్ ఎన్నికలు ఉన్నా, ఆర్థిక ఇబ్బందులున్నా జూన్ మొదటివారం, సంక్రాంతి లోపు నిధులు ఖచ్చితంగా జమయ్యేవని గుర్తు చేశారు. కానీ ప్రస్తుత ప్రభుత్వం గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీ ఎన్నికల పేరుతో కాలయాపన చేస్తూ, కేబినెట్ సమా వేశాల్లో కూడా రైతు భరోసాపై చర్చిం చకపోవడం శోచనీయమన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు ఇవ్వాల్సిన 15 వేల రూపాయల సాగు సాయాన్ని విడుదల చేయాలని, లేనిపక్షంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో జుజ్జురి సత్యనారాయణ, జుజ్జురి కొమరయ్య, పానుగంటి లక్ష్మణరావు, సున్నం రామ లక్ష్మయ్య, నారం నాగలక్ష్మి, భూబత్తుల చెన్నారావు, పానుగంటి వీరభద్రం, కోర్స చెన్నారావు, మడకం ముత్యాలరావు, వెంకన్నబాబు, కోర్సా వినోద్, సమాధానం, జనార్ధన్, పానుగంటి చెన్నకేశవులు, చిందిరాల శ్రీకాంత్, పానుగంటి వేణు తదితరులు పాల్గొన్నారు.

# దట్టమైన అడవిలో ఏకాకి పోరాటం

## ఒకే ఒక కుటుంబం 15 ఏళ్ల వనవాసం స్పందించిన దాతలు, ఐదు కిలోమీటర్లు నడిచి నిత్యావసరాల పంపిణీ



అశ్వరావుపేట, నేటి శుభోదయ ::: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం పరిధిలోని అశ్వరావుపేట చుట్టూ క్రూరమృగాలు దట్టమైన అడవి జనసంచారా నికి 10 కిలోమీటర్ల దూరం అయినా సరే ఆ అడవినే నమ్ముకుని గత 15 ఏళ్లుగా ఒకే ఒక కుటుంబం జీవనం సాగిస్తోంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట మండలం, కావడి గుండ్ల గ్రామ పంచాయతీ పరిధిలోని పాతగోగులపూడి గ్రామంలో నివసిస్తున్న ఆ కుటుంబం దీన స్థితిపై మీడియా కథనాలతో ఎట్టకేలకు మానవత్వం స్పందించింది. పరిపాలన సౌలభ్యం కోసం అందరూ ఊళ్లు విడిచి వెళ్లినా గురుగుంట్ల రెడ్డయ్య, భార్య లక్ష్మి, కుమారుడు గంగిరెడ్డి మాత్రం తమకు ఈ అడవే లోకమని అక్కడే ఉండిపోయారు. చావైనా బ్రతుకైనా ఇక్కడే అని వారు భీష్మించుకోవడంతో, కనీసం వారికి కనీస అవసరాలైనా తీర్చాలనే సంకల్పంతో ములకలపల్లి, అశ్వారా వుపేట రిపోర్టర్లు నడుం బిగించారు. వారు చేసిన ప్రయత్నం ఫలించి పాల్వంచకు చెందిన కేటీపీఎస్ ఉద్యోగి రామావత్ అనిష్ రూపంలో ఒక దాత ముందుకు వచ్చారు. ?ర మావత్ అనిష్ సుమారు 15 వేల రూపాయల విలువైన నిత్యావసర సరుకులు బియ్యం, కూరగాయలు, సోలార్ లైట్లు పండ్లు, తిను బండారాలను అందజేశారు. వీటిని తీసుకుని మీడియా సోదరులు పోతుగంటి క్రాంతి, ఉదయరాఘవేంద్ర, కావడిగుండ్ల సర్పంచి బాడిష లక్ష్మణరావు, వాసం బుచ్చిరాజు, గురుగుంట్ల బాబురెడ్డి, గోగులపూడి వాసులు తదితరులు గుబ్బల మంగమ్మ ఆలయం నుండి సుమారు 5 కిలోమీటర్లు కాలినడకన ఆ వస్తువులను మోసుకుంటూ దట్ట మైన అడవి గుండా ప్రయాణించి పాత గోగులపూడి చేరుకున్నారు. రెడ్డయ్య కుటుంబానికి ఆ వస్తువులను అందజేసి వారికి మేమున్నా మనే భరోసా ఇచ్చారు. వారికి శాశ్వత నివాసం కల్పించడమేమా లక్ష్యం గా జన జీవనంలోకి రాలేని ఆ కుటుంబానికి అడవిలోనే అన్ని సౌకర్యాలు కల్పించేలా దాతలతో చర్చిస్తున్నామని తెలిపారు.

### కలెక్టర్ ఐటీ డీఏ స్పందించాలి

ఒక కుటుంబం ఇంతటి గడ్డు పరిస్థితుల్లో ఉన్నా ప్రభుత్వం పట్టించుకోకపో వడంపై స్థానికులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీఓ స్పందించి ఆ కుటుంబానికి తక్షణ సహాయం అందించి, వారి అభివృద్ధికి తోడ్పడాలని కోరుతున్నారు.

### దాతలకు విజ్ఞప్తి

ఈ ఏకాకి కుటుంబానికి సాయం చేయాలనుకునే వారు కావడిగుండ్ల గ్రామ పంచాయతీ ప్రజా ప్రతినిధులను గోగులపుడి వాసులను సంప్రదించి తమ వంతు సహ కారాన్ని అందించవచ్చని, రాబోయే రోజుల్లో వారికి శాశ్వత నివాస గృహాన్ని నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు,దాతలుఎవరైనా ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందించాలని వారు కోరారు. ?ఈ కార్యక్రమంలో రాము, మంగిరెడ్డి, బాబురెడ్డి, గోగులపూడి యువత పాల్గొని తమ సేవాగుణా న్ని చాటుకున్నారు.

# ఖమ్మంపాడులో "ఛాతి వైద్య శిభిరం

## ఆరోగ్యశాఖ ద్వారా ఉచిత డిజిటల్ ఎక్స్ రే తీయబడును

## పీహెచ్ సీ వైద్య లు డాక్టర్ పృథ్వి, సి హెచ్ ఓ వెంకటేశ్వర్లు




మధిర, నేటి శుభోదయ::: మధిర మండలం ఖమ్మంపాడు గ్రామ పంచాయతీ కార్యాలయం సర్పంచ్ బట్టా అంజనబాబు ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అదికారి డాక్టర్ డి రామారావు ఆదేశాల మేరకు జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ వరికూటి సుబ్బారావు, డిప్యూటీ డీ ఎమ్ హెచ్ ఓ డాక్టర్ వేణు మాధవరావుల ఆధ్వర్యంలో గురువారం ఉదయం 9 గంటలకు ఉచిత ఛాతి ఎక్స్ రే (డిజిటల్ ఎక్స్ రే వెంటనే లంగ్స్ పని తీరు రిజల్ట్ )మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయటం జరుగుతుందని డాక్టర్ పృథ్వి రాజ్ నాయక్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వి వెంకటేశ్వర్లు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ పృథ్వి మాట్లాడు తూ ఎవరి కైనా దగ్గు, ఆయాసం, రొప్పు, అస్తమా(ఉబ్బసం)ఉండి గతం లో కరోనా వల్ల దీర్ఘకాలిక దగ్గు సమస్యలు ఉన్నవారు ఛాతి నొప్పి, జ్వరం ఆకలి మంద గించటం పలు సమస్యలు ఉన్నవారు తమ ఆధార్ కార్డు ఫోన్ నెంబర్ తీసుకొని ఈ క్యాంపుకు హాజరై, విలువైన ఈ ఉచిత డిజిటల్ ఎక్స్ రే క్యాంప్ కు హాజరై ఉచిత వైద్యం పొందవచ్చు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం గ్రామంలో ఐకేపీ, అంగన్వాడీ జిపి సిబ్బంది ఆరోగ్య సిబ్బంది పాల్గొని ఎక్కువ మంది ప్రజలు క్యాంపుకు హాజరయ్యే విధంగా చూడాలి అని వారు అన్నారు.

# అంతర్జాతీయ వేదికపై మరో మారు అడుగుపెట్టనున్న

## - ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



నంద్యాల, నేటి శుభోదయ ::: భారతదేశం -- జర్మనీ దేశం పార్లమెంటరీ ఫ్రెండ్షిప్ గ్రూప్ సభ్యురాలిగా నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి నియమితులయ్యారు. దీంతో అంతర్జాతీయ వేదికపై ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మరో మారు అడుగుపెట్టనున్నారు. ఈ సందర్భంగా బుధవారం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ అంతర్జాతీయ వేదికపై దేశ సేవ చేసే ఈ గొప్ప అవకాశం నాకు రావడం చాలా ఆనందంగా, గర్వంగా ఉందని. భారతదేశం -- జర్మనీ దేశాల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేయడంలో, రెండు దేశాల ప్రజల ప్రయోజనాల కోసం సార్థకమైన పార్లమెంటరీ సహకారం అందించడంలో నేను పూర్తి స్థాయిలో కృషి చేస్తానని ఆమె చెప్పారు. భారతదేశం పక్షాన జర్మనీ దేశం టూర్ కు తనను ఎంపిక చేసిన భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, భారత పార్లమెంట్ లోక్ సభ స్పీకర్ ఓం ప్రకాష్ బిర్లా, ప్రోత్సహించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నట్లు నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చెప్పారు.

# సమాజ సేవకు అద్భుతమైన అవకాశం జర్నలిజం

## సీనియర్ జర్నలిస్ట్ సూర్య నారాయణ



ఖమ్మం, ఇల్లందు, నేటి శుభోదయ ::: సమాజంలో అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్న పాత్రికేయ వృత్తి ఒక ఉద్యోగం కాదని, అది ఉన్నతాశయంతో కూడిన ఒక లక్ష్యమని, సమాజసేవకు అద్భుతమైన అవకాశం అని సీనియర్ జర్నలిస్ట్ ఎస్ వి. సూర్యనారాయణ పేర్కొన్నారు. 1983 లో ఇల్లందు లో అడుగు పెట్టి వివిధ పత్రికలలో జర్నలిస్ట్ గా పనిచేసిన సూర్యనారాయణ 42 వసంతాలు పూర్తిచేసుకున్న సందర్భంగా బుధవారం స్థానిక విజ్ఞాన్ విద్యాసంస్థలో ప్రిన్సిపాల్ సంతోష్ కుమార్ తివారీ 'ఓపెన్ హార్ట్ విత్ వెల్ విషర్స్ ' ( శ్రేయోభిలాషులతో హృదయపూర్వక సంభాషణ ) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యనారాయణ మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషిచేయటానికి, సమాజానికి సేవలందించుటకు ఎంతో బాధ్యతాయుతమైన పాత్రికేయ వృత్తి గొప్ప అవకాశాన్నిస్తుందని అన్నారు. నాలుగు దశాబ్దాల క్రితమే ఇల్లందులో 'ఆంధ్రప్రభ', ' ఇండియన్ ఎక్స్ ప్రెస్ ' పత్రికలలో మొట్ట మొదటి రిపోర్టర్ గా పనిచేసే అవకాశం తనకు లభించిందని హర్షం వ్యక్తం చేశారు. సాంకేతిక పరిజ్ఞానం, సమాచార వ్యవస్థ అభివృద్ధి చెందని ఆ రోజులలో జర్నలిస్టులు ఎంత దూరమైనా నడిచి వెళ్లి, ఎంతో అంకితభావంతో కష్టపడి వార్తలను సేకరించవలసి వచ్చేది. ఎవరూ వ్రాతపూర్వకంగా పత్రికా ప్రకటనలు ఇచ్చేవారు కాదని అప్పటి పరిస్థితులను వివరించారు. పత్రికల పట్ల ప్రజలకు ఎంతో విశ్వసనీయత , జర్నలిస్టుల పట్ల గౌరవభావం ఉండేదని తెలిపారు. ఈ ప్రాంతంలో పత్రికా స్వేచ్ఛ ఉండేదని , విధినిర్వహణ లో జర్నలిస్టులకు ఎటువంటి ఇబ్బందులు ఉండేవి కావని, జర్నలిస్టులు ఎంతో ఉత్సాహంగా పనిచేసేవారని ఆయన తెలుపుతూ అప్పట్లో ఇక్కడ 'ఆంధ్రప్రభ' , 'ఇండియన్ ఎక్స్ప్రెస్' లను ప్రజలు విశేషంగా ఆదరించే వారిని, ప్రభుత్వ అధికారులు, కళాశాల లెక్చరర్లు, విద్యావంతులు ఈ పత్రిక ను బాగా చదివే వారిని ఆయన గుర్తు చేశారు. జీవితంలో ఒక ఉత్తమ జర్నలిస్టుగా రాణించాలనే తన ఆశయం దైవానుగ్రహం వల్ల ఇల్లందులో నెరవేరిందని, తన పాత్రికేయ ప్రస్థానం లో ఇల్లందు ఒక మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. వృత్తిలో ఎంతోమంది ప్రతిభావంతులైన జర్నలిస్టులతో కలిసి పనిచేసే సదవకాశం తనకు లభించిందని, ఆంధ్రప్రభ , ఇండియన్ ఎక్స్ప్రెస్ లోనే తన పాత్రికేయ వృత్తి ప్రారంభమైనదని , ఈ రెండు దినపత్రికలు తనను ఒక మంచి జర్నలిస్ట్ గా తీర్చిదిద్దాయని అన్నారు. సమకాలీన సామాజిక పరిస్థితుల పట్ల చక్కటి అవగాహన, భాషాపరిజ్ఞానం, వృత్తి పట్ల అంకితభావంగలవారు అప్పట్లో జర్నలిస్టుగా ఎంపిక అయ్యే వారని ఆయన పేర్కొన్నారు. విశేష ప్రతిభాపాటవాలతో పత్రికా రంగానికి బంగారు బాటలు వేసిన జర్నలిస్టులను తలుచుకుంటే ఎంతో ధైర్యం, స్ఫూర్తి కలుగుతుందని అన్నారు. సమాజంలో జర్నలిస్టుగా తాను నిజమైన ఆత్మసంతృప్తిని పొందానని పేర్కొన్నారు.వృత్తినే దైవంగా భావించి సంవత్సరాల తరబడి పత్రికా రంగంలో విశేష సేవలందించిన జర్నలిస్టులను గుర్తించవలసిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొంటూ జర్నలిజం ఒక మహాసముద్రమని, ఈ రంగంలో ఎంత నేర్చుకున్నా ఇంకా నేర్చుకోవాల్సింది ఉంటూనే ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. రానున్న కాలంలో మీడియా రంగం ఉజ్వలమైన భవిష్యత్తును కలిగి ఉండాలని, జర్నలిస్టులకు ఎంతో మేలు కలగాలని సూర్యనారాయణ ఆకాంక్షించారు. చివరగా విజ్ఞాన్ విద్యాసంస్థ ప్రిన్సిపాల్ సంతోష్ కుమార్ తివారి మాట్లాడుతూ 1983 లో ఇల్లందు లో ఒకరిద్దరు మాత్రమే పాత్రికేయులు వుండేవారని, అలాంటి సందర్భం లో ఆంధ్రా ప్రాంతం నుండి ఇక్కడికి వచ్చి పాత్రికేయ రంగంలో విశేష సేవలుఅందించిన సూర్యనారాయణ 42 సం. గా జర్నలిస్ట్ గా కొనసాగటం సామాన్యమైన విషయం కాదని పేర్కొంటూ ఆయనలోని నిజాయితీ, ఖచ్చితత్వం, నిష్పాక్షికత, పరిశోధనాసక్తి, ఆంగ్ల భాష పై పట్టు, సామాజిక బాధ్యత, వృత్తి పట్ల గౌరవం, సౌమ్యవ్యక్తిత్వం బహుధా ప్రశంసనీయమని పేర్కొన్నారు.

## గ్రామ అభివృద్ధి నా లక్ష్యం సర్పంచ్ పుష్పమ్మ అంజన్ రెడ్డి

### గ్రామంలోని సమస్యల పరిష్కారానికి తీర్మానం

### సర్పంచ్ బుజ్జూరి పుష్పమ్మ అంజన్ రెడ్డి



నేటిశుభోదయ: తలకొండపల్లి: రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రాన్ని అభివృద్ధి చేయడమే నా లక్ష్యం అంటున్న సర్పంచ్ బుజ్జూరి పుష్పమ్మ అంజన్ రెడ్డి అధ్యక్షతన గ్రామపంచాయతీ భవనంలో నూతన పాలకవర్గం మొదటి గ్రామసభ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి గ్రామంలోని పలు సమస్యలపై యువకులు వివిధ సమస్యలు పాలకవర్గం దృష్టికి తీసుకురావడం జరిగింది.పారిశుధ్యం,వీధిలైట్లప్రధానంగా మిషన్ భగీరథ త్రాగు నీరు గ్రామంలో అక్కడక్కడ రావడం లేదని,అలాగే గ్రామంలో పాఠశాల ఆవరణలో



గుర్తుతెలియని యువకులు మద్యం సేవించి మద్యం బాటిల్స్ పగలగొట్టడం జరుగుతుంది. అందువలన విద్యార్థులకు ప్రమాదం జరిగే అవకాశం ఉంది కాబట్టి గ్రామ యువకులు వ్యసనాలకు దూరంగా ఉండి మన గ్రామం పాఠశాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పథకాలు అరులైన వారందరికీ అందే విధంగా చూడాలని గ్రామ సభలో తెలిపిన కార్యదర్శి అలివేలు,సర్పంచ్ పుష్పమ్మ అంజన్ రెడ్డి మాట్లాడుతూ సమస్యలపై స్పందిస్తూ గ్రామపంచాయతీ దృష్టికి వచ్చిన సమస్యలన్నిటికీ త్వరలోనే పరిష్కారం చేసి గ్రామ అభివృద్ధి చేయడం జరుగుతుందని, ప్రతి వార్డులో పాలకవర్గం సభ్యులందరూ పర్యవేక్షించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని,గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సలహాలు సూచనలు తెలియజేస్తూ గ్రామ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి అలివేలు,ఉప సర్పంచ్ సోప్పరి చంద్రశేఖర్,వార్డు సభ్యులు గొర్రె మల్లేష్, మస్క శేఖర్, బైరపాక ఇందిరమ్మ, మొగిలి శెట్టి మహేష్, ఆయిల్ పావని,జర్పుల శ్రీను,కరోబార్ రవి,ఆశా వర్కర్, జయమ్మ,రజిత, మహిళా సంఘం సభ్యులు, మాధవి, శ్రీవాణి,గ్రామ పెద్దలు రాములు, మల్లేష్, వెంకటయ్య, నిరంజన్,అంజయ్య, శ్రీకాంత్, అంజనేయులు, పవన్, శివరాజ్,వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు,గ్రామ పారిశుద్ధ్యకార్మికులు,వివిధపార్టీల నాయకులు,గ్రామ పెద్దలు,మహిళలు,యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## వెల్జాల్ అంగన్వాడీ లో చిన్నారులకు అక్షరాభ్యాసం, సర్పంచ్

### సర్పంచ్ వానరాసి రాములమ్మ

### వెల్జాల్ సెక్టార్ ఐసిడిఎస్ సూపర్వైజర్ తిరుమల



నేటిశుభోదయ: తలకొండపల్లి: రంగారెడ్డి జిల్లా ఆమనగల్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ లోని తలకొండపల్లి మండలం వెల్జాల్ అంగన్వాడి కేంద్రంలో సూపర్వైజర్ తిరుమల ఆధ్వర్యంలో చిన్నారులకు అక్షరభ్యాసం,అన్న ప్రసన్న కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ వానరాశి రాములమ్మ, కొడుకు కొనరాశి వెంకటేష్ హాజరయ్యారు.సర్పంచ్ మాట్లాడుతూ గర్భిణీలు,బాలింతలు, ఐదు సంవత్సరాలు లోపు చిన్నారులు అంగన్వాడీ కేంద్రాలలో ఇచ్చే పౌష్టికాహారం,ఇతర కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు.మరియు 3,నుండి 6 సంవత్సరాల లోపు ఉన్న చిన్నారులకు ఆధార్ కార్డు తీయించుకోవాలని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో,సుప్రవైజర్ తిరుమల,గ్రామ సర్పంచ్ వి రాములమ్మ, ఉప సర్పంచ్ శివ విజయలక్ష్మి,వార్డు సభ్యులు ఎండి సుభాన్, బి ఆర్ ఎస్ యువ నాయకులు వారణాసి వెంకటేష్,ఏఎన్ఎం సువర్ణ,అంగన్వాడీ టీచర్,నస్రీన్ బేగం, ఆయా లక్ష్మమ్మ, ఆశా వర్కర్ సరస్వతి,కవిత మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీకీ కార్యకర్తలే బలం

### మండల కోఆర్డినేటర్ శివకృష్ణ




ఏన్కూరు, నేటి శుభోదయ,(ఎమ్మెస్ గోపాలరావు)::: జనసేన పార్టీ చేపట్టబోయే ఐదో విడత క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నియోజకవర్గ జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులందరూ విజయవంతం చేయాలని ఆ పార్టీ వైరా నియోజకవర్గ నాయకులు, ఏన్కూరు మండల కోఆర్డినేటర్ బొగ్గారపు శివకృష్ణ కోరారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ.... పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నట్లు తెలిపారు. అదేవిధంగా గతంలో జనసేన సభ్యత్వం తీసుకున్నవారు రెన్యువల్ చేయించుకోవాలని, కొత్తగా సభ్యత్వం తీసుకోవాలనుకునేవారికి ఇదోక మంచి అవకాశమన్నారు. ఈ సభ్యత్వం వలన కలిగే ప్రయోజనాలు పార్టీ సభ్యునిగా గుర్తింపు గౌరవం, పార్టీ కార్యక్రమాల్లో ప్రాధాన్యత, పార్టీ కమిటీల్లో బాధ్యతలు అప్పగించేందుకు సభ్యత్వం తప్పనిసరి, సభ్యత్వం ఉన్న వారికి మాత్రమే నాయకత్వ బాధ్యతలు, నాయకత్వ ట్రైనింగ్, నాయకులుగా ఎదిగే అవకాశాలు, 5 లక్షల ప్రమాద బీమా ద్వారా మీ కుటుంబానికి భరోసా. ఇటీవల ప్రమాదవశాత్తు మరణించిన తూతక్క లింగన్నపేట గ్రామానికి చెందిన కార్యకర్త పసుపులేటి కృష్ణ కుటుంబానికి ప్రమాద భీమా కింద 5 లక్షల రూపాయలు అందజేసినట్లు గుర్తుచేశారు. కార్యకర్తల చేయూతనిచ్చే ఏకైక పార్టీ జనసేన అన్నారు. కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందన్నారు.

## క్యాలెండర్ ని ఆవిష్కరించిన

### రాష్ట్ర మత్స్యకారుల సంఘం అధ్యక్షులు మెట్టు సాయికుమార్





( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఫిబ్రవరి 25:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో మాట్లాడుతూ.. రాష్ట్ర మత్స్యకారుల సెక్రటరీ పాశం నరసింహారావు మాట్లాడుతూ... మత్స్యకార సంఘం రాష్ట్ర అధ్యక్షులు మెట్టు సాయికుమార్ ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగిందని అన్నారు. మత్స్యకారుల పట్ల ఎలాంటి సమస్యలు ఉన్న అధికారుల దృష్టికి తీసుకెళ్లి తక్షణమే పరిష్కరించే విధంగా చేస్తున్నందుకు మత్స్యకారుల సంఘం రాష్ట్ర సెక్రటరీ పాశం నరసింహారావుని అభినందించారు అనంతరం రాష్ట్ర అధ్యక్షులు మెట్టు సాయికుమార్ మాట్లాడుతూ.. అదేవిధంగా జిల్లాల వారీగా ప్రతి సమస్యను అధికారుల దృష్టికి తేవాలని ప్రజల సమస్యలు పరిష్కరించాలని తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో రాజు యాదవ్, కుంతం కుమార్, మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

## కామంచికల్ లో సర్పంచ్ బొప్పి ఆధ్వర్యంలో శ్రమదానం



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం రూరల్ మండలం లోని కామంచికల్ గ్రామంలో గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో బుధవారం శ్రమదానం నిర్వహించారు. కామంచికల్ గ్రామ పంచాయతీ పరిధిలో హెల్త్ సబ్ సెంటర్ దగ్గర సైడ్ కాలవలో పూడికతీత పనుల్లో భాగంగా చెత్తాచెదారం తొలగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొప్పి ప్రభాకర్, ఉప



సర్పంచ్ లింగన్న, బోయిన సావిత్రి, వార్డ్ మెంబర్లు ఉండేటి చిరంజీవి, ప్రతాపనేని రవి, బోయినపల్లి రాంబాబు, అమరబోయిన నీలమ్మ, పంచాయతీ సెక్రెటరీ రమణి, గ్రామ శాఖ అధ్యక్షులు జంగాల ఎర్ర ఉపేందర్, గ్రామ పెద్దలు లింగనబోయిన బాబు, గుండ్ర వెంకన్న పాల్గొనడం జరిగింది.

## తలకొండపల్లి అభివృద్ధికి నాది గ్యారంటీ!

## సర్పంచ్ కటికల శేఖర్ యాదవ్

### నూతన మహిళా సమైక్య భవనాలు, అంగన్వాడీ భవనాల ఏర్పాటుకు భూమి పూజ



నేటిశుభోదయ: తలకొండపల్లి:: తలకొండపల్లి మండల కేంద్రంలో నూతన మహిళా సమైక్య భవనాలు, అంగన్వాడీ భవనాల ఏర్పాటుకు భూమి పూజ చేసిన తలకొండపల్లి పాలకవర్గం సభ్యులు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తలకొండపల్లి సర్పంచ్ కటికల శేఖర్ యాదవ్, ఉప సర్పంచ్ నుకం కోటేశ్వర్ హాజరై నూతన మహిళా సమైక్య భవనాలు,అంగన్వాడీ భవనాల ఏర్పాటుకు భూమి పూజ చేయడం జరిగింది. సర్పంచ్ శేఖర్ యాదవ్ మాట్లాడుతూ గ్రామంలో మహిళా సంఘం భవనాలు, అంగన్వాడి కేంద్రం భవనాలు కొరత ఉండడంతో పాలకవర్గం దృష్టికి తీసుకురావడం జరిగింది.వెంటనే పాలకవర్గం సభ్యులతో చర్చించి మహిళలు ఇబ్బంది పడొద్దు అనే ఉద్దేశంతో, మరియు అంగన్వాడి చిన్నారులు భవనం లేక ఇబ్బంది పడొద్దు అనే ఉద్దేశంతో బుధవారం స్థలాన్ని కేటాయించి ఆ రెండు భవనాలకు భూమి పూజ చేయడం జరిగిందని, తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి సత్యం, వార్డు సభ్యులు తుమ్మ నరసింహ,ఇటమోని వెంకటేష్,పోతుగంటి కుమార్,నాయిని లక్ష్మీకాంత్,జంగయ్య తుమ్మనరసింహ, తిరుమణి రవి,పొతుగంటి రవి, దీప్లా నాయక్, మీసాల నరసింహ,మహిళ సంఘశీ సభ్యులు మరియు గ్రామ పెద్దలు అందరూ పాల్గొనడం జరిగింది.


## పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగని కలిసిన నడికుడ అర్జున్ మాదిగ



**( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఫిబ్రవరి 25:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన రంగారెడ్డి జిల్లా ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి నడికుడ అర్జున్ మాదిగ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ని మర్యాదపూర్వకంగా కలిసినట్టుగా అర్జున్ మాదిగ తెలియజేశారు**

## పేదల గృహస్వప్నం నెరవేర్చడమే కాంగ్రెస్ లక్ష్యం

### మాజీ ఎమ్మెల్యే మలిపేద్ది సుధీర్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్



శామీర్ పేట, ఫిబ్రవరి 25:**(నేటి శుభోదయ):** ఆర్థికంగా బలహీన వర్గాలకు స్థిరమైన గృహవసతి కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం పేదల జీవితాల్లో భద్రత, స్థిరత్వం తీసుకువస్తోందని రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు నక్క ప్రభాకర్ గౌడ్ అన్నారు. బుధవారం అలియాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని లాల్గాడి మలక్పేటలో 6వ వార్డుకు చెందిన లబ్ధిదారులు మ్యాకల మాధవి--మహేష్ నిర్మించిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో వారు మాట్లాడారు. సుమారు రూ.5 లక్షల వ్యయంతో నిర్మించిన గృహాన్ని నేతలు ప్రారంభించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సంక్షేమ కార్యక్రమాలు వేగంగా అమలవుతున్నాయని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి దశలవారీగా ఇళ్లు మంజూరు చేయడమే లక్ష్యమని స్పష్టం చేశారు. నక్క ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ, ప్రభుత్వ సహాయాన్ని సద్వినియోగం చేసుకుని కుటుంబాభివృద్ధికి కృషి చేయాలని లబ్ధిదారులకు సూచించారు. గృహప్రవేశం అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి అతిథులను సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా ఆర్టీఏ సభ్యుడు భీమిడి జైపాల్ రెడ్డి, అలియాబాద్ మున్సిపల్ చైర్పర్సన్ కంతం శిరీష కృష్ణ రెడ్డి, ఏ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జిడిపల్లి వేణుగోపాల్ రెడ్డి, అలియాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుంకి రమేష్ పాల్గొన్నారు. మున్సిపల్ కౌన్సిలర్లు తలారి మౌనిక బాబు, ముద్దం సుధాకర్ రెడ్డి, సామల జశ్వంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తుంకి భిక్షపతి, మాజీ సర్పంచ్ ఎల్లం మల్లేష్, మాజీ ఎంపీటీసీ సరసం అశోక్ రెడ్డి, నియోజకవర్గ




యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు తంటం రాము, అలియాబాద్ మున్సిపల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు హాజరయ్యారు. కాంగ్రెస్ తరపున పోటీ చేసిన కౌన్సిలర్ అభ్యర్థులు చట్లపల్లి నర్సింగరావు, సతీష్, చిలుగురి జ్యోతి మల్లేష్, అర్జున్, భూమిరెడ్డి నవీన్ రెడ్డి, తంటం యాదగిరి, కోడూరి దినేశ్, బోయిని సాయి కుమార్, మహమ్మద్ ఇనాయత్, రాజబోయిన శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కోదండ రామాలయ పునర్నిర్మాణం

### వైభవంగా ఆలయ శంకుస్థాపన.



ఏన్కూర్, నేటి శుభోదయ,(ఎమ్మెస్ గోపాలరావు)::: ఏన్కూర్ మండల కేంద్రంలోని శ్రీ కోదండ రామాలయ పునర్నిర్మాణ పనులకు బుధవారం శంకుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా కోదండ రామాలయ



పునర్నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో ఉదయం ఆలయ నిర్మాణ ప్రాంగణంలో మామిడి తోరణాలతో అలంకరించారు. అనంతరం అర్చకులు దంపతులతో గణపతి పూజ నిర్వహించారు. వేద పండితులు మంత్రోచ్ఛరణ, సన్నాయి మేళ తాళాల మధ్య అంగరంగ వైభవంగా శంకుస్థాపన నిర్వహించి భూమి పూజ చేశారు. అదేవిధంగా హోమం నిర్వహించారు. ఆలయ శంకుస్థాపనకు గ్రామంలోని పెద్ద ఎత్తున భక్తులు హాజరయ్యారు. హాజరైన భక్తులకు ఆలయ కమిటీ వారు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మేడ ధర్మారావు, కొవ్వూరి నాగేశ్వరరావు, పొన్నం హరికృష్ణ, చీటి ముత్తయ్య, ఆది వెంకటేశ్వర్లు, మోర బోయిన కృష్ణ, నల్లమోతు రమేష్ , మాదినేని అశోక్, వేముల రమేష్, మాదినేని లెనిన్, ముదిగొండ నరసింహారావు, గాజుల నరసింహారావు, ముదిగొండ పుల్లయ్య, మాదినేని సాయి, పిన్ని వెంకట నరసయ్య, గోరంట్ల శ్రీను, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అగ్రవర్ణాలకు కొమ్ముకాస్తున్న ప్రభుత్వ అధికారులు



**-శ్రీనివాస్ యాదవ్**

**2నెలల చిన్నారి మృతి, నిందితుల పై హత్య నేరం కేసు పెట్టి కఠినంగా శిక్షించాలి**

**కుమ్మెర జాతరలో రజకుల పై దాడిని ఖండించిన మాజీ ఎంపీపీ,సీఎల్, శ్రీనివాస్ యాదవ్**

**అగ్రవర్ణాల నాయకులు జరిపిన కిరాతక దాడిని నిరసిస్తూ,నిందితులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్**

నేటిశుభోదయ:తలకొండపల్లి: నాగర్ కర్నూలు జిల్లా కుమ్మెర గ్రామంలో రజక సామాజిక వర్గానికి చెందిన వారిపై అగ్రవర్ణాల వారు జరిపిన కిరాతక దాడిని నిరసిస్తూ,నిందితులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేసిన తలకొండపల్లి మండల మాజీ ఎం పి పి సి ఎల్ శ్రీనివాస్ యాదవ్ ప్రభుత్వంపై, స్థానిక యంత్రాంగంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.కేవలం ఆలయంలోకి టికెట్ లేకుండా ప్రవేశించారనే సాకుతో గణేష్,చంద్రకళ,మౌనిక అనే రజక కులస్తులపై అగ్రవర్ణాల వారు విచక్షణారహితంగా దాడి చేశారు. ఈ దాడిలో రెండు నెలల పసిబిడ్డను కాలుతో తన్ని చంపివేయడం మానవత్వాన్నే మంటగలిపేలా ఉందని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. నిందితులపై మర్డర్ కేసు నమోదు: పసిబిడ్డ మృతికి కారణమైన నిందితులపై వెంటనే హత్య కేసు నమోదు చేసి అరెస్టు చేయాలి.బాధితులకు మెరుగైన వైద్యం అందించడంతో పాటు,ఆ కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్గ్రేషియా ప్రకటించాలి.నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్,ఎస్పీ తక్షణమే స్పందించి బాధితులకు రక్షణ కల్పించాలి. ఈ ఘటన ముఖ్యమంత్రి సొంత జిల్లాలో జరగడం శోచనీయమని,ఆయన వెంటనే జోక్యం చేసుకుని బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు."ప్రజాస్వామ్యంలో కుల వివక్షతో దాడులు చేయడం,పసిబిడ్డను ప్రాణాలను తీయడం క్షమించరాని నేరం తక్షణమే నిందితులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన శ్రీనివాస్ యాదవ్

## ప్రతి డివిజన్ సమగ్ర అభివృద్ధే మా లక్ష్యం

### - మేయర్ పునుకొల్లు నీరజ



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో అభివృద్ధి పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి. కార్పొరేషన్ పరిధిలోని 26వ డివిజన్ సుగ్గలవారి తోటలో సీసీ డ్రైన్ నిర్మాణానికి నగర పాలక సంస్థ మేయర్ పునుకొల్లు నీరజ బుధవారం శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ



సందర్భంగా మేయర్ మాట్లాడుతూ మున్సిపల్ జనరల్ ఫండ్ నుండి సుమారు 19 లక్షల వ్యయంతో చేపట్టనున్నారని తెలిపారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. వర్షాకాలంలో నీరు నిల్వ ఉండకుండా ఉండేందుకు ఈ సీసీ డ్రైన్ నిర్మాణం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు డీసీసీబి బ్యాంక్ డైరెక్టర్ పునుకొల్లు రామబ్రహ్మం, పునుకొల్లు పృధ్వి ,బుజ్జి,వలభజ్జి ప్రసాద్, సుభాష్, లక్ష్మణ్,వర్క్ ఇన్స్పెక్టర్ సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్‌లో 'సర్వజ్ఞ' విద్యార్థుల ప్రభంజనం




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలోని వి.డి.ఓ.ఎస్ కాలనీకి చెందిన సర్వజ్ఞ పాఠశాల విద్యార్థులు హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియం వేదికగా జరిగిన సిఎం కప్ 2025 తెలంగాణ డిస్ట్రిక్ట్ మీట్ క్రీడల్లో టేబుల్ టెన్నిస్ డబుల్స్ విభాగంలో అద్భుత ప్రతిభ కనబరిచారు. ఈ పాఠశాల ఎనిమిదో తరగతి విద్యార్థులు చార్విక్, ఫజల్ తమ మేధాశక్తితో, వేగంతో ప్రత్యర్థులను చిత్తు చేసి కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నారు.విజేతలుగా నిలిచిన విద్యార్థులను పాఠశాల ప్రాంగణంలో డైరెక్టర్ నీలిమ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా వారికి పతకాలు, క్రీడా ధృవీకరణ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ నీలిమ మాట్లాడుతూ క్రీడలు కేవలం శారీరక దృఢత్వానికే కాకుండా, మానసిక ఉల్లాసానికి, క్రమశిక్షణకు మార్గదర్శకాలు. గెలుపోటములను సమానంగా స్వీకరించే గుణాన్ని క్రీడలే నేర్పుతాయి అని తెలిపారు. ఈరోజు చార్విక్, ఫజల్ సాధించిన విజయం వెనుక వారి నిరంతర శ్రమ, పట్టుదల ఉన్నాయి. రాష్ట్రస్థాయిలో మన పాఠశాల గౌరవాన్ని నిలబెట్టినందుకు గర్వంగా ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయ బృందం పాల్గొని విద్యార్థుల ప్రతిభను కొనియాడారు.

## ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షల ప్రశాంతంగా ప్రారంభం





నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి ధర్పల్లి మండలం (నేటిశుభోదయ)ఫిబ్రవరి 25.: ధర్పల్లి మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం నుంచి ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రారంభమయ్యాయి. పరీక్షల కోసం అధికారులు విద్యార్థులకు ఎటువంటి ప్రలోభాలకు గురి కాకుండ అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగింది అని ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనాథ్ తెలిపారు. విద్యార్థులు గంట ముందే పరీక్ష కేంద్రానికి చేరుకున్నారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని, విద్యార్థులు ప్రశాంత వాతావరణం లో పరీక్షలు రాయాలని ప్రిన్సిపల్ శ్రీనాథ్ సూచించారు. పరీక్షకేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంచారు. ప్రిన్సిపల్ శ్రీనాథ్ మాట్లాడుతూ కళాశాలలో బుధవారం ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షలకు 318 మంది విద్యార్థులకు గాను అయిదుగురు విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు. అలాగే పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని ప్రతిరోజు విద్యార్థులు ఎవరు ఆలస్యంగా రాలేదని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రం వెలుపల ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీస్ బందోబస్తును ఏర్పటు చేసినట్లు ఆయన వివరించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాకి ఈశ్వర్ ముదిరాజ్



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఫిబ్రవరి 25:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్ కేతావత్ సూర్య నాయక్ మాజీ ఉపసర్పంచ్ కుమార్తె వివాహ వేడుకలలో బుధవారం శంషాబాద్ పట్టణంలో శ్రీ మంత్ర కన్వెన్షన్ హాల్లో వివాహ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్ తో పాటు మాజీ జెడ్పిటిసి ఈశ్వర్ నాయక్ మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు షేక్ హాజీ బాబా యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు

## జాతర మల్టీ క్యూసినె రెస్టారెంట్ ని ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఫిబ్రవరి 25:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరంలో ఎండి తండా సర్పంచ్ అంగోత్ అరుణ గోపాల్ నాయక్ జాతర మల్టీ క్యూసినె రెస్టారెంట్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్ తో పాటు మరియు మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు షేక్ హాజీ బాబా గ్రామ యువకులు కృష్ణ నాయక్ రాజేందర్ నాయక్ మైపాల్ నాయక్ వెంకటేష్ నాయక్ తదితరులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

## ప్రశ్నించినందుకు సాయి కిషోర్ పై ఓ వర్గానికి చెందిన యువకులు దాడి

### రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయి - శ్రీరాములు అందెల

### సాయి కిషోర్ ను పరామర్శించిన శ్రీరాములు అందెల



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఫిబ్రవరి 25:): నాగోల్ లోని మొబైల్ రిపేర్ సెంటర్ నిర్వాకుడు ఖదీర్ నిన్న రాత్రి వినియోగదారుడైన సాయి కిషోర్ తన మొబైల్ రిపేర్ సమయానికి చేయనందున ప్రశ్నించినందుకు సదరు నిర్వాకుడు ఖదీర్.....సాయి కిషోర్ పై రాడ్డులతో దాడికి పాల్పడ్డాడు అడ్డు వచ్చిన సాయి కిషోర్ స్నేహితుల పైన విచక్షణ రహితంగా దాడులు చేశాడు. ఈ దాడిలో సాయి కిషోర్ చేతికి, కాళ్లకు తీవ్ర గాయాలు కావడంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు సాయి కిషోర్ ను దగ్గర్లో ఉన్న పవన్ సాయి ఆసుపత్రికి తరలించడం జరిగింది. విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు పవన్ సాయి ఆస్పత్రికి చేరుకొని సాయి కిషోర్ ని పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని, కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వల్లే ఇలాంటి దాడులు పెరిగిపోతున్నాయని తీవ్రంగా మండిపడ్డారు. సాధారణంగా ప్రశ్నించినందుకే ఒక యువకుడిపై రాడ్లతో దాడి చేయడం అంటే రాష్ట్రంలో చట్టవ్యవస్థ ఎలా పనిచేస్తోందో స్పష్టమవుతోందన్నారు. కొన్ని వర్గాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందనే భావన ప్రజల్లో పెరుగుతోందని, దాని ఫలితంగానే ఇలాంటి ఆగడాలు రోజురోజుకు మితిమీరుతున్నాయని విమర్శించారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మాజీ కార్పొరేటర్లు నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, దడిగ శంకర్, గూడెపు ఇంద్రసేన, బిజెపి అధ్యక్షుడు రాళ్ళగూడెం రామకృష్ణారెడ్డి, మాజీ సహకార బ్యాంక్ డైరెక్టర్ తోట ప్రతాప్ రెడ్డి, నిమ్మల రవికాంత్ గౌడ్, యాతం వెంకటేష్ యాదవ్, బీజేవైఎం నాయకులు పరామర్శించారు.

# 48వ డివిజన్లో స్వయం ఉపాధి టైలరింగ్ శిక్షణ పొందిన మహిళలకు ధ్రువీకరణ పత్రాలను అందజేసిన తోట రామారావు




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 48 డివిజన్లో మాతృశ్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలు స్వయం ఉపాధి పొందే శిక్షణను అందించే దిశగా ఉచిత టైలరింగ్, బ్యూటీషియన్ కోర్సులను గత కొంతకాలంగా వివిధ బ్యాచుల రూపంలో టిఆర్ ఆర్ కాంప్లెక్స్ నందు శిక్షణ ఇవ్వటం జరుగుతోంది. దీనిలో భాగంగా బుధవారం 60 రోజుల టైలరింగ్ శిక్షణ పొందిన మహిళలకు ధ్రువీకరణ పత్రాలను జిల్లా బిఆర్ ఎస్ జిల్లా నాయకులు, మాజీ కార్పొరేటర్ తోటరామారావు చేతుల మీదుగా అందించడం జరిగింది. మాతృశ్రీ ఫౌండేషన్ నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తోట రామారావు మాట్లాడుతూ ఈ ఫౌండేషన్ యాజమాన్యం మాతో సంప్రదించి మూడు డివిజన్ల (46,47,48) పరిధిలోని పేద, మధ్యతరగతి మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ ఇచ్చే విధంగా మాకు శిక్షణ కేంద్రం మీ డివిజన్ పరిధిలో ఏర్పాటు చేయగలరని అడగడం వారు అడిగిన వెంటనే అన్ని విధాలా సౌకర్యం ఉన్న మా టిఆర్ ఆర్ కాంప్లెక్స్ నందు ఉన్న హాలును కేటాయించడం జరిగిందని వారు ఈ




విషయంపై ఆనందాన్ని వ్యక్తం చేస్తూ వెంటనే అనేకమంది మహిళలకు వివిధ బ్యాచుల వారీగా గత ఆరు నెలల నుంచి ఇక్కడ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రతి బ్యాచ్ లో శిక్షణ పొందిన మహిళలకు ఫౌండేషన్ ధృవీకరణ పత్రాలను కూడా ఇవ్వడం జరుగుతున్నదని ఉచితంగా వారిచ్చే ఈ శిక్షణ మహిళలకు ఎంతో ఉపాధి కల్పిస్తుందని నేర్చుకున్న మహిళలకు శిక్షణతో పాటు వారి ఫౌండేషన్ లోనే ఉపాధి కల్పించే విధంగా అవకాశాలు ఇవ్వడం చాలా సంతోషమైన విషయమని తెలియజేస్తూ ఈ కార్యక్రమాన్ని ఇంత విజయవంతంగా నిర్వహిస్తున్న ఫౌండేషన్ యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసి 3వ బ్యాచ్ లో శిక్షణ పొంది ధ్రువీకరణ పత్రాలు అందుకున్న 50 మంది మహిళలకు అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు. తదనంతరం శిక్షణ పొందిన మహిళలతో కేక్ కట్ చేయించి వారికి ప్రత్యేక భోజన సదుపాయం కల్పించారు. ఈ కార్యక్రమంలో మాతృశ్రీ ఫౌండేషన్ నిర్వాహకులు తమకు ఎల్లప్పుడూ అండగా ఉండి శిక్షణ అందించే దిశగా శిక్షణ కేంద్రానికి అవకాశం ఇచ్చి సహాయ సహకారాలు అందిస్తున్న తోట రామారావు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసి శాలువాతో వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ యువ నాయకులు తోట రమేష్, డివిజన్ అధ్యక్షులు చేతి కృష్ణ, బాబా, కిషన్ నాయక్, ఆర్ టి సి బాబు, లింగారెడ్డి, వీరేందర్ మధు, మహేష్, రవీందర్, సత్యం నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# నేడు వెలుగుమట్ల బాధితులకు బాసటగా నిలవనున్న కేటీఆర్

### ఖమ్మం వెలుగుమట్లలో ప్రభుత్వ విధ్వంసం, బాధితులను పరామర్శించనున్న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్

### వెలుగుమట్ల బాధితులకు బాసటగా నిలవనున్న గులాబీ దళపతి కేటిఆర్

### పేదల జీవించే హక్కును కాలరాస్తున్న రేవంత్ సర్కార్

### కాంగ్రెస్ ఇందిరమ్మ రాజ్యంలో 'దమనకాండ'

### పేదల ఇళ్లపై బుల్డోజర్ల దాడి దుర్మార్గం

### ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్




ఖమ్మం, నేటి శుభోదయ ::: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ 25 నెలల కాలంలో ప్రజలకు ఇచ్చిన గ్యారంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, తన వైఫల్యాలను




కప్పిపుచ్చుకోవడానికే ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీపై బురద జల్లే కార్యక్రమానికి తెరలేపిందని బిఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్ తెలిపారు. బుధవారం ఖమ్మం బిఆర్ ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత పదేళ్ల కేసీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధిని ధ్వంసం చేయడమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తోందని మండిపడింది. లగచర్లలో గిరిజన సోదరుల భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం లాక్కునేందుకు అర్ధరాత్రి పూట పోలీసులను, పారా మిలటరీ బలగాలను పంపి గర్భిణీలు, వృద్ధులని కూడా చూడకుండా విచక్షణారహితంగా దాడి చేసిన చరిత్ర ఈ ప్రభుత్వానిది. హైదరాబాద్‌లో హైడ్రా పేరుతో 40 ఏళ్లుగా నివసిస్తున్న పేదల ఇళ్లను కూల్చివేసి వారిని రోడ్డున పడేశారు. "రేవంత్ అంకుల్, మంచి చేస్తారని ఓటు వేస్తే మా ఇళ్లు కూల్చారు" అని చిన్న పిల్లలు ఏడుస్తున్నా ఈ ప్రభుత్వానికి కనీసం జాలి కలగడం లేదని నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల ఖమ్మం నడిబొడ్డున వెలుగుమట్ల గ్రామంలో జరిగిన ఘటన అత్యంత అమానుషం. భూదాన్ ట్రస్ట్ బోర్డు ద్వారా పట్టాలు పొంది, గత కొంతకాలంగా నివసిస్తున్న 1895 మంది పేద కుటుంబాలపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపింది. కోర్టులో స్టేటస్ కో ఆర్డర్ ఉన్నప్పటికీ, వేల సంఖ్యలో పోలీసులను మోహరించి ఒక యుద్ధ వాతావరణాన్ని సృష్టించారు. పత్రికా స్వేచ్ఛను హరించి, మీడియాను కూడా అనుమతించకుండా ఒక ఎన్‌కౌంటర్ సీన్‌ను తలపించేలా బుల్డోజర్లతో ఇళ్లను కూల్చివేయడం ప్రజాస్వామ్యానికే సిగ్గుచేటు అని తాతా మధుసూదన్ పేర్కొన్నారు. బాధిత కుటుంబాలకు భరోసా ఇచ్చేందుకు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) గురువారం మధ్యాహ్నం 12:00 గంటలకు ఖమ్మం చేరుకోనున్నారు. వెలుగుమట్ల బాధితులను పరామర్శించి, ప్రభుత్వం చేసిన విధ్వంసాన్ని స్వయంగా పరిశీలిస్తారు. వెలుగుమట్ల బాధితులందరికీ తక్షణమే పునరావాసం కల్పించాలని, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కేటాయించాలని. మానవ హక్కుల ఉల్లంఘనపై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, నామా నాగేశ్వరరావు, జిల్లా ముఖ్య నాయకులు పాల్గొంటారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయాలని, బాధితులకు అండగా నిలవాలని పార్టీ తరపున విజ్ఞప్తి చేశారు. ఈ మీడియా సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, పగడాల నాగరాజు, భాషబోయిన వీరన్న, మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషయ్య, బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మక్బూల్, లీగల్ సెల్ బిచ్చాల తిరుమలరావు, మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులు తాజుద్దీన్, ఉద్యమకారులు పగడాల నరేందర్, నాయకులు తాతా ప్రసాద్, హనుమంతరావు, బలుసు మురళీకృష్ణ, మహమ్మద్ రఫీ, మంచా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ మొదటి రోజు పరీక్ష ప్రశాంతం

### ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### ఇంటర్ మొదటి సంవత్సరం ద్వితీయ భాష పేపర్ -1 పరీక్షకు 17 వేల 667 మంది హాజరు

### విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా పరీక్షలు రాయాలి

### గాంధీచౌక్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్




ఖమ్మం, నేటి శుభోదయ ::: జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్ష మొదటి రోజు ప్రశాంతంగా జరిగినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. జిల్లా కలెక్టర్, గాంధీచౌక్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసి, పరీక్ష జరుగుతున్న తీరు, పరీక్షా కేంద్రం నిర్వహణ విధానం, ప్రశ్నపత్రాల భద్రత, హాల్ టికెట్ల పరిశీలన ప్రక్రియలను ప్రత్యేకంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహిస్తూ, విద్యార్థు లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని అన్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా విద్యార్థులకు చల్లని త్రాగునీరు సరఫరా చేయాలని, పరీక్ష కేంద్రానికి వచ్చే ప్రతి విద్యార్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసి లోపలికి అనుమతించాలని తెలిపారు. పరీక్షా గదుల్లో వెలుతురు, తాగునీరు, టాయిలెట్ నిర్వహణ సక్రమంగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు కేంద్రంలోకి అనుమతించరాదని స్పష్టం చేశారు.



సీసీ కెమెరాల పర్యవేక్షణ సక్రమంగా కొనసాగాలని సూచించారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు నిరంతరం తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని జిల్లా కలెక్టర్ ధైర్యం చెప్పారు. పరీక్ష సిబ్బంది తమ విధులను నిబద్ధతతో, భాద్యతగా నిర్వహించాలని, ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. మొదటి రోజు ఇంటర్ మొదటి సంవత్సరం ద్వితీయ భాష పేపర్-1 పరీక్షకు జనరల్, ఒకేషనల్ కలిపి 18 వేల 258 మంది హాజరు కావాల్సి ఉండగా, పరీక్షకు 17 వేల 667 మంది హాజరు కాగా, 591 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని, ఎక్కడా మాల్ ప్రాక్టీస్ నమోదు కాలేదని, మొదటి రోజు పరీక్ష ప్రశాంతంగా జరిగిందని కలెక్టర్ వెల్లడించారు. జిల్లా కలెక్టర్ పరీక్షా కేంద్రం తనిఖీ సమయంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.



## జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన పడకల్ విద్యార్థిని.



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి జక్రాన్ పల్లి మండలం (నేటిశుభోదయ)ఫిబ్రవరి25. : జక్రాన్ పల్లి మండలం పడకల్ గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న చందన జాతీయ స్థాయి 46వ సబ్ జూనియర్ వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు గడ్డం శ్రీనివాస్ తెలిపారు. వెస్ట్ బెంగాల్ పోల్బనగర్ లో ఈ నెల 25వ తేదీ నుంచి మార్చి1వ తేదీ వరకు జరిగే పోటీలలో పాల్గొంటుందని చెప్పడం జరిగింది. ప్రధానోపాధ్యాయుడు సురేందర్, గ్రామ సర్పంచ్ స్వప్న తదితరులు అభినందించారు.

## వార్డు సభ్యులకు రెండో విడత శిక్షణ తరగతులు ఏర్పాటు



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి ధర్పల్లి మండలం: (నేటిశుభోదయ)ఫిబ్రవరి 25.: ధర్పల్లి మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం నుండి 10 గ్రామాల వార్డు సభ్యులకు రెండవ విడత శిక్షణ తరగతులు కొనసాగుతున్నాయి. 96 మంది వార్డు సభ్యులకు గ్రామీణ పరిపాలన, బాధ్యతలపై ఐదు రోజులపాటు శిక్షణ ఇస్తామని ఎంపీడీవో లక్ష్మారెడ్డి తెలిపారు. టిఒటి ద్వార కొనసాగుతున్న ఈ తరగతులకు ఉప సర్పంచులు, సభ్యులు హాజరయ్యారు. గ్రామ అభివృద్ధిలో సభ్యుల పాత్రను మెరుగుపరిచేందుకు శిక్షణ దోహదపడుతుందని అధికారుల పేర్కొన్నారు.

## మున్సిపల్ కేంద్రంలో తొలిరోజు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సర పరీక్షలు ప్రశాంతం విద్యార్థుల్లో చిరునవ్వు



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి భీంగల్ మున్సిపాలిటీ (నేటిశుభోదయ)ఫిబ్రవరి 25.: భీంగల్ పట్టణంలో ఇంటర్మీడియట్ పరీక్షలు ఉత్సవంగా ప్రశాంత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. తొలి రోజు తెలుగు, ఉర్దూ పరీక్షలు జరిగాయి. పరీక్ష అనంతరం విద్యార్థులు మాట్లాడుతూ ప్రశ్నపత్రాలు లభంగా ఉన్నాయని, అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాశామని తెలిపారు. మిగత పరీక్షలు కూడ బాగా రాసి మంచి మార్కులు సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. పరీక్ష కేంద్రంలో అన్ని వసతులు ఏర్పాటు చేశారని పేర్కొన్నారు.

## న్యూ ఇరా వివాన్ థా స్కూల్ లో రోడ్ భద్రత నియమాలు నిర్వహించిన కటకం హోండా యాజమాన్యం



ఖమ్మం, నేటి శుభోదయ ::: న్యూ ఇరా వివాన్ థా స్కూల్ లో బుధవారం రోడ్ భద్రత నియమాలు ప్రోగ్రామ్ నిర్వహించారు. ఇందులో భాగం గా పిల్లలకి ట్రాఫిక్ సిగ్నల్స్, రోడ్డు వ్యవస్థ, క్రమశిక్షణ,రోడ్డు



మార్గం లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, గురించి మరి ఎన్నో విషయాలు గురించి తెర పైన చూపించి వివరంచడం జరిగింది. ఇందులో భాగం గా ప్రిన్సిపాల్ కే.మురళి కృష్ణ పిల్లలకి రోడ్డు భద్రత నియమాలు గురించి తెలియజేయడం చాలా అవసరం అని ఇలాంటి ప్రోగ్రామ్ కండక్ట్ చేసిన కటకం గ్రూప్ వారికీ కృతజ్ఞతలు తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ సీ హెచ్.హారిక పిల్లలకి క్రమశిక్షణ తో పాటు రోడ్డు భద్రతలు కూడా అవసరం అని,వాటి విలువలు చిన్న వయసులోనే తెలుసుకోవడం చాలా ముఖ్యం అని వ్యాఖ్యనిచ్చారు. కటకం గ్రూప్ మేనేజర్ ఏన్. రాజు మాట్లాడుతూ మేము అడిగిన వెంటనే సానుకూలం తో మాకు మా పిల్లలకు ఇలాంటి పాఠాలు చాలా ముఖ్యం అని, మాకు ఈ అవకాశం ఇచ్చిన న్యూ ఇరా యాజమాన్యం కి కృతజ్ఞతలు తెలిపారు. ఇందులో భాగం గా ఉపాధ్యాయులు, పిల్లలు, కటకం గ్రూప్ సభ్యులు అబిద్ పాషా, మేకల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ మొదటి రోజు పరీక్ష ప్రశాంతం

### ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన



మంథని/పెద్దపల్లి, ఫిబ్రవరి-25 నేటి శుభోదయ: పెద్దపల్లి జిల్లాలో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు మొదటి రోజు బుధవారం ప్రశాంతంగా జరిగాయని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి రోజు ఇంటర్ మొదటి సంవత్సరం తెలుగు, హిందీ, ఉర్దూ భాష పరీక్షలు జరిగాయని, ఈ పరీక్షకు (5419) మంది హాజరు కావాల్సి ఉండగా, (5271)మంది హాజరు కాగా,(148) మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని, తొలి రోజు 97 శాతం హాజరు నమోదు కావడం జరిగిందని, మొదటి రోజు పరీక్ష ప్రశాంతంగా జరిగిందని ఇంటర్మీడియేట్ జిల్లా అధికారి కల్పన ఒక ప్రకటనలో తెలిపారు.

## నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు



సాధనాల వీరేంద్ర నేటి శుభోదయ కూకట్పల్లి ఫిబ్రవరి 25, 2026.: తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు. .... కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ బండి రమేష్ గారు ఈ రోజు ఉదయం నియోజకవర్గ నాయకులు కార్యకర్తలతో కలిసి గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కోర్ అర్బన్ రీజియన్ లో భాగమైన.... నూతనంగా ఏర్పాటైన సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కు నూతన కమిషనర్ గా నియమించబడిన శ్రీమతి గుమ్మల శ్రీజన ఐఏఎస్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి కూకట్పల్లి నియోజకవర్గం మరియూ నియోజకవర్గ పరిధిలోని సమస్యలు.... చేపట్టాల్సిన చర్యలపై అలాగే జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి సుదీర్ఘంగా కూలంకుషంగా చర్చించారు. కూకట్పల్లి కూడలి వద్ద రానున్న ఫ్లై ఓవర్... చెరువుల సుందరీకరణ... జే ఎన్ టీ యూ వద్ద రోడ్డు విస్తరణ మరియూ ఫ్లై ఓవర్ ప్రణాళికలు అలాగే పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన విషయాలపై చర్చించారు. సమావేశం అనంతరం కమిషనర్ గారు మాట్లాడుతూ త్వరలో జోనల్ మరియు సర్కిల్ స్థాయిలో తమతో పాటు అధికారులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి ప్రతీ సమస్యకు పరిష్కారం లభించే విధంగా చర్యలు తీసుకుంటామని అలాగే అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

# ప్రమాదాల నియంత్రణకు రోడ్డు సేఫ్టీ అందరి బాధ్యత

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
### రోడ్డు భద్రతా పనులు వేగవంతంగా పూర్తి చేయాలి
### ఏదులాపురం మున్సిపాలిటీ అభివృద్ధికి చర్యలు చేపట్టాలి
### ప్రధాన జంక్షన్ ల వద్ద రోడ్లపై గో స్లో వైట్ పేయింట్, భద్రతా సూచికలు ఏర్పాటు
### రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ఏదులాపురం మున్సిపాలిటీ, ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో చేపట్టిన రోడ్డు భద్రతా పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, నేటి శుభోదయ ::: జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చేపట్టిన పనులను నాణ్యతతో, వేగవంతంగా పూర్తి చేసి, స్పష్టమైన మార్పు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ అనుదీప్



దురిశెట్టి అధికారులను ఆదేశించారు. బుధవారం ఏదులాపురం మున్సిపాలిటీ, ఖమ్మం కార్పోరేషన్ పరిధిలో జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. ఇంటిగ్రేటెడ్ రోడ్ యాక్సిడెంట్ డాటాబేస్ ఆధారంగా జిల్లాలో గుర్తించిన ముఖ్యమైన 30 ప్రమాద ప్రాంతాలలో చేపట్టిన రోడ్డు భద్రతా పనులలో భాగంగా ఏదులాపురం మున్సిపాలిటీ లోని వెంకటగిరి క్రాస్ రోడ్, కోదాడ క్రాస్ రోడ్, వరంగల్ క్రాస్ రోడ్డు, ఏదులాపురం జంక్షన్ ప్రాంతాలలో మున్సిపల్ చైర్మన్ పోకబత్తిని అనిత తో కలిసి కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి రోడ్డు భద్రతా పనులను పరిశీలించారు. అనంతరం ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని బైపాస్ రోడ్డు, కొత్త బస్టాండ్, ఎన్టీఆర్ సర్కిల్, బల్లేపల్లి సెంటర్, రఘునాథపాలెం ఆపిల్ సర్కిల్ ప్రాంతాలలో మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి రోడ్డు భద్రతా పురోగతి పనులను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ రోడ్డు భద్రత కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి బాధ్యత అని స్పష్టం చేశారు. ట్రాఫిక్ నియమాలను ఖచ్చితంగా పాటించడం ద్వారా అనేక ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. జిల్లాలో ప్రమాదాలకు గురయ్యే అవకాశమున్న 30 బ్లాక్ స్పాట్స్‌ను శాస్త్రీయంగా గుర్తించి, అక్కడ స్పీడ్ కంట్రోల్ చర్యలు చేపట్టామని తెలిపారు. రంబుల్ స్ట్రిప్స్, సైన్ బోర్డులు, జీబ్రా క్రాసింగ్‌లు, పాదచారుల మార్గాలు, రోడ్ స్టడ్స్, క్యాట్ ఐస్, సోలార్ బ్లింకర్స్, క్రాష్ బారియర్స్, థర్మోప్లాస్టిక్ లైన్ మార్కింగ్ వంటి భద్రతా చర్యలను సమగ్రంగా అమలు చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ప్రధాన జంక్షన్ల వద్ద రోడ్డుపై "గో స్లో" వైట్ పేయింట్ వేయడం, స్కూల్ జోన్‌ల వద్ద ప్రత్యేక హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం, స్పీడ్ బ్రేకర్లు సరిగ్గా నిర్మించడం వంటి చర్యలు ప్రజల్లో అప్రమత్తత పెంచుతాయని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ రోడ్డు యాక్సిడెంట్ డిటెక్షన్ సెంటర్ (ఐఆర్ఏడి) డేటాను సమీక్షించి, ప్రమాదాల ప్రధాన కారణాలను విశ్లేషించి చర్యలు తీసుకోవాలని అన్నారు. రాబోయే 15 రోజుల్లోనే మార్పు కనిపించేలా అధికారులు పనిచేయాలన్నారు. పనులు పూర్తి చేయడమే కాదు, నాణ్యతను కూడా నిర్ధారించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. నగర పరిధిలో నూతన రహదారుల నిర్మాణంలో డ్రైనేజీ వ్యవస్థను తప్పనిసరిగా కల్పించాలని, అవసరమైన ప్రాంతాలలో పుట్ పాత్ ల నిర్మాణం చేపట్టాలని, వర్షాకాలంలో రోడ్లు దెబ్బతినకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి, నూతన పాలకవర్గం, అధికారులు సమన్వయంతో పనిచేస్తే మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దవచ్చని కలెక్టర్ తెలిపారు. రోడ్డు ప్రమాదం జరిగాక స్పందించడం కంటే, ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం అత్యంత ముఖ్యమైనది అన్నారు. అధిక వేగం, నిర్లక్ష్య డ్రైవింగ్, ట్రాఫిక్ నియమాలను పట్టించుకోకపోవడం, యువత స్పీడ్‌పై నియంత్రణ ఉండకపోవడం వలన డ్రైవింగ్ సమయంలో ప్రమాదాలు జరుగుతున్నాయని వివరించారు. రోడ్డు భద్రత ప్రభుత్వ చర్యలతో పాటు ప్రజల సహకారం తో ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రంలో ఆర్ అండ్ బి ఎస్.ఈ. యాకోబ్, పబ్లిక్ హెల్త్ ఇ ఇ రంజిత్, నేషనల్ హైవే పిడి దివ్య, ఈఈ యుగంధర్, ఎదులాపురం మున్సిపల్ కమీషనర్ మున్వర్ అలీ, ఖమ్మం నగరపాలక సంస్థ సహాయ కమీషనర్ అనిల్ కుమార్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ శ్రీనగర్ విద్యార్థుల 10 వ తరగతి వీడ్కోలు కార్యక్రమం

### వీడ్కోలుకు ముఖ్య అతిథిగా హాజరైన ఖమ్మం ప్రముఖ పెడియాటీషియన్ డాక్టర్ కూరపాటి ప్రదీప్‌కుమార్




ఖమ్మం, నేటి శుభోదయ ::: స్థానిక శ్రీనగర్ కాలనీలోని స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్ 10 వ తరగతి విద్యార్థుల "వీడ్కోలు వేడుక" పిల్లల నృత్యాలు , ఆటపాటలు, కేరింతలతో గురువుల ఆశీస్సుల నడుమ అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా ప్రముఖ చిన్నపిల్లల వైద్యనిపుణులు డాక్టర్




కూరపాటి ప్రదీప్‌కుమార్ స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్ డైరెక్టర్స్ కొండా శ్రీధర్ రావు, కొండా కష్ణవేణి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, ఫెరోవెల్ వేడుకను ప్రారంభించారు. ఈ వేడుకలో డాక్టర్ కూరపాటి ప్రదీప్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల ఉన్నతిలో తల్లిదండ్రులు గురువుల పాత్ర చాలా గొప్పదని తెలియజేస్తూ వారిని నిత్యం గౌరవించాలంటూ చదువుతోపాటు ఆటల మీద కూడా శద్ధ పెట్టాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరు సిన్సియారిటి, సోషల్ సర్వీస్, సాకిఫైస్ అలవర్చుకొని సామాజిక బాధ్యతను కలిగి గెలుపు కొరకు నిరంతరం ప్రయత్నం చేయాలని పిల్లలలో స్ఫూర్తిని కలిగించే సందేశాన్ని ఇచ్చారు. విద్యార్థుల పట్ల అంకిత భావంతో క్రమశిక్షణ కలిగిన విద్యార్థులను భావిసమాజాన్ని నిర్మిస్తూ ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందిస్తూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న రెజొనెన్స్ మేనేజ్‌మెంట్‌ను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను అని తెలియజేశారు. ఈ వేడుకకు రావడం ఎంతో ఆనందంగా ఉందని అంటూ 10వ తరగతి విద్యార్థులు మంచి




ఫలితాలతో అత్యధిక మార్కులతో రాష్టస్థాయిలో ప్రథమ ర్యాంకులు సాధించాలంటూ ఆశీర్వదించారు. స్కూల్ డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులకు "వీడ్కోలు"ను అందిస్తున్న 9వ తరగతి విద్యార్థులను అభినందిస్తూ ప్రతి విద్యార్థి సోషల్ మీడియాకు దూరంగా ఉండి పుస్తకపఠనాన్ని అలవాటు చేసుకుని జ్ఞానాన్ని పొందాలని తెలియజేశారు. 10వ తరగతి విద్యార్థులను చక్కటి ప్రణాళికలతో పబ్లిక్ పరీక్షలకు సిద్దం చేసిన ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. విద్యార్థులు నిబద్దత, క్రమశిక్షణ, అవగాహన, చిత్తశుద్ధి, సృజనాత్మకత వంటి నైపుణ్యాలను కలిగి ఉపాధ్యాయులు చెప్పే విషయాలను పరిశీలిస్తూ, తార్కిక ఆలోచనలతో జ్ఞానాన్ని పొందుతూ 10వ తరగతిలో ప్రతి విద్యార్థి మంచి మార్కులతో పాటు స్టేట్ ర్యాంక్ సాధించాలని కోరుకుంటూ విద్యార్థులను ఆశీర్వదించి అందరికి శుభాకాంక్షలు తెలియజేసారు. స్కూల్ డైరెక్టర్ కొండా కష్ణవేణి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పట్టుదలతో అనుకున్న లక్ష్యాన్ని చేరాలంటే తనలోని చెడు అలవాట్లకు వీడ్కోలు చెప్పాలని, తల్లిదండ్రుల మాటలను గౌరవించాలని చెప్పారు. 10వ తరగతి విద్యార్థులు మంచి మార్కులు సాధించాలని వారిని ఆశీర్వదించారు. ఈ వేడుకలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు భోదనేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొని విజయవంతం చేసారు.

# ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత : జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### ఫుట్‌పాత్ లు వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా నాణ్యతా ప్రమాణాలు పాటించాలి
### బల్లేపల్లి పరిసర ప్రాంతంలో నిర్మిస్తున్న ఫుట్ పాత్ పనులను, టైల్స్ డిజైన్ అకృతులను పరిశీలించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రజా భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ, నగరంలో ఆధునిక మౌళిక వసతులతో పాటు ప్రజలకు నడకలో సౌకర్యం, భద్రత కల్పించే విధంగా ఫుట్ పాత్ ల నిర్మాణం చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. నగరంలో చేపడుతున్న అభివృద్ధి పనుల పురోగతిని బుధవారం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి జిల్లా కలెక్టర్ తనిఖీలు చేశారు. నగరంలోని 2వ డివిజన్ బల్లేపల్లి పరిసర ప్రాంతంలో నిర్మిస్తున్న ఫుట్ పాత్ పనులను, టైల్స్ డిజైన్ అకృతులను కలెక్టర్ పరిశీలించారు. ఫుట్‌పాత్ నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఫుట్‌పాత్‌లు ప్రజలకు సౌకర్యవంతంగా, భద్రతతో ఉండేలా నిర్మించాలని, చిన్న పిల్లలు, వికలాంగులు, వృద్ధులు సైతం ఎలాంటి ఇబ్బంది లేకుండా నడిచే విధంగా పనులు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ నగరంలో ముఖ్యమైన ప్రాంతాలలో ఫుట్‌పాత్‌ల నిర్మాణానికి చర్యలు చేపట్టామని తెలిపారు. ఫుట్‌పాత్‌ల నడక ద్వారా ప్రజల రోడ్డు భద్రతకు, ఆరోగ్యానికి అత్యంత కీలకమని అన్నారు. విద్యార్థులు, ప్రజలు నడుచుకుంటూ వెళ్లే పరిస్థితులు, పిల్లలు, వృద్ధులు, వికలాంగులు ఎదుర్కొనే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఫుట్‌పాత్‌లు అత్యంత నాణ్యతతో, సౌకర్యవంతంగా నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. ఎక్కడా నాణ్యతలో రాజీ పడకుండా పనులు జరగాలని అధికారులను ఆదేశించారు. నగరంలో తొలిసారిగా వినూత్నంగా టైల్స్ తో ఫుట్‌పాత్‌లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. మంచి అకృతితో ఉపయోగించడం వలన ఆకర్షణీయంగా ఉండటమే కాకుండా వర్షం, ఎండ వంటి వాతావరణ పరిస్థితులకు అనుకూలంగా, దీర్ఘకాలికంగా నిలిచి ఉండేవిధంగా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. దివ్యాంగులు, వృద్ధులు సులభంగా నడిచేలా స్లోప్‌లు, ఎడ్జ్‌లు సరిగ్గా రూపకల్పన చేయాలని, ప్రజలకు వెలుతురు వలన ఏలాంటి ఇబ్బందులు కలగకుండా, రాత్రి వేళ అసౌకర్యం లేకుండా లైటింగ్ పోల్స్ ఏర్పాటు చేయాలన్నారు. నగరం అంతా ఒకే విధమైన డిజైన్‌తో గ్రానైట్ ఫుట్‌పాత్‌లు ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. నగరంలో ఫుట్‌పాత్‌ల అభివృద్ధి వల్ల ప్రజలు నడక వైపు మొగ్గు చూపుతారని, దీని ద్వారా శారీరక ఆరోగ్యం మెరుగుపడుతుందని కలెక్టర్ తెలిపారు. జరుగుతున్న నిర్మాణ అభివృద్ధి పనుల అమలులో ఎక్కడా నిర్లక్ష్యం చోటు చేసుకోకుండా పూర్తి బాధ్యతతో పర్యవేక్షణ చేస్తూ పనులు పూర్తిచేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మల్లీదు వెంకటేశ్వర్లు, పబ్లిక్ హెల్త్ ఎస్ఇ రంజిత్, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, మునిసిపల్ కార్పొరేషన్ సహయ కమీషనర్ అనిల్ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


# నాగర్‌కర్నూల్,కొమ్మెర బాధితురాలని పరామర్శించిన ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్, మాజీ ఎంపీపీ దిద్యాల జయమ్మ శ్రీనివాస్.



రాజేంద్రనగర్,ఫిబ్రవరి25(నేటి శుభోదయ):అగ్రకుల మదపిచ్చి దుర్మార్గుడి చేతిలో రెండు నెలల చిన్నారి బలి తీసుకున్న ఘటనలో బాధితులను పరామర్శించడం జరిగిందని ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్,శంషాబాద్ మండలం మాజీ ఎంపీపీ జయమ్మ శ్రీనివాస్ తెలిపారు.నాగర్‌కర్నూల్ జిల్లా,కొమ్మెర గ్రామ శివాలయం వద్ద రాజక సమాజానికి చెందిన బడుగు బలహీన వర్గాలపై జరిగిన దుర్ఘటన నేపథ్యంలో,బాధిత కుటుంబాలను పరామర్శించేందుకు శంషాబాద్ మాజీ ఎంపీపీ దిద్యాల జయమ్మ శ్రీనివాస్,ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్,కమిషన్ సభ్యులు,ఇతర నాయకులు కలిసి గ్రామాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్,ఎస్పీ,వివిధ శాఖల అధికారులు సంఘటనపై సమగ్రంగా విచారణ జరిపి,బాధితులను ప్రత్యక్షంగా కలుసుకుని వారి వేదనను ఆలకించారు.బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తరఫున అన్నివిధాల సహాయం,రక్షణ,న్యాయం అందిస్తామని అధికారులు హామీ ఇచ్చారు.నిందితులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని కూడా స్పష్టం చేశారు.అదేవిధంగా ఎస్సీ ఎస్సీ కమిషన్ చైర్మన్ సంఘటనను అత్యంత తీవ్రంగా పరిగణిస్తూ,బాధితులకు న్యాయం జరిగేలా సంబంధిత అధికారులకు అవసరమైన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.బడుగు బలహీన వర్గాలపై జరిగే అన్యాయాలపై కమిషన్ ఎల్లప్పుడూ కఠినంగా వ్యవహరిస్తుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎంపీపీ దిద్యాల శ్రీనివాస్ మాట్లాడుతూ..బాధిత కుటుంబాలు భయపడాల్సిన అవసరం లేదు.ప్రభుత్వం,అధికారులు,ప్రజాప్రతినిధులు మీకు అండగా నిలుస్తారు.మీకు న్యాయం జరిగే వరకు మేమంతా మీతోనే ఉంటాం. సమాజంలో కులవివక్ష, దౌర్జన్యాలకు స్థానం లేదని ఈ సంఘటనపై కఠిన చర్యల ద్వారా స్పష్టం చేయాలి” అని తెలిపారు.ఈ పరామర్శ కార్యక్రమంలో ఎంపీపీ దిద్యాల జయమ్మ శ్రీనివాస్,మాజీ ఎస్సీ,ఎస్టి కమిషన్ సభ్యుడు చిల్కమర్రి నరసింహ,మండల్ పార్టీ అధ్యక్షుడు మంచర్ల మోహన్ రావు,కొండపాక మాజీ ఎంపిపి రాగల్ల దుర్గయ్య,రాష్ట్రా రజాకా సంగం నాయకులు బాలాపూర్ బలరాజ్,పెద్దాపురం కుమార స్వామి,శివాంగి అంజయ్య,రత్నాల కొమురయ్య,శంషాబాద్ మండల్ నాయకులు,అధికారులు,స్థానిక నాయకులు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొని బాధిత కుటుంబాలకు సంఘీభావం తెలిపారు.కొమ్మెర గ్రామంలో జరిగిన ఘటన బాధాకరం,ఖండనీయము.బడుగు బలహీన వర్గాల గౌరవం,భద్రత కాపాడటం సమాజం,ప్రభుత్వ బాధ్యత. బాధితులకు న్యాయం జరిగే వరకు పరిపాలన యంత్రాంగం,ప్రజాప్రతినిధులు,సమాజం ఒకటిగా నిలవాలి.

# మిర్చి రైతులు మార్కెట్ యార్డ్ లలో ఉన్న సదుపాయాలను వినియోగించుకోవాలి

### – అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం, ఏన్కూర్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ పరిధిలో ఉన్న సదుపాయాలను మిర్చి రైతులు వినియోగించు కోవాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. శ్రీనివాస రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం జిల్లాలోని మిరప రైతులు మిరప పంటను ఖమ్మం, ఏన్కూరు వ్యవసాయ మార్కెట్ యార్డులకు అమ్మకానికి తీసుకొని వచ్చినప్పుడు పంట కొనుగోలు, అమ్మకం జరిగే వరకు మార్కెట్ కమిటీలో అందుబాటులో ఉన్న షెడ్లలో నిల్వ చేసుకోవచ్చని, అకాల వర్షాల వల్ల పంట నష్టపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. రైతులు మిరప పంటను మార్కెట్ కమిటీలకు తీసుకువచ్చిన తర్వాత, పంట తడిసిపోకుండా రైతుల సౌలభ్యం కోసం మార్కెట్ యార్డులో అందుబాటులో ఉన్న టార్పాలిన్లను ఉపయోగించుకోవాలని, మిరప రైతులు మిరప పంటను బయటి ప్రదేశాలలో అమ్మకుండా నేరుగా మార్కెట్ యార్డుకు తీసుకువచ్చి విక్రయించాలని తెలిపారు. రైతుల సౌకర్యార్థం ప్రత్యేక సిబ్బందిని నియమించామని, ఖమ్మంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీలో ఉన్నతశ్రేణి కార్యదర్శి పి. ప్రవీణ్ కుమార్, 7330733375 (ఉదయం వేళల్లో), సహాయ కార్యదర్శి పి. వీరాంజనేయులు ఫోన్ నంబర్ 733073338 (రాత్రి వేళల్లో), ఏన్కూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో బి. రామారావు, సూపర్వైజర్, ఫోన్ నంబర్ 7330733408 నందు అందుబాటులో ఉంటారని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు.

# శంషాబాద్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయలని

### మంత్రి దామోదర రాజనర్సింహకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ విజ్ఞప్తి



రాజేంద్రనగర్,ఫిబ్రవరి25(నేటి శుభోదయ): రాజేంద్ర నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తెలంగాణ సచివాలయంలో రాష్ట్ర ఆరోగ్య,వైద్య,కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా శంషాబాద్ డివిజన్ పరిధిలోని ప్రజల ఆరోగ్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని,అక్కడ ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయాలని కోరుతూ మంత్రికి వినతిపత్రం సమర్పించారు.శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం, పరిసర ప్రాంతాల్లో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా వైద్య సదుపాయాలు మెరుగుపరచాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే మంత్రికి వివరించారు.ప్రస్తుతం ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిమిత సదుపాయాలతో ఉన్నందున,స్థానిక ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని,దీనిని మారుస్తే పేద ప్రజలకు మెరుగైన వైద్యం చేరువవుతుందని పేర్కొన్నారు.ఎమ్మెల్యే విజ్ఞప్తిపై మంత్రి దామోదర రాజనర్సింహ సానుకూలంగా స్పందించారు.ఈ ప్రతిపాదనను పరిశీలించి,నిబంధనల ప్రకారం త్వరితగతిన నిధులు మంజూరు చేసేందుకు,ఆసుపత్రి స్థాయిని పెంచేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

# ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు





ఏన్కూర్, (నేటి శుభోదయ):; ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మొదటిరోజు పరీక్షలకు 16 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాలేదు. గురుకుల కళాశాల పరీక్ష కేంద్రంలో 211 మందికి గాను 6గురు, ప్రభుత్వ జూనియర్ కళాశాల కేంద్రంలో 254 మందికి గాను 10 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాలేదు. ఈ పరీక్షలను సి ఎస్ లు వేము రాజు, కృష్ణ ప్రసాద్ పర్యవేక్షించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించి గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

# పెన్షనర్ల బకాయిలు సత్వరం చెల్లించాలి

### పెన్షనర్ల మరణాలను నిలువరించండి

### ఎస్జిపిఏటి జిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య




ఖమ్మం, నేటి శుభోదయ ::: గత ఇరవై మూడు నెలలుగా ఉద్యోగ విరమణ చేసిన పెన్షనర్ల బకాయిలు సత్వరం చెల్లించటం ద్వారా పెన్షనర్ల మరణాలను నిలువరింప చేయాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలపై ఎస్జిపిఏటి



ఆధ్వర్యంలో ధర్నా చౌక్ వద్ద జరుగుతున్న మూడవరోజు దీక్షా శిబిరాన్ని పరిశ పుల్లయ్య ప్రారంభించారు. ఖమ్మం జిల్లా లో ప్రారంభమైన పెన్షనర్ల ఉద్యమం రాష్ట్ర వ్యాపితంగా రోజు రోజుకి బలోపేతమౌతున్నదని, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు పెన్షనర్ల ఉద్యమానికి మద్దతు ఇస్తున్నాయని పాలకులు గమనించాలని ఎస్జిపిఏటి నేత పరిశ పుల్లయ్య కోరారు. రానున్న వార్షిక బడ్జెట్ లో పెన్షనర్ల బకాయిలకోసం ఇరవై వేల కోట్లు కేటాయించాలని, ప్రతి నెలా ఉద్యోగ విరమణ చేస్తున్న పెన్షనర్ల బకాయిల చెల్లింపులకై నెలకు ఐదువందల కోట్లు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం (ఎస్జిపిఏటి)కోరుతున్నట్లు జిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య తెలిపారు. అదేవిధంగా పెన్షనర్లకు డిఆర్ బకాయిలు ఏక మొత్తంగా చెల్లించాలని, వెల్ నెస్ సెంటర్లలో వైద్య సేవలు మెరుగు పరచాలని, మార్కెట్ కమిటీ పెన్షనర్లకు, గ్రంథాలయ పెన్షనర్లకు ట్రెజరి ద్వారా పెన్షన్లు చెల్లించాలని, మూడున్నర లక్షల పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక డైరెక్టరేటు ఏర్పాటు చేయాలని, ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ పేరును ఎంప్లాయిస్ పెన్షనర్స్ హెల్త్ స్కీమ్( ఇపిహెచ్ ఎస్)గామార్చి పెన్షనర్ల సంఘాల నుండి ఆరుగురికి ప్రాతినిధ్యం కల్పించాలని ఎస్జిపిఏటి జిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.రానున్న కాలంలో పెన్షనర్లు పెద్ద ఎత్తున ఉద్యమించడానికి సంసిద్ధంకావాలని పుల్లయ్య కోరారు. ఎస్జిపిఏటి రాష్ట్ర కార్యదర్శి మేరి ఏసుపాదం,పోలీసు అధికారులు సంఘం నాయకులు ఆర్ రాధాకృష్ణ మూర్తి, వెంకటనారాయణ, టిపిటిఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి వెంగళరావు, రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్కెరీం, విశ్రాంత ట్రెజరి అధికారి ఫణి రాజకుమార్ దీక్షాశిబిరాన్ని సందర్శించి పెన్షనర్ల దీక్షలకు సంఘీభావం తెలిపి, పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో రాయల రవికుమార్, కనపర్తి వెంకటేశ్వర్లు, పెదమళ్ళ సత్యనారాయణ, కొలికొండ శరత్ బాబు,ఊడుగు వెంకటేశ్వర్లు,యం రామారావు, రామ కోటేశ్వరావు, విద్యాసాగర్, కనకదుర్గ, ఉషారాణి,ఉదయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

మెమొరాండమ్ అందజేత

పెన్షనర్ల సమస్యల సత్వర పరిష్కారం కోరుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధానకార్యదర్శి రికి చేసిన ప్రాతినిధ్యం ప్రతిని జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ పి శ్రీజకు ప్రతినిది బృందం అందించింది.

## ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణానికి కాంట్రాక్టర్లను నియమించలేదు



మంథని, ఫిబ్రవరి–25 నేటి శుభోదయ: మంథని మున్సిపల్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి కాంట్రాక్టర్లను నియమించలేదని లబ్ధిదారులను భయభ్రాంతులకు గురి చేస్తున్నట్లు అసత్య ఆరోపణలు చేస్తున్న కౌన్సిలర్ పోతరవేణి శ్రీలత క్రాంతి మతి భ్రమించి మాట్లాడుతున్నరని వారు చేస్తున్న ఆరోపణలో ఎలాంటి నిజం లేదని ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు గుండ రాజు, తీగల సమ్మయ్య, పోలు శివ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బుధవారం మంథని పట్టణంలోని ఆరో వార్డు ఇందిరమ్మ కమిటీ సభ్యులు మంథని మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్ కు వినతిపత్రం అందజేశారు. మంథని మున్సిపాలిటీ పరిధిలో 13 వార్డులలో ఏ వార్డులో లేనివిధంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల వినతి మేరకు 54 ఇండ్లను మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మంజూరు చేయించాడని వారు పేర్కొన్నారు. నిబంధనల ప్రకారం ఇండ్లు నిర్మించుకోవాలని పూర్తి సహకారం అందిస్తామని, ఎవరైనా లబ్ధిదారులను బెదిరింపులు గురిచేస్తే తమ దృష్టికి తీసుకురావాలని మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకువెళ్లి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వారు పేర్కొన్నారు. కొందరు తమ రాజకీయ లబ్ధి కోసమే అధికార కాంగ్రెస్ పార్టీని పార్టీ కార్యకర్తలను బదునం చేస్తున్నారని పోతారవేణి రాజయ్య, అట్టెం వినయ్, కొంతం శ్రీను, మోహన్, నాయని సంతు ఆరోపించారు.


## నారా చంద్రబాబు నాయుడుపై అసత్య ప్రచారాలను ఖండించిన కట్రం స్వామి దొర

### అశ్వరావుపేట టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్ హెచ్చరిక



దమ్మపేట ప్రతి నిది నేటి శుభోదయ–**(నేటి శుభోదయ):** నారా చంద్రబాబు నాయుడు పై సోషల్ మీడియా ముసుగులో కొందరు కిరాయి జర్నలిస్టులు చేస్తున్న అసత్య ప్రచారాలను తీవ్రంగా ఖండిస్తున్నామని కట్రం స్వామి దొర స్పష్టం చేశారు. అశ్వరావుపేట టీడీపీ ఇంచార్జ్‌గా ఉన్న ఆయన మాట్లాడుతూ, నీతికి, నిజాయితీకి మారుపేరుగా నిలిచిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యక్తిత్వాన్ని దెబ్బతీసే విధంగా కావాలని దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఖమ్మం జిల్లా వెలుగుమట్ల భూదాన్ భూముల అంశాన్ని అడ్డం పెట్టుకుని తొలివెలుగు రఘు అనే వ్యక్తి కావాలనే తప్పుడు కథనాలు ప్రచారం చేస్తున్నాడని ఆరోపించారు. “వీరి బ్రతుకులు బ్లాక్‌మేయిల్ బ్రతుకులు. కొందరు రాజకీయ నాయకుల కనుసన్నల్లో నడుస్తూ, ఎంగిలి మెతుకుల కోసం పారితోషికాలు తీసుకుని వార్తలు రాస్తున్నారు” అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. వెలుగుమట్ల ప్రాంతంలో పేదలను రెచ్చగొట్టే ప్రయత్నం జరుగుతోందని, వీరికి పేదలపై ప్రేమ లేదని, కేవలం డబ్బుపై ఉన్న ఆశే కారణమని అన్నారు. వెలుగుమట్ల భూములకు ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేస్తూ, కోర్టు తీర్పులు మరియు భూదాన్ బోర్డు ఫిర్యాదుల మేరకే అధికారులు చర్యలు చేపట్టారని వివరించారు. “వాస్తవాలు ఇలా ఉంటే, ఏ చిన్న అవినీతి మచ్చ కూడా లేని చంద్రబాబు నాయుడుపై బురద జల్లాలని ప్రయత్నించడం సూర్యునిపై ఉమ్మేయడమే” అని ఎద్దేవా చేశారు. గతంలో రఘును ఒక సంస్థ నుండి ఎందుకు తొలగించారో ఖమ్మం ప్రజలందరికీ తెలుసని గుర్తు చేశారు. క్రిమినల్ చరిత్ర ఉన్న వ్యక్తులు మీడియా ముసుగులో వేషాలు వేస్తే ఇకపై సహించేది లేదని, నారా చంద్రబాబు నాయుడిపై బురదజల్లితే రోడ్లపై తిరగనివ్వమని కట్రం స్వామి దొర హెచ్చరించారు.

## సదాశివపేట మండలంలో గల నందికంది గ్రామ వాగులో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం




సదాశివపేట్ ఫిబ్రవరి 25 నేటి శుభోదయ ప్రతినిధి : మండలం గల నందికంది వాగులో బుధవారం ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి మృతదేహం కొట్టుకోచినట్లు కనిపించింది. ఇది గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా పోలీసులు మృతదేహాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతుడు అందాజ 35 నుండి 45 సంవత్సరాలు కలిగి ఉంటాడు. అతని శరీరంపై ఒక బ్లూ కలర్ ఫుల్ డ్రాయర్, నడుముకు ఎర్రని మూలదారం మరియు ఎడమకాలుకు నల్లని దారం కలదు. ఎవరైనా ఇట్టి వ్యక్తిని గుర్తుపట్టినచో వెంటనే సదాశివపేట పోలీసు వారికి సంప్రదించగలరు.

## మహిళ డ్వాక్రా సమైక్య భవన నిర్మాణం సర్పంచ్ కాశీపురం రవికుమార్ భూమి పూజ



సదాశివపేట ఫిబ్రవరి 25 నేటి శుభోదయ ప్రతినిధి : మండలంలోనినగ్సన్ పల్లి గ్రామంలో మహిళ డ్వాక్రా సమైక్య భవన నిర్మాణం కొరకు నేడు సర్పంచ్ కాశీపురం రవికుమార్ భూమి పూజ నిర్వహించరూ. సర్పంచ్ రవికుమార్ మాట్లాడుతూ ఈ యొక్క నిధులు ఎన్ ఆర్ ఈజీఎస్ ద్వారా 10 లక్షల రూపాయలు మంజూరు కావడం జరిగిందని ఈ యొక్క నిధులతో నిర్మాణం చేపట్టడం జరుగుతుంది అని తెలుపుతూ మరి యొక్క గ్రామంలో అభివృద్ధి విషయంలో అందరూ కూడా పార్టీలకతీతంగా కలిసి రావాలని గ్రామ అభివృద్ధి కోసం పాటుపడుతానని గ్రామ అభివృద్ధి దేంగా పని చేస్తానని తెలపడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి అనూష మరియు గ్రామ ఉపసర్పంచ్ పాలాడి ప్రశాంత్ గ్రామ పంచాయతీ వార్డు మెంబర్లు రవి, లత, సుమిత్ర, మంగమ్మ, నర్సింలు, సుధా, నరసింహా గౌడ్, మరియు మాజీ సర్పంచ్ మరియు మాజీ ఉపసర్పంచ్ మరియు గ్రామ మాజీ వార్డ్ మెంబర్లు గ్రామ డ్వాక్రా మహిళలు మరియు గ్రామ పెద్దలు గ్రామ యువకులు, గ్రామం మహిళాలు తదితరులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది

## ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట భద్రత ఏర్పాట్లు..

### సంగారెడ్డి ప్రభుత్వ మహిళా జూనియర్ కాలేజ్, సెయింట్ ఆంథోని కాలేజ్, ఎస్.వి జూనియర్ కాలేజ్ పరీక్ష కేంద్రాలను సందర్శించిన జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్ ఐపియస్.




సంగారెడ్డి జిల్లా ఫిబ్రవరి 25 నేటి శుభోదయ ప్రతినిధి: జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షల నేపథ్యంలో సంగారెడ్డి ప్రభుత్వ మహిళా జూనియర్ కాలేజ్, సెయింట్ ఆంథోని కాలేజ్, ఎస్.వి జూనియర్ కాలేజ్ పరీక్ష కేంద్రాలను సందర్శించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, అక్కడ ఏర్పాటు చేసిన బందోబస్తు ఏర్పాట్లను, మెడికల్ ఎమర్జెన్సీ టీమ్‌ను, కనీస వసతులు తదితర




అంశాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 163 బి.యన్.యస్.యస్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని, కేంద్రాల పరిసరాల్లో ఎవ్వరూ గుంపులుగా తిరగడానికి అనుమతి లేదని స్పష్టం చేశారు. ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు పరీక్షలు నిర్వహించబడుతున్నందున, పరీక్ష కేంద్రం నుండి 100 మీటర్ల పరిధిలో ఎలాంటి జిరాక్స్ సెంటర్లు తెరిచి ఉంచరాదు అన్నారు.

## ఇంటర్ పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



సంగారెడ్డి, ఫిబ్రవరి 25 నేటి శుభోదయ ప్రతినిధి : ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణను పర్యవేక్షించే క్రమంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య బుధవారం పరీక్షల తొలి రోజున జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల, షాహిన్ జూనియర్ కళాశాలలో కొనసాగుతున్న పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పరీక్షా హాళ్లలో ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాల పనితీరును, పరీక్షల నిర్వహణ విధానాన్ని నిశితంగా పరిశీలించారు. విద్యార్థుల హాజరు వివరాలను ఆరా తీశారు. నిబంధనల ప్రకారం నిర్ణీత సమయంలోనే ప్రశ్నాపత్రాలను తెరిచారా లేదా అన్నది పరిశీలించారు. సీసీటీవీ నిఘా మధ్య ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా పరీక్షలు నిర్వహిస్తున్నారా అనే విషయాన్ని పరిశీలించారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీటి సదుపాయం, మెడికల్ కిట్‌తో ఏఎన్ఎం అందుబాటులో ఉండటం, టాయిలెట్ వసతులు వంటి మౌలిక సదుపాయాలను కూడా పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు



కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పరీక్షలు పూర్తైన వెంటనే ఆన్సర్ షీట్లను తగిన పోలీసు బందోబస్తు మధ్య నిర్దేశిత కేంద్రాలకు సురక్షితంగా తరలించాలని సూచించారు. ఎలాంటి కాపీయింగ్‌కు అవకాశం లేకుండా పూర్తి పారదర్శకతతో, పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ తనిఖీలో సంబంధిత పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ మరియు అధికారులు పాల్గొన్నారు.

## నేటి బాలలే రేపటి శాస్త్రవేతలు..

### మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్..





శేరిలింగంపల్లి నేటి శుభోదయ .. : సైన్స్ ఫెయిర్లు నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో శాస్త్ర, సాంకేతిక పరిశోధనల పట్ల చిన్ననాటి నుంచే ఆసక్తి పెరుగుతుందని మాజీ కార్పొరేటర్ అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమానికి శేరిలింగంపల్లి మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం స్కౌట్స్ , గైడ్స్ లో శిక్షణ పొందిన విద్యార్థులు కార్పొరేటర్ సమక్షంలో పరేడ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ మాట్లాడుతూ.. విద్యార్థులు కూడా తమ పరిశోధనల ద్వారా మానవాళి అభివృద్ధికి పాటుపడేలా కష్టపడాలన్నారు. విద్యావకాశాలు, వసతులు ఎలా ఉన్నా గొప్ప స్థాయికి ఎదగాలన్నారు. అత్యంత పేద కుటుంబంలో పుట్టి చాలా కష్టపడి చదువుకుని రోల్ మోడల్ గా ఎదిగి, ఆ తరువాత దేశానికే రాష్ట్రపతి అయిన డాక్టర్ ఏపిజె అబ్దుల్ కలాం మనందరికి స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుభాష్ చంద్ర రెడ్డి , శేరిలింగంపల్లి మండల విద్యాధికారి వెంకటయ్య , పి.ఆర్.టి.యు టిఎస్ రంగారెడ్డి జిల్లా శాఖ అధ్యక్షులు సామల మహేందర్ రెడ్డి , పాఠశాల ఉపాధ్యాయులు బలవంత రెడ్డి , ఉదయ్ కుమారి , కరుణ , కేశవరెడ్డి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థి విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## కులాల పేరుతో విభేదాలు రేకెత్తించొద్దు

### - కమ్మ మహాజన సంఘం

ఖమ్మం, నేటి శుభోదయ ::: భూదాన్ భూముల అంశంపై ఇటీవల జర్నలిస్టు రఘు కమ్మ సామాజిక వర్గాన్ని లక్ష్యంగా చేసుకుని చేసిన వ్యాఖ్యలు బాధాకరమని కమ్మ మహాజన సంఘం ఒక ప్రకటనలో తెలిపింది. వ్యక్తుల నిర్ణయాలు లేదా ప్రభుత్వ విధానాలపై విమర్శలు చేయడం ప్రజాస్వామ్య హక్కే అయినప్పటికీ, ఒక మొత్తం సామాజిక వర్గాన్ని ప్రస్తావిస్తూ సాధారణీకరణలు చేయడం సమాజంలో అనవసర విభేదాలకు దారితీస్తుందని సంఘం ఆవేదన వ్యక్తం చేసింది. భూదాన్ భూముల్లో అన్ని కులాలకు చెందిన ప్రజలు నివసిస్తున్న వాస్తవాన్ని పక్కనపెట్టి ఒకే వర్గాన్ని టార్గెట్ చేయడం సరైంది కాదని స్పష్టం చేసింది. జర్నలిస్టుగా నిష్పక్షపాత ధోరణి పాటించడం వృత్తి బాధ్యత అని పేర్కొంది. వ్యక్తిగత అభిప్రాయాలను సామాజిక వర్గాలపై మోపడం విలువలతో కూడిన జర్నలిజానికి విరుద్ధమని అభిప్రాయపడింది. ఖమ్మం జిల్లాలో కమ్మ మహాజన సంఘం ఆధ్వర్యంలో నడుస్తున్న హాస్టల్‌లో అన్ని కులాలకు చెందిన విద్యార్థులు చదువుతున్నారని, సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి మేలు చేస్తూ వస్తున్నామని వెల్లడించింది. ఇలాంటి సందర్భాల్లో ఒక వర్గాన్ని అపార్థంగా చిత్రీకరించడం తగదని పేర్కొంది. జర్నలిస్టు రఘు తన వ్యాఖ్యలను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ, భవిష్యత్తులో కులాల పేరుతో విభేదాలు రేకెత్తించే విధంగా ఎవరూ వ్యాఖ్యలు చేయరాదని విజ్ఞప్తి చేసింది. అవసరమైతే సామాజిక వర్గ గౌరవాన్ని దెబ్బతీసే విధంగా చేసిన వ్యాఖ్యలపై చట్టపరమైన చర్యలు తీసుకునే అంశాన్ని కూడా పరిశీలిస్తామని కమ్మ మహాజన సంఘం స్పష్టం చేసింది.

## శానిటేషన్ సిబ్బందికి సన్మానించిన నూతన పాలకవర్గం



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి భీమ్‌గల్ మున్సిపాలిటీ (నేటిశుభోదయ) ఫిబ్రవరి 25.: భీమ్‌గల్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ శానిటేషన్ సిబ్బందిని బుధవారం మున్సిపల్ చైర్మన్ బోదిరే నాగమణి, వైస్ చైర్మన్ సంటి లత సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు సిబ్బంది అందజేస్తున్న సేవలు అభినందనీయం అన్నారు. సిబ్బంది కొత్త పాలకవర్గంతో కలిసి సమన్వయంతో కలిసి పని చేయలని కోరారు. పాలక వర్గం చేపడుతున్న కార్యక్రమలు ప్రజలకు చేరువ అయ్యేందుకు సిబ్బంది సహకరించాలని కోరారు. సిబ్బంది అందరిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ గోపు గంగాధర్, బోదిరే స్వామి, జేజే నర్సింహా, ఇతర కౌన్సిలర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దశదిన కర్మలో నివాళులర్పించిన నాయకులు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరానికి చెందిన బానోత్ భీమ్లా నాయక్ సోదరుడు బానోత్ లక్ష్మణ్ ఇటీవల అకాల మరణం చెందారు. బుధవారం రఘునాథపాలెంలోని సమీపంలో ఉన్న గణేష్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో దశదిన కర్మను కుటుంబ సభ్యులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బహుజన నాయకులు భద్రు నాయక్, దాసరి శ్రీనివాస్, బుడిపుటి రాము, సంఘమేశ్వరావు, జమ్మి వీరబాబు, పాలపాటి మిన్ను, బిందె రమేష్, చింతపల్లి వెంకటేశ్వర్లు కర్మకు హాజరయ్యారు. ఈసందర్భంగా మృతుని చిత్ర పటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు.

## శ్రీ వెంకటేశ్వర భవ్య మందిరానికి శంకుస్థాపన



నారాయణఖేడ్ ఫిబ్రవరి 25 నేటి శుభోదయ ప్రతినిధి: ఖేడ్ లో శ్రీ లలితా దేవి వైభవం ట్రస్ట్ ఆధ్వర్యంలో మార్చి 7వ తేదీ, శనివారం రోజున శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి, శ్రీదేవి, భూదేవి సమేతంగా భవ్య మందిర నిర్మాణానికి శంకు స్థాపన కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ శుభకార్యానికి భక్తులు, నారాయణఖేడ్ పట్టణ ప్రజలు తప్పకుండా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆలయ ట్రస్ట్ సభ్యులు అన్నారు. గోవింద నామస్మరణల మధ్య జరిగే ఈ కార్యక్రమానికి విశేష సంఖ్యలో భక్తులు పాల్గొనాలని అన్నారు.

## తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయాలకు శాశ్వత భవనాలు

### ప్రజలకు గౌరవప్రదమైన సేవలే లక్ష్యం



హైదరాబాద్, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు మరింత సౌకర్యవంతమైన, పారదర్శకమైన పరిపాలన అందించాలనే లక్ష్యంతో తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయాలకు శాశ్వత భవనాలు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార , పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మొదటి దశలో అద్దె భవనాల్లో కొనసాగుతున్న 60 తహసీల్దార్ కార్యాలయాలు, 5 ఆర్డీవో కార్యాలయాలకు ఆధునిక సౌకర్యాలతో శాశ్వత భవనాలు నిర్మిస్తామని



వెల్లడించారు. అలాగే రెండవ విడతలో శిధిలావస్థలో ఉన్న 170 ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయాలను నిర్మిస్తామని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని భవనాలు ఒకే నమూనాలో, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా డిజైన్ చేయనున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో చర్చించి డిజైన్లకు తుది రూపు ఇస్తామని చెప్పారు. తక్కువ ఖర్చుతో ప్రజలకు అత్యుత్తమ సేవలు అందేలా ఈ భవనాల నిర్మాణం ఉంటుందన్నారు. బుధవారం సచివాలయంలో తన కార్యాలయంలో రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులతో మంత్రి పొంగులేటి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో ఎన్ని తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి, శిధిలావస్థ, పాలనకు అనువుగా లేని భవనాలు వివరాలను సేకరించారు. "ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లో కొనసాగడం సరైంది కాదు. ప్రజలకు సేవలందించే కేంద్రాలు గౌరవప్రదంగా ఉండాలి" అన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనకు అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నామని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు, ఏర్పడిన తర్వాత కూడా రెవెన్యూ కార్యాలయాలు ప్రజలకు సౌకర్యవంతంగా లేకపోవడంతోపాటు చాలా వరకు అద్దె భవనాలలోనే కొనసాగుతున్నాయని అన్నారు. గత ప్రభుత్వం ముందుచూపు



లేకుండా, ప్రణాళికాబద్ధత లేకుండా మండలాల పునర్విభజన చేపట్టిందని, కొన్ని మండలాలు రెండు మూడు జిల్లాల పరిధిలోకి వచ్చే విధంగా రూపొందించిందని మంత్రి విమర్శించారు. అనేక కార్యాలయాల్లో కనీస వసతులు లేకపోవడం, సిబ్బంది కొరత తీవ్రంగా ఉండడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడ్డారని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త మండలాలకు అవసరమైన పోస్టులు మంజూరు చేసి పరిపాలనను బలోపేతం చేశామని తెలిపారు. అలాగే ప్రజలకు దూరంగా కలెక్టరేట్‌లను నిర్మించి నిర్వహణను గాలికి వదిలేశారని విమర్శించారు. ఈ సమావేశంలో శాఖ అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ పేదల పక్షపాతి

### భూదాన్ భూములపై ప్రతిపక్షాలు చేస్తున్న ప్రచారంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు




ఖమ్మం, నేటి శుభోదయ ::: వెలుగుమట్ల భూదాన్ భూములపై ప్రతిపక్షాలు చేస్తున్న ప్రచారం పై తీవ్ర స్థాయిలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మండిపడ్డారు. బుధవారం ఖమ్మం నగరంలో గల కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అక్కడ నిజంగా పేదలు ఉంటే ప్రభుత్వం వారికి న్యాయం చేస్తుందని ఆయన అన్నారు. తుమ్మల నాగేశ్వరరావు రాజకీయ జీవితంలో ఎక్కడైనా భూమి కబ్జా చేశారా అని బిఆర్ ఎస్ నాయకులను ప్రశ్నించారు. ఇప్పుడు భూదాన్ భూములను ప్రభుత్వ పరంగా వినియోగిస్తుంది తప్ప ఏ ప్రయివేటు కంపెనీలకో ఒప్పు చెప్పడానికి కాదన్నారు. గత బిఆర్ ఎస్ ప్రభుత్వంలో భూదాన్ భూముల ఆక్రమణ దారులను ఖాళీ చేయించడానికి ప్రయత్నం జరిగిందని, కోర్టు, రెవెన్యూ అధికారులకు ఖాళీ చేయించే హక్కు లేదని తీర్పు ఇచ్చిందని ఆయన చెప్పారు. ఇప్పుడు సీసీఎల్ఏ వారు కోర్టు ఉత్తర్వులు ప్రకారం ఖాళీ




చేయించారని ఆయన తెలిపారు. గతంలో అక్కడ నిర్మాణం చేసుకున్న ఓ పది మంది కోర్ట్ కు వెళ్ళినప్పుడు వారికి స్టే ఇచ్చిందని మిగతా వారికి ఇవ్వలేదని ఆయన అన్నారు. కొంతమంది వ్యక్తులు దళారీలుగా మారి డబ్బులు తీసుకుని గుడిసెలు వేయించారని ఆయన మండిపడ్డారు. కోర్టు స్టే ఇచ్చిన 10 ఇళ్లను వదిలేసి మిగతా ఆక్రమణదారులను ఖాళీ చేయించడం జరిగిందని ఆయన చెప్పారు. భూదాన్ భూమి పంచాయతీ ఇప్పటిది కాదని గత బిఆర్ ఎస్ ప్రభుత్వం నుంచి ఉందన్నారు. గత ప్రభుత్వం లో ఉన్న మంత్రి కూడా ఖాళీ చేయించే ప్రయత్నం చేసింది వాస్తవం కాదా అని ఆయన ప్రశ్నించారు. బిఆర్ ఎస్ నాయకులు వాస్తవాలు తెలుసుకోకుండా రాజకీయం చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మీద బిఆర్ ఎస్ నాయకులు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని వాటిని పట్టించుకోవాల్సిన అవసరం తమకు లేదన్నారు. గత బిఆర్ ఎస్ ప్రభుత్వంలో జరిగిన ప్రక్రియనే ఇప్పుడు జరుగుతుందన్నారు. ఖమ్మం నియోజకవర్గనికి సంబంధించిన వారు అక్కడ 40 మంది కూడా లేరన్నారు. నిజమైన పేదలను గుర్తించి వారికి తప్పకుండా న్యాయం చేస్తామని ఆయన తెలిపారు. భూదాన్ భూములకు వ్యవహారానికి సంబంధించి కేటీఆర్ వస్తున్నారని బిఆర్ ఎస్ నాయకులు చెప్తున్నారని వారి మాటలు విని కేటీఆర్ వస్తే అబాసుపాలు అవుతారని ఆయన అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ, డిసిసి మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహ్రా, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతరావు, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పుచ్చలకాయల వీరభద్రం, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, బాలగంగాధర్ తిలక్,తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రం లో ప్రతి 30 కిలోమీటర్ల పరిధిలో కిడ్నీ బాధితుల కోసం డయాలసిస్ సెంటర్లను

### రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ




హైదరాబాద్ ఫిబ్రవరి 25 నేటి శుభోదయ ప్రతినిధి : టోలి చౌక్ లో ఎస్ ఏ పి కిడ్నీ పొడిగింపు సెంటర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి లోని అన్ని విభాగాలను పరిశీలించారు. ఆసుపత్రి లో



చికిత్స పొందుతున్నవారితో ఆత్మీయంగా పలకరించారు. ఆధునికంగా ఏర్పాటు చేసిన కిడ్నీ సెంటర్ నిర్వాహకులను మంత్రి దామోదర్రాజనర్సింహ అభినందించారు. ప్రభుత్వం కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా ఉచితంగా వైద్య సేవలఅబ అందిస్తున్నామని వెల్లడించారు. రాష్ట్రం లో ప్రతి 30 కిలోమీటర్ల పరిధిలో కిడ్నీ బాధితుల కోసం డయాలసిస్ సెంటర్లను ప్రభుత్వం ఉచితంగా ఏర్పాటు చేసిందన్నారు. ప్రభుత్వం విద్య,వైద్య రంగాలను ఎంతో ప్రోత్సహిస్తుందన్నారు మంత్రి దామోదర్ రాజనర్సింహ. ఈ కార్యక్రమంలో సాప్రా ఆసుపత్రి చైర్మన్ నియాజ్ ఖాన్, ప్రముఖ నెప్రాలజిస్ట్ డా.షోయబ్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ సిబ్బందితో మురికి కాలువల శుభ్రత




నారాయణఖేడ్ ఫిబ్రవరి 24 నేటి శుభోదయ ప్రతినిధి: ఖేడ్ పట్టణం లోని బుధవారం నాడు 2, 5, 10, 13, 14 వార్డులలో మున్సిపాలిటీ సిబ్బంది మురికి కాలువల్లోని చెత్తను తొలగించారు. శానిటేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం, 10.వ వార్డు లోని మురికి ని ట్రాక్టర్ల ద్వారా డంపింగ్ యార్డుకు తరలించారు. మున్సిపల్ చైర్మన్ నగేష్ కుమార్ షేట్కార్,ఖేడ్ మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్ ఆదేశాల మేరకు ఈ పనులు జరుగుతున్నాయని, పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి ఇంటి యజమానులు సహకరించాలని ఆయన కోరారు. చెత్తను మున్సిపాలిటీ సిబ్బంది తెచ్చిన చెత్తబుట్టలో వేయాలని, వార్డులో ఏవైనా సమస్యలుంటే వెంటనే అధికారులకు తెలియజేయాలని అన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన మున్సిపల్ నూతన చైర్మన్ వైస్ చైర్మన్, కౌన్సిలర్లు



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి భీంగల్ మున్సిపాలిటీ (నేటిశుభోదయ) ఫిబ్రవరి 25.: భీంగల్ పట్టణంలో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్ పర్సనుగా బొదిరె నాగమణి స్వామి, వైస్ చైర్మనుగా సంటి లత నర్సయ్యలు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ గోపు గంగాధర్ చైర్మన్ చే తొలి సంతకం చేయించారు. ఈ కార్యక్రమనికి రాష్ట్ర విత్తనాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చర్జి ముత్యాల సునీల్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పాలకవర్గ సభ్యులను సన్మానించారు. చైర్ పర్సన్ నాగమణి మాట్లాడుతూ భీంగల్ పట్టణ అభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా పనిచేస్తామని తెలిపారు. మున్సిపల్ ఎన్నికలలో ఇచ్చిన హామీల మేరకు పట్టణంలో నెలకొని ఉన్న సమస్యలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పరిష్కరిస్తామని, నిలిచి పోయిన 100 పడకల ఆసుపత్రి పనులన్ని పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని అన్వేష్ రెడ్డి, సునీల్ కుమార్ లు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్డీసీసీ వైస్ చైర్మన్ రమేష్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ పాలెపు నర్సయ్య , కౌన్సిలర్లు పర్స కుశలత అనంతరావు, ఆరెపల్లి శ్రీజనాగేంద్రబాబు, తోట సతీష్, సందీప్, సంగ్య నాయక్, అంజుమ్ ఆలీ, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కన్నె సురేందర్, మల్లెల లక్ష్మణ్, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వెలుగుమట్ల భూదాన్ భూములపై చర్యలు పూర్తిగా చట్టబద్ధం

### ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### రూ. 250 కోట్ల విలువైన ప్రభుత్వ ఆస్తి రక్షణ

### వెలుగుమట్ల భూదాన్ భూములపై పత్రికా ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, నేటి శుభోదయ ::: వెలుగుమట్ల గ్రామ సర్వే నం. 147, 148, 149 లోని భూదాన్ భూములపై జిల్లా యంత్రాంగం చేపట్టిన కూల్చివేతలు, స్వాధీనం చర్యలు పూర్తిగా చట్టబద్ధమైన వని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 31 ఎకరాల 7 గుంటల భూదాన్ భూమి ఆక్రమణలో ఉండగా, సంబంధిత భూమి మొత్తం విలువ సుమారు 250 కోట్లకు పైగా ఉంటుందని, భూదాన్ బోర్డు భూమిని సిసిఎల్ఏ, హై కోర్ట్ ఆదేశాల మేరకు ప్రభుత్వం స్వాధీనంలోకి తీసుకోవడం ద్వారా భారీ స్థాయిలో ఆస్తిని రక్షించగలిగామని కలెక్టర్ తెలిపారు. ఫిబ్రవరి 24 నాడు నిర్వహించిన కూల్చివేతలపై తెలంగాణ హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేయగా, కోర్టు దానిని తిరస్కరించినట్లు కలెక్టర్ తెలిపారు. భూదాన్ యజ్ఞ బోర్డు, రెవెన్యూ శాఖ సమగ్ర విచారణలో నకిలీ పత్రాలు, అక్రమ కేటాయింపులు వెలుగు చూశాయని, ఇప్పటికే పలువురిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. హైకోర్టు స్టే ఉన్న నిర్మాణాలను మినహాయించి మిగిలిన భూమిని ప్రభుత్వం స్వాధీనం లోకి తీసుకున్నట్లు తెలిపారు. స్వాధీనం చేసుకున్న భూమిని భవిష్యత్ ప్రజా అవసరాలకు ఉపయోగిస్తామని, ఇండ్లు కోల్పోయిన వారిలో అర్హులైన స్థానిక పేదలకు ప్రభుత్వం తగు విధంగా న్యాయం చేయడానికి చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

## గుల్మోహార్ పార్క్‌లో ఘనంగా పతంజలి ఉచిత యోగా 8వ వార్షికోత్సవం..



శేరిలిగంపల్లి నేటి శుభోదయ ..: గుల్మోహార్ పార్క్ కాలనీలోని పార్కులో గత 8 ఏళ్లుగా కొనసాగుతున్న పతంజలి ఉచిత యోగా తరగతుల వార్షికోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా సుమారు 100 మంది యోగా అభ్యాసకులు, రాష్ట్ర, వెస్ట్ జోన్ హైదరాబాద్ జిల్లా ప్రతినిధులు పాల్గొని హోమం, మంత్రోచ్చారణలతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ వివరాలను యోగా గురువులు నూనె సురేందర్ , వెంకటేష్ లు తెలియజేశారు.యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం ?ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర భారత్ స్వాభిమాన్ సమితి సంఘటనా కార్యదర్శి నందనం కృపాకర్ మాట్లాడుతూ.. నిత్యం యోగా చేయడం వల్ల శరీరంలోని అంతర్గత ,బాహ్య అవయవాలు దృఢంగా మారుతాయని పేర్కొన్నారు. యోగా ద్వారా మానసిక ప్రశాంతత లభించడమే కాకుండా ఆయుష్షు పెరుగుతుందని ఆయన వివరించారు. రాబోయే 9వ వార్షికోత్సవం నాటికి వివిధ వార్డులలో కనీసం 50 యోగా తరగతులను ప్రారంభించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర పతంజలి అధ్యక్షులు శ్రీధర్, బి ఎస్ టి ఉపాధ్యక్షులు శివకుమార్, రాజేంద్ర చారి, భరత్, యోగా గురువు స్నేహ మరియు సీనియర్ అభ్యాసకులు రాజేంద్ర ప్రసాద్, సాయినాథ్, ప్రేమ్ చంద్, అన్నపూర్ణ, లక్ష్మి, గాయత్రి, విజయ, రమ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి భీంగల్ మున్సిపాలిటీ (నేటిశుభోదయ) ఫిబ్రవరి 25.: భీంగల్ పట్టణంలోని గత ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ పాలకవర్గం అభ్యర్థులు ఎనిమిదో వార్డులో గల సీసీ రోడ్డు నిర్మాణ పనులను బుధవారం మున్సిపల్ చైర్ పర్సన్ బొదిరె నాగమణి స్వామి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ బాల్కొండ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ ప్రత్యేక చొరవతో పట్టణంలో టీయు ఎఫ్ఐడీసీ పథకం ద్వార 11 కోట్లు 50లక్షలు మంజూరైన నిధుల్లో భాగంగా పట్టణంలో వివిధ వార్డులలో సీసీ రోడ్లు మరియు సీసీ డ్రైనేజీల నిర్మాణం కల్వర్టులు, బీటీ రోడ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అందులో భాగంగానే ఈ రోజు 8వ వార్డులో సీసీ రోడ్ల పనులు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. పట్టణంలో అన్ని వార్డులలో నిర్మించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సంటి లతనర్సయ్య, వార్డ్ కౌన్సిలర్ సందీప్.11వ వార్డ్ కౌన్సిలర్ సంగ్యనాయక్, పాలెపు గంగాధర్, సాయిబాబ, మున్సిపల్ ఏఈ సుకుమర్ ఎనిమిదో వాడు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రామోజీ ఫిలిం సిటీ లో ఏరీష్ ఆగ్రో ప్రోడక్ట్ లాంచ్ ఉత్సవ్

### రబీ పంటల ఉత్పధకతను పెంచడం ప్రధాన ఉద్దేశం

### సి ఎం డి డాక్టర్ రాహుల్ మిర్చాందాని




షాద్‌నగర్ నియోజకవర్గ నెటి శుభోదయ ప్రతినిధి ఫిబ్రవరి 25, : రామోజీ ఫిలిం సిటీ లో ఎరిస్ ఆగ్రో ప్రోడక్ట్ లాంచ్ ఉత్సవం ఎంతో ఘనంగా నిర్వహించారు. హైదరాబాదులోని రామోజీ ఫిలిం సిటీలో గురువారం రామోజీ ఫిలిం సిటీ లో ఆగ్రో ప్రోడక్ట్ లాంచ్ ఉత్సవాన్ని ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సి ఎం డి డాక్టర్ రాహుల్ మిర్చాందాని మాట్లాడుతూ ఎరిస్ ఆగ్రో నిర్వహించిన రబీ ప్రోడక్ట్ లాంచ్ ఉత్సవ్ 2026 కార్యక్రమం ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. రబి పంటల ఉత్పాదకతను పెంచడం, నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, స్థిరమైన వ్యవసాయం ఆక్వారంగాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా నూతన ఉత్పాదకాలైన



ఆగ్రోమిన్ మ్యాక్స్ హెచ్ డి, ఎరిస్ ప్రో లిక్విడ్, ఏరిష్ ట్రిలియాన్,ఏరీస్ సిలిక, ఏరియల్ మల్టీప్రో, ఎరిశౌర్య ప్లస్ బ్యాటరీ, ఫెర్టిలైజర్ బ్రాడ్ మాస్టర్, వేర్ ఇస్ సాయిల్ టెస్ట్ కిట్, నేడు ఆవిష్కరించబడ్డాయి అని తెలిపారు.సీఎం డి డాక్టర్ రాహుల్ మిర్చందాని తెలిపారు. ఏరీస్ ఆగ్రో లిమిటెడ్ సంస్థ రైతుల అభివృద్ధి కోసం, నూతన ఉత్పత్తిలు, నూతన టెక్నాలజీ, అందించడంలో తన సమర్థత మరోమారు వెల్లడించింది అన్నారు. ఈ కొత్త ఉత్పత్తులు రవి సీజన్ లో పోషక లోపాలు నివారించి అత్యధిక దిగుబడు లు సాధించేందుకు సహాయపడతాయని, సంస్థ ఎక్సిక్యూటివ్ డైరెక్టర్ జయప్రదీప్ సుబ్రహ్మణ్యన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి అవదా ని, టీ నాగేశ్వరరావు, ఎన్ రత్తయ్య, డీలర్లు, ఏరీస్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యంగా యువకుడు బలి





నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి భీంగల్ పట్టణం(నేటిశుభోదయ)ఫిబ్రవరి25.: భీంగల్ పట్టణ ప్రాంతా పరిధిలో విషాద ఘటన చోటు చేసుకుంది. పల్లికొండ గ్రామనికి చెందిన గంగం అజయ్(21) ఆసుపత్రిలో మృతి చెందడం స్థానికంగా కలకలం రేపుతుంది. వైద్యుల నిర్లక్ష్యమే తమ కుమారుడి ప్రాణలు తీసిందని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. అతను కొన్ని రోజుల నుండి తీవ్రమైన చెవి నొప్పితో పాటు చెవిలో నుంచి చీము కారుతున్న సమస్యతో అజయ్ జిల్లాలోని ద్వారక ప్రవేట్ ఆసుపత్రిలో చికిత్స కోసం చేరినట్లు సమాచారం. అయితే సరైన సమయంలో సరైన వైద్యం అందకపోవడంతో పరిస్థితి విషమించిందని బంధువులు వాపోతున్నారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు ఇంకా వెలుగులోకి రావాల్సి ఉందని స్థానికులు తెలిపారు.

## వేసవిలో తాగునీటి సమస్యలు తీర్చండి

### ఏపీడి చలపతిరావు దిశానిర్దేశం.



ఏన్కూర్, (నేటి శుభోదయ):: ఏన్కూరు మండల కేంద్రంలోనిఎంపీడీవో కార్యాలయంలో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఏపీడి చలపతిరావు ఈజీఎస్ పనుల పురోగతిని సమీక్షించి, వేసవికాలంలో త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని గ్రామపంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఉపాధి హామీ పథకాల అమలులో పారదర్శకత, వేగం పెంచాలని దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ఎంపీడీవో పల్లి భాగ్యశ్రీ, ఎంపీఓ జీవీఎస్ నారాయణ, ఏపీఓ సూరయ్య, మిషన్ భగీరథ ఏఈ రోహిత్, నాగకిషోర్, ఏఈ సూర్యనారాయణ, పీఆర్ ఏఈ అనూష, గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్లు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెల్ల దోమ సోకిన ఆయిల్ ఫామ్ తోటలను పరిశీలించిన ఉద్యాన అధికారులు

ఖమ్మం, సత్తుపల్లి, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా, సత్తుపల్లి మండలంలోని గంగారం, మేడిశెట్టి వారి పాలెం, వేంసూర్ మండలంలోని ఎర్రగుంటపాడు, రాయుడుపాలెం గ్రామాలలోని సర్పిలాకర తెల్ల దోమ సోకిన ఆయిల్ ఫామ్ తోటలను పరిశీలించిన ఖమ్మం జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి మధుసూదన్, ఉద్యాన సాంకేతిక అధికారి అనిత శ్రీ, ఆయిల్ ఫెడ్ జిల్లా మేనేజర్ శంకర్



తదితరులు పాల్గొన్నారు. పామాయిల్ తోటలకు సోకిన రోగ భాగాలను పరిశీలించి, రైతులకు తగు నివారణ చర్యలు



తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఉద్యాన అధికారి శ్రావణి, రైతులు పాల్గొన్నారు.

### ఆయిల్ పామ్ పంటపై సర్పిలాకర తెల్ల దోమ దాడి -- రైతులకు సూచనలు

ఆయిల్ పామ్ పంటలో ఇటీవలి కాలంలో సర్పిలాకర తెల్ల దోమ, పురుగు దాడి కనిపిస్తున్నది. ఈ పురుగులు ఆకుల దిగువ భాగంలో నివసిస్తూ రసం పీల్చడం వల్ల ఆకులు పసుపు రంగులోకి మారి, మొక్కల పెరుగుదల తగ్గుతుంది. అదేవిధంగా తేనె వంటి పదార్థాన్ని విడుదల చేయడం వల్ల ఆకులపై నల్లటి పొర ఏర్పడి కిరణసంయోగం తగ్గి దిగుబడిపై ప్రతికూల ప్రభావం చూపుతుంది.



**లక్షణాలు.**

ఆకుల దిగువ భాగంలో చిన్న తెల్ల ఈగలు గుంపులుగా కనిపించడం, ఆకులు పసుపు రంగులోకి మారి ముడుచుకోవడం, ఆకులపై నల్లటి పొర ఏర్పడటం, మొక్కల పెరుగుదల మందగించడం.

**నివారణ చర్యలు.**

పొలంలో కలుపు మొక్కలను తొలగించి శుభ్రత పాటించాలి, పసుపు స్టిక్కీ ట్రాప్‌లు ఏర్పాటు చేయాలి. తీవ్ర దాడి ఉన్నప్పుడు ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి.లీ లేదా థియామెథోక్సామ్ 0.25 గ్రా లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి. (ఉద్యాన అధికారుల సూచన మేరకు మాత్రమే) జీవ నియంత్రణ కోసం వేప నూనె 10000 పిపిఎం 1.5 మి.లీ లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి. రైతులు ఆయిల్ పామ్ తోటలను తరచుగా పరిశీలిస్తూ తెల్ల ఈగ లక్షణాలు కనిపించిన వెంటనే పై నివారణ చర్యలు చేపట్టాలి. అవసరమైన సాంకేతిక సూచనల కోసం సమీప ఉద్యాన శాఖ అధికారులను సంప్రదించాలి.

## అలంకారప్రాయంగా క్రీడా ప్రాంగణాలు

("ఏనిగండ్ల శ్రీనివాస్ రావు" సీనియర్ జర్నలిస్టు) ఖమ్మం , నేటి శుభోదయ ::: గ్రామీణ, పట్టణ, నగర ప్రాంతాల్లోని యువత కోసం, క్రీడలను ప్రోత్సహించే ఉద్దేశంతో, దేహదారుఢ్యం కోసం, క్రీడా ప్రాంగణాలు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేశారు. పాఠశాలలు, ప్రభుత్వ ఖాళీ స్థలాల్లో ఏర్పాటు చేసిన ఈ మైదానాల్లో వాలీబాల్, ఖో-ఖో, కబడ్డీ వంటి క్రీడలకు అవసరమైన సదుపాయాలు కల్పించారు ఈ ప్రాంగణాలు ప్రస్తుతం నిర్వహణ లోపంతో పిచ్చి మొక్కలతో నిండిపోయి, అలంకారప్రాయంగా మారాయి. చాలా క్రీడా ప్రాంగణాల్లో క్రీడా పరికరాలు లేకపోవడం, మరమ్మతులు చేపట్టకపోవడంతో ఇవి నిరుపయోగంగా మారాయి. గ్రామాల్లో స్థలాల కొరత కారణంగా స్మశాన వాటికల పక్కన, లేదా నివాస




ప్రాంతాలకు దూరంగా వీటిని ఏర్పాటు చేశారు. ఖమ్మం నగరంలో క్రీడా ప్రాంగణాలను పరిశీలిస్తే నిర్వహణ లోపంతో నేడు అలంకార ప్రాయంగామారాయి. కార్పొరేషన్ పరిధిలో ఉన్న నగరపాలకు సంస్థకు చెందిన స్థలాలను అన్యాక్రాంతం, ఆక్రమణలకుగురి కాకుండా కాపాడే లక్ష్యంతో కూడా పట్టణ ప్రగతి నిధులతో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేశారు. నగరంలోని వివిధ ప్రాంతాల్లో




రమారమి కోటి రూపాయల ఖర్చుతో 27 క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేశారు ఆయా ప్రాంగణాల్లో బాస్కెట్ బాల్, వాలీబాల్ బ్యాడ్మింటన్ కోర్టులు వేసి వాటికి అవసరమైన క్రీడా పరికరాలను ఏర్పాటు చేశారు మొదట్లో క్రీడాకారులు రావడం వాటిలో ఆడటం వంటి కార్యక్రమాలు నిర్వహించినప్పటికీ ఆ తరువాత ఆట వస్తువుల బాధ్యతలను ఎవరు తీసుకోవాలన్న సమస్య రావటంతో దానిని ఎవరూ పట్టించుకోకపోవడంతో కొన్ని ప్రాంగణాల్లో వస్తువులు దొంగల పాలు కాగా మరికొన్ని ప్రాంతాల్లో అవి కాస్త నిరుపయోగంగా మారాయి సుందరయ్య నగర్ గోళ్ళపాడు కాలువ మీద ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణంలోని పరికరాలు ఒక్కటి కూడా కనిపించకుండా పోయాయి. శ్రీనివాస నగర్ ఎస్వీఎం స్కూలు వద్ద ఏర్పాటుచేసిన ప్రాంగణాన్ని పూర్తిగా మూసివేశారు. ఇక్కడ ఏర్పాటు చేసిన వస్తువులు త్రుప్పు పట్టి పోయాయి టేకులపల్లి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు వెళ్లే దారిలో ఏర్పాటుచేసిన మైదానంలో ఒక్క వస్తువు కూడా కంటికి కనిపించడం లేదు. ఇలా నగరంలోని మెజార్టీ క్రీడా ప్రాంగణాలు నిరుపయోగంగా మారి పడావు పడ్డాయి. ఒక్కో క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేసేందుకు మూడు లక్షల రూపాయల నుంచి 5 లక్షల వరకు ఖర్చు చేశారు ఏర్పాటు చేసిన అనంతరం అధికారులు వాటి వైపు కన్నెత్తి చూడకపోవటంతో అక్కడి క్రీడా వస్తువులు చోరీకి గురికాగా మరికొన్ని ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన బోర్డులు స్వాగత ద్వారాలుగా మిగిలిపోయాయి మరికొన్ని ప్రాంతాల్లో వాటి చుట్టూ ఫెన్సింగ్ వేయకపోవడంతో వాటికి దగ్గరలో ప్రైవేటు స్థలాలు ఉన్న వ్యక్తులు ఆక్రమించుకునేందుకు తమ వంతు ప్రయత్నాలు ప్రారంభించారు. ఒకవైపు క్రీడా వస్తువులు లేకపోవడం మరోపక్క వాటి నిర్వహణ పర్యవేక్షణ పై నగరపాలకంలో ప్రత్యేక యంత్రాంగం లేకపోవడంతో అవి నిరుపయోగంగా మారాయి.

## బాలాజీ పౌల్ట్రీఫామ్‌లోగంజాయి పట్టివేత

### ముగ్గురు రిమాండ్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ ఎ. బాలరాజు,





షాద్నగర్ నియోజకవర్గ నేటి శుభోదయ ప్రతినిధి ఫిబ్రవరి 25: షాద్ నగర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గంజాయి అక్రమ రవాణాపై అధికారులు కఠిన చర్యలు చేపట్టారు. ఫరూక్ నగర్ మండలం చింతగూడ గ్రామ పరిధిలోని శ్రీ బాలాజీ పౌల్ట్రీ ఫామ్‌లో టికెదార్‌గా పనిచేస్తున్న బీహార్ రాష్ట్రానికి చెందిన ఆత్మ మహతో తన స్వరాష్ట్రం నుంచి గంజాయి తెచ్చి, చిన్న చిన్న ప్యాకెట్లుగా తయారు చేసి బూర్గుల, కాశిరెడ్డిగూడ, చింతగూడ, బాలానగర్, షాద్ నగర్ పరిసర ప్రాంతాల్లోని ఫ్యాక్టరీల్లో పనిచేస్తున్న కార్మికులను లక్ష్యంగా చేసుకుని విక్రయిస్తున్నట్టు సమాచారం అందింది.పక్కా సమాచారంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రంగారెడ్డి డివిజన్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందం 24 ఫిబ్రవరి సాయంత్రం దాడులు నిర్వహించింది. ఈ సందర్భంగా ఆత్మ మహతోను అదుపులోకి తీసుకుని అతని వద్ద నుంచి 1.7 కిలోల ఎండు గంజాయి స్వాధీనం చేసుకుంది. ఈ అక్రమ వ్యాపారంలో సహకరిస్తున్న బీహార్‌కు చెందిన సుశీల్ కుమార్, ప్రేమ్ రామ్‌లను కూడా అధికారులు అరెస్టు చేశారు. అనంతరం ముగ్గురిని షాద్ నగర్ ఎక్సైజ్ స్టేషన్‌కు అప్పగించగా, కోర్టు ఆదేశాల మేరకు 25 ఫిబ్రవరి న రిమాండ్‌కు తరలించారు. ఈ దాడుల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ ఎ. బాలరాజు, ఎస్సై కె. వెంకటేశ్వర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## పర్యావరణపరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి




ఇబ్రహీం పట్నం ఫిబ్రవరి 25(నేటి శుభోదయ): పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలని లయన్స్ క్లబ్ ఏ యూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ నాగోల్ బ్రాంచ్ మేనేజర్ మహేష్ తూర్పు టీ అన్నారు. ఇబ్రహీం పట్నం బోంగ్లుళూరు లోనిర్వహించిన ఇంటర్ నేషనల్ లయన్స్ క్లబ్ వార్షిక సమావేశంలో 200 మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలని వారు పేర్కొన్నారు. పచ్చని చెట్లు ప్రగతికి మెట్లని.. మొక్కలు పెంచడం ద్వారా భవిష్యత్ తరాల వారికి ఎంతో ఉపయోగపడతాయని గుర్తు చేశారు. విద్యార్థులు పాఠశాల ఆవరణలో నాటిన మొక్కలను సంరక్షించాలని సూచించారు.

## విద్యార్థికి కానిస్టేబుల్ శంకర్ సాయం





ఏన్కూర్, (నేటి శుభోదయ):: ఏన్కూర్ మండల కేంద్రంలోని గురుకుల కళాశాల పరీక్షా కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ శంకర్ సమయోచితంగా స్పందించారు. పరీక్ష ప్రారంభానికి కొద్దిసమయం మాత్రమే మిగిలి ఉండగా ఒక విద్యార్థి కేంద్రానికి చేరుకోగా, పరిస్థితిని గమనించిన ఆయన విద్యార్థిని వెంటనే పరీక్షా హాలుకు చేరేలా మార్గనిర్దేశం చేశారు. దీంతో విద్యార్థి సమయానికి పరీక్ష రాయగలిగాడు.కానిస్టేబుల్ శంకర్ చూపిన చొరవను అక్కడున్న తల్లిదండ్రులు అభినందిస్తూ, పరీక్షల నిర్వహణలో పోలీస్ సిబ్బంది సహకారం అభినందనీయమని పేర్కొన్నారు.

## దళిత కుటుంబంపై దారుణం

## శిశువు మృతి ఘటనపై ఎమ్మార్పీఎస్ ఆగ్రహం



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఫిబ్రవరి 25:): నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో ఆరు రోజుల క్రితం చోటుచేసుకున్న దారుణ ఘటన తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. చాకలి కులానికి చెందిన గణేష్ కుటుంబ సభ్యులు చంద్రమ్మ, మౌనిక మల్లన్న గుడి దర్శనానికి వెళ్లిన సందర్భంగా, అదే గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు కుల వివక్షతో వారిని అడ్డగించి దాడి చేసినట్లు సమాచారం. ఈ దాడిలో రెండు నెలల పసికందు మృతి చెందడం అత్యంత విషాదకరం మరియు ఖండనీయం. బాధ్యులపై హత్య కేసు నమోదు చేసి తక్షణమే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ తరఫున డిమాండ్ చేస్తున్నాం. తెలంగాణ రాష్ట్రంలో దళితులపై దాడులు రోజురోజుకు పెరుగుతున్నాయన్న ఆందోళన వ్యక్తమవుతోంది. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుని బాధిత కుటుంబానికి తక్షణ న్యాయం చేయాలి. దోషులను కఠినంగా శిక్షించి బాధితులకు రక్షణ కల్పించాలని ఎమ్మార్పీఎస్ విజ్ఞప్తి చేస్తోంది.బోర్ర రవి మాదిగ ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా మాజీ అధికార ప్రతినిధి బాలాపూర్ మండల్ ఇన్‌చార్జ్ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మస్కూరి సుధాకర్

## వార్డు సభ్యుల శిక్షణ మూడో రోజు ఉత్సాహంగా కొనసాగింపు






కేశంపేట, నేటి శుభోదయ: మూడవ రోజు వార్డు సభ్యుల శిక్షణ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఇందులో ఆరోగ్య శాఖ ఎంపీహెచ్డబ్ల్యూ శ్రీనివాసు మరియు ఎంజిఎన్ఆర్ఇజిఎస్ ఏపీవో అజీజ్ తమ శాఖల ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై వార్డు సభ్యులకు విపులంగా అవగాహన కల్పించారు. గ్రామాల్లో ఆరోగ్య సేవలు మెరుగుపరచడం, ఉపాధి హామీ పనుల అమలు, ప్రజలకు అందుతున్న ప్రయోజనాలపై వివరించారు. అదేవిధంగా జీ రవి చంద్ర కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ట్రైనర్లు జగన్, రమాదేవి, అశోకు శిక్షణ తరగతులు నిర్వహించి వార్డు సభ్యుల బాధ్యతలు, గ్రామాభివృద్ధి కార్యక్రమాల అమలు, ప్రజల సమస్యల పరిష్కారంపై మార్గదర్శనం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న వార్డు సభ్యులు తమ సందేహాలను అడిగి స్పష్టత పొందారు. అధికారులు సేవాభావంతో పని చేసి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.

## ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభోత్సవం చేసిన షాద్నగర్ ఎమ్మెల్యే





**పేదోడి కళ్ళల్లో ఆనందమే లక్ష్యం**

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**దాన్ సింగ్ తండాలో సర్పంచ్ గబ్రు చౌహాన్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభం**

**నూతన ఇంటి గృహప్రవేశానికి సర్పంచ్ గబ్రు చౌహాన్ రూ.11,000/- ఆర్థిక సాయం అందజేత**

**పాల్గొన్న మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జంగ నరసింహ**

షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఫిబ్రవరి 25: షాద్నగర్ నియోజకవర్గం నందిగామ మండల పరిధిలోని చాకలి దాని గుట్ట తండాలో ప్రతి పేదవాడికి సొంతింటి కల నిజం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. నందిగామ మండలంలోని సిడి తాండ గ్రామపంచాయతీ పరిధిలోని దాన్ సింగ్ తండాలో సర్పంచ్ గబ్రు చౌహాన్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరై ప్రారంభించారు.నూతన ఇంటి గృహప్రవేశానికి సర్పంచ్ గబ్రు చౌహాన్ రూ.11,000/- ఆర్థిక సాయం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పేద ప్రజల సొంతింటి కల ప్రజా ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో సాధ్యమైందని అన్నారు.నిరుపేద ప్రజలు ఆత్మగౌరవంతో జీవించే విధంగా ప్రభుత్వం అందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నదని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తులసి రామ్ నాయక్,మాజీ ఎంపీటీసీలు చంద్రపాల్ రెడ్డి,కుమారస్వామి గౌడ్,ఉప సర్పంచ్ రవీందర్ నాయక్,మాజీ సర్పంచ్ రాజు,వార్డ్ సభ్యులు నందిగామ మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు, వార్డ్ సభ్యుడు శ్రీను నాయక్, జటావత్ రాజేష్ నాయక్, జటావత్ మాధవి లక్ష్మణ్ నాయక్,బుజ్జి శంకర్ నాయక్, మూడవత్ శాంతి శ్రీనివాస్, మేగావత్ నాగేష్ నాయక్, మెగావత్ పత్తి శ్రీను, తండావాసులు తదితరులు భారీగా పాల్గొన్నారు.

## క్లిష్టమైన ఆపరేషన్ల నిలయంగా పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి

**జిల్లా ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ కే శ్రీధర్**




మంథని/పెద్దపల్లి, ఫిబ్రవరి -25 నేటి శుభోదయ:: పెద్దపల్లి పట్టణానికి చెందిన 45 సంవత్సరాల ఒక మహిళ గర్భసంచి లో పెద్ద గడ్డ ఉండడం తీవ్రమైన కడుపు నొప్పి, రక్త స్రావం తో పెద్దపల్లి మాతా శిశు కేంద్రంలో సంప్రదించడం జరిగింది. డ్యూటీ లో వున్న డాక్టర్ రవళిక అవసరమైన పరీక్షలు చేసి పేషెంట్ ను రెండు రోజుల క్రితం అడ్మిట్ చేయడం జరిగింది. సదరు పేషెంట్ కు బుధవారం విజయవంతంగా శస్త్ర చికిత్స నిర్వహించి దాదాపు 2.5 కేజీల గడ్డను చాలా నైపుణ్యం తో తీయడం జరిగింది. ఈ ఆపరేషన్ లో పాల్గొన్న వైద్య బృందం డాక్టర్ అనసూయ, డాక్టర్ రామం మరియు ఆసుపత్రి సూపరింటెండెంట్ గారు కూడా స్వయంగా పాల్గొన్నారు. దీనితో పాటు గ్రామం రానాపూర్ మండలం పాలకుర్తి చెందిన ఒక 25 సంవత్సరాల మహిళకు పీసీఓడీ సమస్యతో ప్రెగ్నెన్సీ రావడం లేదు అని బాధపడుతూ7 పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించగా , సదరు పేషెంట్ కి బుధవారం లాప్రోస్కోపిక్ పద్ధతిలో ట్యూబ్స్ యొక్క పని తనాన్ని పరిశీలించి ఒవేరియన్ డ్రిల్లింగ్ లాప్రోస్కోపిక్ పద్ధతి ద్వారా లాప్రోస్కోప్ సర్జన్ డాక్టర్ అమర సింహ రెడ్డి శస్త్ర చికిత్స చేయడం జరిగింది. ఈ ఆపరేషన్ లో పాల్గొన్న వైద్య బృందం డాక్టర్ సాయి ప్రసాద్ మరియు డాక్టర్ భవాని లు పాల్గొన్నారు. ఈ ఆపరేషన్ వల్ల సదరు పేషెంట్ కు ప్రెగ్నెన్సీ వచ్చే అవకాశాలు చాలా మెరుగు పడుతాయి. రెండు క్లిష్టతరమైన ఆపరేషన్లు చేసిన వైద్య బృందాలను ఆపరేషన్ థియేటర్ స్టాఫ్ లను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. ఇలాంటి క్లిష్టతరమైన ఆపరేషన్లు పెద్దపల్లి ప్రభుత్వాసుపత్రిలో జరుగుతున్నాయి కావున పెద్దపల్లి ప్రజలు ఇలాంటి సేవలు ఉపయోగించుకోవాలి అని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## అన్నా ఆశీర్వదించు..

**మాజీ ఎమ్మెల్యే బక్కని ఆశీస్సులు పొందిన మున్సిపల్ చైర్మన్ బసవేశ్వర్**

**షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులును కలిసిన షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బస్వం..**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఫిబ్రవరి 25: రాజకీయాలకు అతీతంగా ప్రముఖులను కలుసుకొని ఆశీర్వాదాలు తీసుకుంటున్నారు షాద్ నగర్ పట్టణ నూతన మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బసవేశ్వర్. ఇటీవల షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికైన అగ్గనూర్ బస్వం షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు ను ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి ఆశీస్సులు పొందారు. అన్న ఆశీర్వదించండి మీ సహాయ సహకారాలు సూచన సలహాలు ఎల్లవేళలా తన పాలకవర్గానికి రాజకీయాలకు అతీతంగా ఉండాలని ఈ సందర్భంగా కోరారు. షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బస్వంను మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు శాలువా కప్పి సత్కరించారు. అలాగే కౌన్సిలర్లు మురళి మోహన్ అప్పి, పెంటయ్య లను కూడా సన్మానించారు

## శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లికి సారే సమర్పించిన యాదగిరిగుట్ట ఆర్యవైశ్య నాయకులు



గజ్వేల్ 24 ఫిబ్రవరి 2026 : నేటి శుభోదయ: యాదాద్రి భువనగిరి జిల్లా కాచారం శ్రీ రేణుక ఎల్లమ్మ మంగళవారపు ప్రత్యేక పూజ సందర్భంగా యాదగిరిగుట్టకు చెందిన పలువురు ఆర్యవైశ్య నాయకులు సతి సమేతంగా విచ్చేసి అమ్మవారికి సారే చీర సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడు శతాబ్దాలకు పైగా నిత్య దీపారాధన తో పాటు క్రమం తప్పకుండా ప్రతి మంగళవారం కైలాసపురం కాచారం శ్రీ వాసవి బసవలింగేశ్వర రేణుక ఎల్లమ్మ దేవాలయంలో భక్తులకు అన్న అన్నప్రసాద వితరణ మరియు అమ్మవారి ఆశీస్సులు అందే ప్రయత్నం చేస్తున్న దేవాలయ వ్యవస్థాపక అధ్యక్షులు ప్రముఖ ఆధ్యాత్మికవేత్త డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి దంపతులు అభినందనీయులు అన్నారు. కార్యక్రమంలో డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి సతీమణి శ్రీమతి విజయలక్ష్మి, లెన్కలపల్లి శ్రీనివాస్ లావణ్య, ఎలకంటి మోహన్ స్వప్న, రంగా సత్యనారాయణ రేఖ, మురారి శెట్టి హరిబాబు విజయ, నంగునూరు భాను సౌజన్య, రంగా శేఖర్ లావణ్య, పోకల కృష్ణ విశాల, గందె శ్రీనివాస్ సంతోషి దంపతులు మరియు వివిధ ప్రాంతాల నుండి భక్తులు పాల్గొన్నారు.

## భీంగల్ పట్టణకేంద్రంలో ప్రశాంతంగా ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు




నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి భీంగల్ పట్టణం (నేటిశుభోదయ)ఫిబ్రవరి 25.: భీంగల్ పట్టణకేంద్రంలో బుధవారం నుంచి ఇంటర్మీడియట్ మొదటి,రెండోవ సంవత్సర విద్యార్థుల వార్షిక పరీక్షలు ప్రారంభమయ్యాయి. పట్టణకేంద్రంలో మూడు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది. ప్రభుత్వ జూనియర్ కళాశాల, మైనార్టీ పాఠశాల, ఎస్ఆర్ కళాశాలను పరీక్ష కేంద్రాలుగా ఏర్పాటు చేశారు. విద్యార్థులకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ అన్ని ఏర్పాట్లు చేయడం జరిగింది అని తెలిపారు. ఒక్క నిమిషం ఆలస్యమైన నో ఎంట్రీ అని నిబంధనతో విద్యార్థులు గంట ముందుగానే పరీక్ష కేంద్రనికి హాజరయ్యారు. బుధవారం మొదటి సంవత్సరం తెలుగు, ఉర్దూ భాషల పరీక్ష జరిగింది అని ప్రభుత్వ కళాశాల పరీక్ష కేంద్రంలో111విద్యార్థులుగాను105 విద్యార్థులు హాజరయ్యారు. 6మంది విద్యార్థులు గైజరయ్యారుని మైనార్టీ పాఠశాల పరీక్ష కేంద్రంలో 210మందికి గాను197విద్యార్థులు హాజరయ్యారుని 13మంది విద్యార్థులు గైజరయ్యారుని అలాగే ఎస్సార్ కళాశాల పరీక్ష కేంద్రంలో 210విద్యార్థులకుగాను193 విద్యార్థులు హాజరయ్యారుని17మంది విద్యార్థులు గైజరుయ్యారుని పరీక్ష కేంద్రం నిర్వాహకులు తెలిపారు.

## మెకానిక్ కుటుంబానికి ఆర్థిక సాయం



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం కార్పోరేషన్ టూ వీలర్ మెకానిక్ తట్టుకునూరి బ్రహ్మాచారి గత 25 సంవత్సరాలుగా మెకానిక్ వృత్తిలో కొనసాగుతున్నాడు. గత నెలలో రోడ్డు ప్రమాదంలో కాలు ఫ్రాక్చర్ అయింది . డాక్టర్లు సూచన మేరకు 40 రోజులు విశ్రాంతి అవసరం అని తెలిపారు. యూనియన్ తరపున సహాయ సహకారాలు అందించాలని కమిటీ సూచనల మేరకు బుధవారం పదివేల రూపాయల చెక్కును ఖమ్మం కార్పొరేషన్ టూవీలర్ మెకానిక్ యూనియన్ పట్టణ సహాయ కార్యదర్శి గడ్డం లాలయ్య, ప్రచార కార్యదర్శి తూము సత్యం ల చేతుల మీదుగా చెక్కును అందించడం జరిగింది. ఖమ్మం కార్పొరేషన్ టూవీలర్ మెకానిక్ యూనియన్ అధ్యక్షులు వంగాల కొండలరావు మాట్లాడుతూ ఇప్పటివరకు మెకానిక్ కుటుంబాలకు సుమారు 11 లక్షల 50 వేల రూపాయలు ఖమ్మం కార్పొరేషన్ టూ వీలర్ మెకానిక్ సోదరులకు అందించడం జరిగింది అని తెలిపారు. ప్రతి ఒక్క మెకానిక్ యూనియన్ లో సభ్యత్వం కలిగి ఉండాలని అదేవిధంగా సభ్యత్వం కలిగిన మెకానిక్ సోదరులకు యూనియన్ అండదండలు ఉంటాయని యూనియన్ కమిటీ సభ్యుల ను కొండలరావు కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు నాగులు మీరా, ఎర్రోజ్ నరేష్ ,ప్రచార కార్యదర్శి తమ్మిశెట్టి వెంకటేశ్వరరావు బూర్గు దేవేందర్ తదితరులు మెకానిక్ సోదరులు పాల్గొన్నారు.

## ఏసీబీ తనిఖీలలో చిక్కిన పెద్దపల్లి మండల వ్యవసాయ అధికారి సస్పెన్షన్

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



మంథని/పెద్దపల్లి,ఫిబ్రవరి- 25, నేటి శుభోదయ: ఏసీబీ తనిఖీల్లో చిక్కిన పెద్దపల్లి మండల వ్యవసాయ అధికారి కే.అలివేణి ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. పెద్దపల్లి మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో జరుగుతున్న అవకతవకల గురించి సమాచారం అందుకున్న ఏసీబీ శాఖ ఫిబ్రవరి 24న ఆకస్మిక తనిఖీలు నిర్వహించిందని, ఆ తనీఖీలలో పట్టుబడిన పెద్దపల్లి మండల వ్యవసాయ అధికారి కే. అలీవేణి ను సస్పెండ్ చేస్తున్నామని, మండల వ్యవసాయ అధికారి పై క్రమశిక్షణ చర్యలు విచారణ ముగిసే వరకు ఈ సస్పెన్షన్ కొనసాగుతుందని, సస్పెన్షన్ కాలంలో అనుమతి లేకుండా హెడ్ క్వార్టర్ వదిలి వెళ్ళడానికి వీలు లేదని ఆ ఉత్తర్వులలో కలెక్టర్ పేర్కొన్నారు.

## బోరంచ గ్రామంలో రూ.10 లక్షలతో మహిళా సమాఖ్య భవన నూతన నిర్మాణానికి శంకుస్థాపన




నారాయణఖేడ్ ఫిబ్రవరి 25 నీటి శుభోదయ ప్రతినిధి: నియోజకవర్గం పరిధిలోని మానూర్ మండలంలో ఉన్న బోరంచ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గ్రామ మహిళా సమాఖ్య భవన నిర్మాణ బుధవారం ఘనంగా నిర్వహించబడింది. రాష్ట్ర వ్యాప్తంగా మహిళా సంఘాల సాధికారత, స్వయం ఉపాధి అభివృద్ధి, సామాజిక--ఆర్థిక పురోగతిని దృష్టిలో ఉంచుకొని రూ.10 లక్షల వ్యయంతో ఈ భవనాన్ని నిర్మించనున్నారు.ఈ కార్యక్రమానికి డాక్టర్ పి. సంజీవరెడ్డి మరియు సురేష్ కుమార్ షేట్కార్ మరియు గ్రామ సర్పంచ్ పంచగామ బీరప్ప ఆదేశాల మేరకు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. బోరంచ గ్రామ ఉపసర్పంచ్ మొల్ల కరీమ్, గ్రామ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సాయమ్మ, విఓఏ అనుసుజ,గ్రామ పంచాయతీ కార్యదర్శి సంతోష్, గ్రామ వార్డు సభ్యులు, సంబంధిత శాఖల అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా పలువురు ప్రసంగిస్తూ మహిళా సమాఖ్య భవనం గ్రామ మహిళలకు ఒక శక్తివంతమైన వేదికగా నిలుస్తుందని తెలిపారు.స్వయం సహాయక సంఘాల సమావేశాలు,శిక్షణా కార్యక్రమాల ,ఉపాధి అవకాశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు ఈ భవనం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు.మహిళల ఆర్థిక స్వావలంబనకు,సామాజిక గౌరవానికి ఇది ఒక ఘట్టమని అభిప్రాయపడ్డారు.

## టీయూడబ్ల్యూజే ఐజేయూ జర్నలిస్టు యూనియన్ హర్షం

**సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు**

ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ గా కే శ్రీనివాస్ రెడ్డిని మరో రెండు సంవత్సరాల కాలం పాటు పదవిలో కొనసాగే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం పట్ల టి యు డబ్ల్యూ జే ఐజే యూ జర్నలిస్ట్ యూనియన్ ఖమ్మం జిల్లా కమిటీ హర్షం వ్యక్తం చేసింది. మీడియా అకాడమీ చైర్మన్గా శ్రీనివాస్ రెడ్డి సేవలు జర్నలిస్టు సమాజానికి, ప్రభుత్వానికి ఎంతో అవసరమని జిల్లా యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ఏనుగు వెంకటేశ్వరరావు, కార్యదర్శి మైసా పాపారావు పేర్కొన్నారు. పదవీ కాలం పొడగింపు పట్ల యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు మాటేటి వేణుగోపాల్, జాతీయ కమిటీ సభ్యులు నలజాల వెంకటరావు, జిల్లా యూనియన్ మాజీ అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష కార్యదర్శులు మామిడాల భూపాల్, మహేందర్, జిల్లా జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు, జిల్లా ఉపాధ్యక్షులు మొయినుద్దీన్, ఖమ్మం సిటీ అధ్యక్ష కార్యదర్శులు చెరుకుపల్లి శ్రీనివాస్, నంచర్ల జనార్ధనా చారి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ మాధవరావు యెగినాటి, ఏలూరి వేణుగోపాలరావు, శీలం శ్రీనివాస్ తదితరులు ఉన్నారు. పదవి కాలం పొడగింపు పట్ల సీఎం రేవంత్ రెడ్డికి, రాష్ట్ర ప్రభుత్వానికి, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి జర్నలిస్టు యూనియన్ కృతజ్ఞతలు తెలిపింది.

## త్రిశక్తి ఆలయంలో వైభవంగా ప్రథమ వార్షికోత్సవ వేడుకలు

**ప్రత్యేక పూజలు నిర్వహించిన గజ్వేల్ సిఐ రవికుమార్**

**శాంతియుత వాతావరణంలో ఉత్సవాలు జరుపుకోవాలని సూచన**





గజ్వేల్, 25 ఫిబ్రవరి 2026: నేటి శుభోదయ: సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని త్రిశక్తి ఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయంలో విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. బుధవారం రోజు ఉత్సవాల్లో గజ్వేల్ సిఐ రవికుమార్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు ఆయనకు తీర్థప్రసాదాలు అందజేసి, ఆశీర్వచనాలు పలికారు. ఈ సందర్భంగా సిఐ రవికుమార్ మాట్లాడుతూ త్రిశక్తి ఆలయ ప్రథమ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. భక్తులు భక్తిశ్రద్ధలతో, క్రమశిక్షణతో ఉత్సవాల్లో పాల్గొనాలని కోరారు. బోనాల సమర్పణ, పలారం బండి ఊరేగింపు సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆలయ కమిటీ సభ్యులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీస్ శాఖ తరపున పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ 4వ వార్డు కౌన్సిలర్ రొట్టెల శ్రీనివాస్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు, త్రిశక్తి ఆలయ కమిటీ అధ్యక్షులు, కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## సామాజిక వ్యతిరేక శక్తులు కామదహన పేరుతో చేస్తున్న

**- అరాచకాలు చర్యలు తీసుకోండి**

**ఖేడ్ డి.ఎస్.పి కి వినతి పత్రం అందజేసిన న్యాయవాది**

**కామ దహన ప్రదేశాన్ని మార్చవలసిందిగా కోరుతూ డి.ఎస్.పి కి విజ్ఞప్తి పత్రం అందజేత**




నారాయణఖేడ్ ఫిబ్రవరి 25 నేటి శుభోదయ ప్రతినిధి : పట్టణంలోని మార్వాడి గల్లి లో బుధవారం డి.ఎస్.పి కార్యాలయంలో ఎం. భువనేశ్వరి భర్త వెంకటరమణ చారి, వృత్తి : అడ్వకేట్, నివాసం: 1-74-44, మార్వాడిగల్లి,నారాయణఖేడ్ నివాసురాలిని.స్థానిక రాజకీయ నాయకుల మద్దతుతో సామాజిక వ్యతిరేకులు కామ దహన భోగి మంటలు నిర్వ హిస్తున్నారని, నాకై మరియు నా కుటుంబంపై దుర్భాష లాడుతూ, నా భర్తపై తీవ్ర పరిణామాలు ఉంటాయని బెదిరిస్తున్నారని, నా ఇంటి మూలనచాలా సంవత్సరాలుగా హింసను సృష్టిస్తున్నారని నేను మీ ముందుకు దృష్టికి తీసుకువస్తున్నాను. ఎస్ హెచ్ ఓ కి చాలా షిర్యాదులు చేశాను.గత సంవత్సరం (2025) నారాయణఖేడ్ ఎస్సై . నా భర్త వెంకటరమణ చారి చొక్కా కాలర్ పట్టుకుని దురుసుగా ప్రవర్తించాడు. మీరు నన్నుఅవమానించారు. నాకు చిన్న విషయాలకు ఫిర్యాదులు చేసే అలవాటు కల్గి ఉన్నానని చెబుతున్నారు. ఆర్ టి ఐ క్రింద నా కుమారుడు చేసిన ఫిర్యాదుకు తప్పుడు సమాచారం పంపారు. మీరు ఎప్పుడూకూడా దర్యాప్తు సరిగ్గా నిర్వహించలేదు. ఎల్లప్పుడు సామాజిక వ్యతిరేక శక్తులకు రాజకీయ నాయకులకు మద్దతు ఇస్తు, మా ఒక్క మాట కూడా వినలేదు. అందుకు నేను హైకోర్టు ను ఆశ్రయించాల్సి వచ్చింది. రిట్ పిటిషన్ నెంబర్ నంబర్: 4781/ 2026 ఈరోజు డిఎస్పికి వినతి పత్రం అందజేయడం జరిగింది.

## విలువ ఆధారిత పాల ఉత్పత్తుల తయారీపై అవగాహన సదస్సు



రాజేంద్ర నగర్,ఫిబ్రవరి 25(నేటి శుభోదయ):అధిక పాల ఉత్పత్తులతో పెంపకందారులు అధిక లాభాలు పొందేలా బుధవారం అవగాహన కార్యక్రమాన్ని డిపార్ట్ మెంట్ ఆఫ్ లైవ్క్ ప్రొడక్ట్స్ టెక్నాలజీ విభాగంలో




పీవి.నర్సింహారావు తెలంగాణ వెటర్నరీ విశ్వ విద్యాలయం,కాలేజ్ ఆఫ్ వెటర్నరీ సైన్స్,రాజేంద్రనగర్లో నిర్వహించారు.నేషనల్ మీట్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్,హైదరాబాద్ ఆధ్వర్యంలో ప్రత్యేక్ష ఎస్సీ,ఎస్పీ-కార్యక్రమంలో భాగంగా ఒక రోజు శిక్షణకార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమం ముఖ్యంగా గ్రామీణ మహిళలు,యువత పాల ఉత్పత్తుల విలువ జోడింపు ద్వారా ఆధాయ మార్గాలు అనే అంశంపై కార్యక్రమం నిర్వహించగా డా.మాధురి,అసోసియేట్ డీన్,డా.బర్భుద్దే,డైరెక్టర్, ఎన్.ఎం.ఆర్.ఐ ముఖ్య అతిథిగా హాజరు అయ్యారు.డా.స్వామి జగదీష్,అసోసియేట్ ప్రొఫెసర్ అండ్ హెడ్ విభాగాధిపతి,డా.సాహిత్యరాణి,అసోసియేట్ ప్రొఫెసర్,లైవ్ స్టాక్ ప్రొడక్ట్స్ టెక్రాలజీ, డా.స్నేహప్రియ,అసిస్టెంట్ ప్రొఫెసర్ వారు ఖోవా,కలాకండ్,పనీర్, చన్నా,రసగుల్లా, రసమలే, బాసందీ,మజ్జిగ లస్సీ,ఫ్లేవర్డ్ మిల్క్‌వే డ్రింక్,వంటి విలువ ఆధారిత పాల ఉత్పత్తుల తయారీపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. డా.సత్యనారాయణ, ప్రొఫెసర్ వెటర్నరీ ఎక్స్టెన్షన్ డిపార్టమెంట్, కరుణాకర్,డిపివో,జీహెచ్ఎంసీ హైదర్గూడ విభాగం వారు ప్రత్యేక సహకారాలు అందించారు.



